

నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.
మాగుంట సుబ్బరామ రెడ్డి

# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 సంచిక : 43 • పేజీలు : 12 • బుధవారం 13 నవంబరు 2024 • వెల : రూ. 5.00

Published from : Vijayawada| Visakhapatnam |Srikakulam | Rajahmundry|Kurnool|Guntur|Ongole| Nellore Tirupati


## బడ్జెట్‌పై నిర్మలమ్మ కసరత్తులు..

- త్వరలో రాష్ట్రాల ఆర్థిక మంత్రులతో భేటీ



న్యూఢిల్లీ,నవంబరు 12 : కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ రానున్న ఆర్థిక సంవత్సరం బడ్జెట్ కోసం కసరత్తులు చేస్తున్నారు. ఈ క్రమం లోనే రాష్ట్రాల ఆర్థిక మంత్రులతో నిర్మలా సీతా రామన్ భేటీ కానున్నట్లు సమాచారం. డిసెంబర్ 21-22 తేదీల్లో ఈ మిగతా 7లో

## ప్రియాంకపై ఈసికి ఫిర్యాదు



తిరువనంతపురం,నవంబరు 12 : కాంగ్రెస్ నేత, యుడిఎఫ్ అభ్యర్థి ప్రియాంక గాంధీపై ఎ ల్‌డిఎఫ్ మంగళవారం ఎన్నికల కమిషన్ (ఇసి) కి ఫిర్యాదు చేసింది. ఎన్నికల ప్రచారం కోసం మతపరమైన ప్రదేశాలను దుర్వినియోగం చేశా రని పేర్కొంది.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల నియ మాలు మరియు నిబంధనలను ఉల్లంఘించిం దని ఎల్‌డిఎఫ్ వయనాడ్ పార్లమెంటరీ కమిటీ మంగళవారం ఆ మిగతా 7లో

## కులగణనపై మోదీ సంచలన వ్యాఖ్యలు



న్యూఢిల్లీ,నవంబరు 12 : మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీ సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం ఆయన సోలాపూర్ జిల్లాలో పర్యటిం చారు.ఈ సందర్భంగా అక్కడి ప్రజలను ఉద్దేశించి ప్రస ంగించారు. కాంగ్రెస్ కొత్త కుట్రను అడ్డుకు టామని ప్రకటించారు. ఓబీసీలను విభ జిస్తే కాంగ్రెస్కు ఆక్సిజన్ అని.. అందుకే కుల రాజకీయాలు చేసేందుకు మిగతా 7లో

# ఆహార ధరల పెరుగుదల..



- ఆహార వస్తువుల ధరల ఎఫెక్ట్..-14 నెలల గరిష్టానికి రిటైల్ ద్రవ్యోల్బణం - అక్టోబర్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం మళ్లీ పైపైకి
-అక్టోబర్‌లో 6.21 శాతానికి రిటైల్ ద్రవ్యోల్బణం- సెప్టెంబర్ నెలలో 5.49 శాతంగా నమోదు.. -గరిష్ఠ స్థాయికి చేరిన కీలక వడ్డీ రేట్లు..

న్యూఢిల్లీ,నవంబరు 12 : దేశంలో మరోసారి రిటైల్ ద్రవ్యోల్బణం పెరిగింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (లక్షిత స్థాయిని దాటేసి అక్టోబర్ నెలలో వినియోగదారు ధరల సూచీ ఆధారిత ద్రవ్యోల్బణం 6.21 శాతంగా నమోదైంది. సెప్టెంబర్ నెలలో 5.49 మిగతా 7లో



# ఎమ్మెల్యేలకు అవగాహన అవసరం

ఎమ్మెల్యేలకు శిక్షణ కార్యక్రమంలో చంద్రబాబు సూచనలు

అమరావతి,నవంబరు 12 (ఆంధ్రపత్రిక): సభలో ప్రతిపక్షం లేదు కదా మనకేముంది అని అను కోవద్దని ఎమ్మెల్యేలకు సిఎం చంద్రబాబు నాయు డు సూచించారు. వాళ్లకు బాధ్యత లేదు... కానీ మనకు ఉందని గుర్తించాలని అన్నారు. మనం ప్రజలకు జవాబుదారీగా పనిచేద్దాం. ప్రజలకు ఏం అవసరమో... ప్రజలకు ఏం చేశామో చెప్ప డానికి అసెంబ్లీ ఒక వేదిక. అసెంబ్లీకి మేము పంపిన ప్రతినిధి మా కోసం ఏం మాట్లాడు తున్నారని ప్రజలు ఎప్పు డూ గమనిస్తారని గుర్తు ంచుకోవాలని సిఎం చంద్రబాబు తెలిపారు.ఏపీ అసెంబ్లీ కమిటీ హాలులో మిగతా 7లో

- ◆ ప్రతిపక్షం లేకున్నా..మనం బాధ్యతగా ఉండాల్సిందే
- ◆ ప్రజాసమస్యలపై స్పష్టతతో మాట్లాడాలి
- ◆ సభా కార్యక్రమాలపై అవాహన పెంచుకోవాలి
- ◆ బడ్జెట్ కేటాయింపులు, బిల్లులపైనా చర్చించాలి
- ◆ మనం ప్రజలకు జవాబుదారీగా పనిచేద్దాం..
- ◆ ప్రజలు ఎన్నో ఆశలు,నమ్మకం పెట్టుకున్నందున సమస్యలపై సభలో చర్చించాలి
- ◆ అర్థవంతమైన చర్చలకు సభ వేదిక కావాలి
- ◆ ప్రజలకు ఏం అవసరమో..ప్రజలకు ఏం చేశామో చెప్పడానికి అసెంబ్లీ ఒక వేదిక



## జగన్ అక్రమాస్తుల కేసు..

- ◆ వైఎస్ జగన్ కేసులో కీలక పరిణామం
- ◆ జగన్ బెయిల్ రద్దుపై విచారణ వాయిదా
- ◆ డిసెంబర్ 2కు వాయిదా వేసిన సుప్రీం

7లో

## మహారాష్ట్ర ఎన్నికల ప్రచారం



- మహారాష్ట్రలో పవన్ కల్యాణ్ ఎన్నికల ప్రచారం..?
- ఈ నెల 16,17 తేదీల్లో పవన్ బిజెపి కోసం ప్రచారం

అమరావతి,నవంబరు 12 (ఆంధ్రపత్రిక): మహా రాష్ట్ర ఎన్నికల ప్రచారంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పాల్గొన మిగతా 7లో

## అసెంబ్లీకి వెళ్లకపోతే రాజీనామా చేయండి




- నేనూ వైసీపీ సోషల్ మీడియా బాధితురాలినే..- ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో స్పష్టత లేదు - కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల

విజయవాడ, నవంబరు 12 (ఆంధ్రపత్రిక): జగ న్‌కు ప్రతిపక్ష హోదా ఇవ్వకపోవడం ఆయన స్వ యం కృతాపరాధమేనని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షు రాలు వైఎస్ షర్మిల అన్నారు. 151 స్థానాల్లో గెలి పిస్తే ప్రజలకు ఎన్నో మాయమాటలు చెప్పి ఆయ న మోసం చేశారని మిగతా 7లో



## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

- ◆ సెన్సెక్స్ 800 పాయింట్ల మేర నష్టం
- ◆ 24వేల దిగువకు నిఫ్టీ చేరిక
- ◆ డాలర్ మారకంతో పడిపోయిన రూపాయి..

7లో

## భార్గవ్‌రెడ్డికి పోలీసులు షాక్..

- ◆ సజ్జల భార్గవ్‌రెడ్డిపై లుకౌట్ నోటీసులు?
- ◆ భార్గవ్‌రెడ్డిపై ఇప్పటికే పలు ప్రాంతాల్లో క్రిమినల్ కేసులు
- ◆ ప్రత్యేక ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు



అమరావతి,నవంబరు 12 (ఆంధ్రపత్రిక): పలు వురు కీలక వైఎస్సార్సీపీ నేతలకు ఏపీ పోలీసులు షాకిచ్చారు. ఆ పార్టీ సోషల్ మిగతా 7లో

## బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం



- ◆ ఉత్తర తమిళనాడు నుంచి ఏపి వైపు పయనం
- ◆ తమిళనాడులోని 12 జిల్లాలపై ప్రభావం..
- ◆ దక్షిణ కోస్తా,రాయలసీమలో భారీ వర్షాలు

అమరావతి,నవంబరు 12 (ఆంధ్రపత్రిక): బంగా ళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం అల్పపీ డనంగా రూపాంతరం చెందిందని.. దీని ప్రభా వంతో ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని వాతా వరణ శాఖ తెలిపింది.అల్పపీడన మిగతా 7లో




## నేడు ఝార్ఖండ్ ఎన్నికలు

- ◆ నేడు ఝార్ఖండ్ తొలిదశ పోలింగ్
- ◆ పలు రాష్ట్రాల్లో ఉప ఎన్నికలకు నేడే ఓటింగ్..
- ◆ వయనాడ్‌లో అదృష్టం పరీక్షించుకుంటున్న ప్రియాంక

న్యూఢిల్లీ,నవంబరు 12 : రెండు రాష్ట్రాలతో పా టు, పలు రాష్ట్రాల్లో ఉప ఎన్నికలకు రంగం సిద్ధం అయ్యింది. నేటినుంచే మిగతా 7లో

## ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసులో ముగిసిన వాదనలు

- తీర్పును రిజర్వ్ చేసిన తెలంగాణ హైకోర్టు - తీర్పుపై సర్వత్రా ఉత్కంఠ



హైదరాబాద్,నవంబరు 12 (ఆంధ్రపత్రిక): పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిష న్‌పై తీర్పును తెలంగాణ హైకోర్టు రిజర్వ్ చేసింది. ఇరు వర్గాల వాదనలు విన్న ధర్మాసనం.. వాద నలు పూర్తి కావడంతో మంగళవారం తీర్పును రిజర్వులో పెట్టింది. దీంతో తెలంగాణ హైకోర్టు నిర్ణయంపై రాష్ట్ర రాజకీయాల్లో మిగతా 7లో


" మనోహర స్థలములలో నాకు పాలు ప్రాప్తించెను. శ్రేష్ఠమైన స్వాస్థ్యము నాకు కలిగెను " కీర్తన 16:6



Sri.B.DANAM IAS
Retd.Principal Secretary
జననం : 21-11-1942
మరణం : 13-11-2021

జ్ఞాపకార్థ స్తుతి కూడిక

మా కుటుంబ సారథి
కీ॥శే॥ శ్రీ బి. దానం గారు
ది. 13-11-2021 నాడు ప్రభువునందు నిద్రించిరి.
ఈ సందర్భంగా " జ్ఞాపకార్థ స్తుతి కూడిక "
ది. 13-11-2024 బుధవారం ఉ॥ గం. 10-30 ని.లకు
మా స్వగ్రామం పెద్ద నల్లకాల్వ, కంభం మండలంలోని
మా స్వగృహమునందు జరుపబడునని
తెలియజేయడమైనది.

ఇట్లు : B.H.K సరోజిని - భార్య
కుమారులు : B.N. విజయ్‌కుమార్, MLA సంతనూతలపాడు
కిశోర్ IRS, సునీల్, అనిల్ మరియు కోడళ్ళు, మనవళ్ళు, మనవరాళ్ళు

ఒరులేయని యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాధుని నాగేశ్వరరావు పంతులు

# పోలవరంలో వేగం?

గోదావరి,కృష్ణా నదులను అనుసంధానిస్తూ పశ్చిమ గోదావరి జిల్లా పోలవరం సమీపంలో నిర్మాణంలో ఉన్న ఈ ప్రాజెక్టు బహుళార్థ సాధక నీటి పారుదల పథకం.ఇది ఆంధ్రప్రదేశ్ లోని కోట్లాది ప్రజల జీవనాడి.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన ఈ పథకాన్ని జాతీయ ప్రాజెక్టుగా కేంద్ర ప్రభుత్వం గుర్తించింది.రాష్ట్ర పునర్విభజనలో భాగంగా చట్టం చేసింది.ఆ మధ్య డబ్బులు లేవం టూ యూ టర్న్ తీసుకుంది.అది ఏ మాత్రం న్యాయం కాదు. ఆంధ్రప్రదేశ్ విడిపోయినప్పుడు తెలంగాణ ప్రాంతానికి హైదరాబాద్ వంటి అన్ని వనరులు, ఆదాయ వనరులు కలిగివున్న రాజ ధాని దక్కింది.ఆంధ్రప్రదేశ్ కు రాజధాని లేదు.ఆదాయం పెద్దగా లేదు.ఇవన్నీ గుర్తెరిగి పార్ల మెంట్ లో అప్పుడు చట్టం చేశారు.ప్రత్యేక హోదా ఇస్తామ ని తిరుమలస్వామి పాదాల చెంత సాక్షాత్తు ప్రధాని నరేంద్రమోదీ మాట ఇచ్చి తప్పారన్నది చేదునిజం.తదనంతర పరిణామా ల్లో,ప్రత్యేక ప్యాకేజీ పేరుతో ప్రత్యేక హోదా అంశాన్ని కేంద్ర ప్రభుత్వం విరమించుకుంది. అప్పటి చంద్రబాబు ప్రభుత్వం ప్రత్యేక ప్యాకేజీకి తలవగ్గడం వల్లనే కేంద్రం మాట మార్చిందనే విమర్శలు వై సి పి పెద్దఎత్తున చేసింది. కేంద్ర ఆర్థిక మంత్రి త్వ శాఖ పోలవరం ప్రాజెక్టు వ్యయాన్ని 20వేల కోట్ల రూపాయలకే కుదిస్తూ, ఆర్థిక సాయం చేయలేమని చేతులెత్తేసింది.ఇది చాలా అన్యాయమైన పరిణామాలు చోటుచేసుకున్నాయి. కరోనా వ్యాక్సిన్లు,తదితర అంశాలలో పేరు చెప్పి,తమ దగ్గర డబ్బులు లేవని కేంద్ర ప్రభుత్వం అప్పట్లో చెప్పింది.ఇక రాష్ట్రాల పరిస్థితి ఏమని చెప్పాలి? ఆంధ్రప్రదేశ్ కొత్తగా ఏర్పడిన రాష్ట్రం, చిన్న రాష్ట్రం,ఆదాయ వనరులు అంతంత మాత్రమే ఉన్న రాష్ట్రం.దానికి తోడు, కరోనా,వరదలతో,వివిధ పథకాలతో,అప్పులతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అగమ్యగోచరంగా మారి ంది.ఇప్పుడు ప్రభుత్వం కూడా మారింది. జగన్ పాలనపోయి,మళ్ళీ చంద్రబాబు ఏలుబడి లోకి ఆంధ్రప్రదేశ్ వచ్చింది.కేంద్రంలోనూ - రాష్ట్రంలోనూ ప్రస్తుతం మళ్ళీ ఎన్డీఏ ప్రభుత్వాలే నడు స్తున్నాయి.బిజెపి ప్రభుత్వం నిలబడాలంటే టీడీపీ అండ అత్యంత అవస రమైన స్థితి ఇప్పుడు నడుస్తోంది.కేంద్ర పెద్దలను ఒప్పించి ప్రత్యేక హోదాతో పాటు పోలవరం ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లడానికి కావాల్సిన సహాయసహకారాలు తీసుకోగలిగిన స్థితిలోనే రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు వున్నారు.పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడానికి ఇదే మంచి తరు ణం. చంద్రబాబు అధికారం చేపట్టిన వెనువెంటనే పోలవరాన్ని దర్శించారు.నిన్నటి వైసీపీ ప్రభు త్వం చేసిన తప్పుల వల్ల పోలవరం ప్రాజెక్టు ఎన్నోఏళ్ళు వెనక్కు వెళ్లిపోయిందని బాబు విమర్శలు సంధిస్తున్నారు. ప్రస్తుత పరిస్థితులను బట్టి చూస్తే ప్రాజెక్టు పూర్తవ్వడానికి ఇంకా నాలుగేళ్ల కాలం పడుతుందని కొత్త ముఖ్యమంత్రి అంటున్నారు.పోలవరం నా జీవనాడి అంటు న్నారు.పార్టీల రాజకీయాలు, నేతల అవినీతి ఆరోపణలు అలా ఉంచగా,సామాన్య ప్రజల పరి స్థితి ఏంటి? రాష్ట్రంలో డబ్బులు లేనేలేవు.ఈ ప్రాజెక్టును భరించే శక్తి అస్సలు లేదు.పోలవరం ప్రాజెక్టులో ఖర్చు స్థూలంగా రెండు రకాలు.ప్రాజెక్టు నిర్మాణ వ్యయం, భూసేకరణ,పునరావాస ప్యాకేజిలు మొ దలైనవి.ఈ రెండూ కలిపి మొత్తంప్రాజెక్టు ఖర్చుగా అంచనా వెయ్యాలి.ఎప్పుడో 1930-40లోనే సర్ ఆర్థర్ కాటన్ నదులను అనుసంధానం చెయ్యమని సూచించారు. 1941లో అప్పటి ప్రభుత్వ ప్రధాన ఇంజనీర్ దివాన్ బహుద్దర్ ఎల్.వెంకటకృష్ణయ్య అయ్యర్ గోదావరిపై పోలవరం వద్ద జలాశయాన్ని నిర్మించాలని ప్రతిపాదించాడు.1946-47లో ప్రఖ్యా త ఇంజనీర్ కె ఎల్ రావు రామ పాద సాగరం పేరుతో ప్రాజెక్టు నివేదిక ఇచ్చారు.తర్వాత చాలా ఏళ్ళ తర్వాత, అంజయ్య ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో శంకుస్థాపన చేశారు. 2004లో, వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా వున్న సమయంలో ఈ ప్రాజెక్టు పురోగతి ప్రారం భమైంది. 2015లో జాతీయ ప్రాజెక్టుగా కేంద్రం గుర్తించింది.డబ్బులు సంపూర్ణంగా అందు బాటులో వుంటే? ఒక సంవత్సర కాలంలోనే ప్రాజెక్టు సంపూర్ణమవుతుందని ఇంజనీరింగ్ నిపుణులు అప్పుడు అంచనా వేశారు. ప్రాజెక్టు అంచనాలు వివిధ దశల్లో మార్పులకు గురైన సంగతి తెలిసిందే.ప్రారంభంలో 16,716 కోట్లగా ఉంది.2017-2018 సమయానికి ప్రాజెక్టు వ్యయం 55వేల కోట్లకు పైగా చేరిందిఇది సవరించిన అంచనా. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,కేంద్ర జలసంఘం,టారిఫ్ నిర్ణయించే ఇంజనీరింగ్ కమిటీ,పోలవరం ప్రాజెక్టు అథారిటీ అందరూ ఈ వ్యయాన్ని అంగీకరించారు. తదనుగుణంగా అనుమతులు కూడా వచ్చాయి.ప్రాజెక్టు ప్రారం భంలో అంచనా ఒక రకంగా ఉన్నా,నిర్మాణ క్రమంలో ఖర్చులు మారుతుంటాయి.ఇది చాలా సాధారణమైన అంశం.దీన్ని కేంద్రం జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించింది. కాబట్టి,సంపూర్ణంగా కేంద్రం బాధ్యత తీసుకోవాల్సిందే.గతంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు వున్న సమయంలో అంచనాలు భారీగా పెంచారని, అనునూయులకే ప్రాజెక్టులు కట్టబెట్టారని, కోట్లాది రూపా యలు చేతులు మారాయని,పెద్ద స్థాయిలో అవినీతి జరిగిందని వై సి పి ఆరోపణలు చేస్తోంది. వైసీపీ అవినీతిమయమైన పాలన అందించిందని నేడు టీడీపీ ప్రతిదాడి చేస్తోంది.ఎత్తిపోతల పేరుతోనూ ఇదే తంతు నడిచిందనే విమర్శలు గత చంద్ర బాబు ప్రభు త్వంపైన వచ్చాయి.అనవసరంగా ఎత్తిపోతల పేరుతో కోట్లాది రూపాయలు వృధా చేశారని, అసలు ఆ డబ్బుతోనే ప్రాజెక్టు పూర్తి చేయవచ్చనే విమర్శలూ ఉన్నాయి.వై సి పి ప్రభు త్వం వచ్చిన తర్వాత, వాళ్ళ అనునూయులకే ప్రాజెక్టులు కేటాయించారని తెలుగుదేశం విమర్శిస్తో ంది.ఈ విమర్శలు, రాజకీయాలు పక్కనే పెడితే, పోలవరం ప్రాజెక్టు సత్వరమే పూర్తి కావాల్సిన అవసరం ఎంతైనా ఉంది.గతం ప్రభుత్వం తప్పులు, ఇప్పటి ప్రభుత్వం తప్పులు, కేంద్ర ప్రభు త్వం తప్పులు అంటూ... ఒకరినొకరు ఆడిపోసుకోవడం వల్ల కాలయాపన తప్ప ప్రజలకు ఎటువంటి ప్రయో జనం వనకూరదు.అవినీతి జరిగివుంటే, విచారణ నిజాయితీగా జరిగితే, దోషులకు తగిన సమయంలో పడాల్సిన శిక్షలు పడతాయి.పడి తీరాలి కూడా.ప్రస్తుత అంశం,ప్రాజెక్టు పూర్తి చెయ్యడమే.కేంద్ర ప్రభుత్వం డబ్బులు లేవంటోంది,రాష్ట్ర ప్రభుత్వం దగ్గర అస్సలు డబ్బులే లేవు.అయినప్పటికీ, కేంద్ర ప్రభుత్వమే చొరవ తీసుకొని, ప్రపంచ బ్యాం కు నుంచో, ఆసియన్ డెవలెప్ మెంట్ బ్యాంకు నుంచో, ఏవో బ్యాంకుల నుంచి కేంద్ర ప్రభు త్వం హామీగా ఉండి ప్రాజెక్టుకు నిధులు సమకూర్చడమే ముందున్న ప్రధాన కర్తవ్యం. ఇంతవరకూ ఎంత శాతం పని పూర్తయింది,ఎంత ఖర్చయింది,కేంద్ర ప్రభుత్వం ఎంత ఇచ్చింది,ఆ డబ్బు ఏ విధంగా ఇప్పటి వరకూ ఖర్చు పెట్టారు, ఇంకా జరగాల్సిన పని ఎంత, ఎంత ఖర్చు అవుతుంది, ఎంత సమయం పడుతుంది అనే అంశాలపై కేంద్ర -రాష్ట్ర ప్రభు త్వాలు కలిసి సమీక్ష నిర్వహించాలి. తొలిగా కేంద్ర,రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రులు, అధికారులు సమావేశమవ్వాలి.తర్వాత ప్రధాన మంత్రితో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి భేటీ అవ్వాలి.ప్రస్తుతానికి కేంద్ర- రాష్ట్ర ప్రభు త్వాల మధ్య, బిజెపి-టీడీపీ మధ్య, ప్రధానమంత్రి నరేంద్రమోదీ- ముఖ్యమంత్రి చంద్రబాబు మధ్య స్నేహపూర్వక వాతావరణమే నడుస్తోంది.ఈ తరుణంలో ఇద్దరూ కలిసి సాగాలి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును పూర్తిగా కేంద్రానికి అప్పచెప్పడమే సరియైన పద్ధతి.వారు ఏ కాంట్రాక్టర్ కు ఈ ప్రాజెక్టును కేటాయించినా, బడ్జెట్ విషయం ఎంతైనా, పూర్తిగా కేంద్ర నిర్ణయానికి వదిలివెయ్యడమే వివేకమైన చర్య. ఇది తప్ప ఈ ప్రాజెక్టు పూర్తి కావడానికి ఇంకొక మార్గం లేదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లో బిజెపి తన బలాన్ని పెంచుకోవాలనే ఆలోచనలో ఉంది.ప్రత్యేక హోదా ఇవ్వలేదనే కోపం ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఉంది.2019ఎన్నికల్లో బిజెపికి ఘోరమైన ఫలితాలు రావడానికి ప్రత్యేక హోదా కూడా ఒక ప్రధానమైన కారణమే.ఆంధ్రప్రదేశ్ లో బిజెపి బలపడటానికి పోలవరం ప్రాజెక్టును ఒక బలమైన ఆయుధంగా ఉపయోగించుకోవచ్చని కొందరు రాజకీయ విశ్లేషకులు సూచిస్తున్నారు. ఈ అంశంలో అధికారంలో ఉన్న టీడీపీ,బిజెపి రాష్ట్ర నాయకులు వ్యూహాత్మకంగా ముందుకు సాగి,కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసుకోవడమే శరణ్యం.జనసేన నేత, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా ముఖ్యభూమిక పోషించాలి.ఢిల్లీలో తనకున్న పరపతిని ప్రయోగించాలి. ఇలా చేస్తే జనసేనకు,అధినేతకు మంచి జరుగుతుంది.ఇది అనుకున్నట్లుగా పూర్తయితే కోట్లాది మంది ప్రజలతో పాటు, కూటమి మొత్తానికి ఆయా స్థాయి లలో రాజకీయమైన ప్రయోజనం (పొలిటికల్ మైలేజ్ ) నెరవేరుతుంది.అటు ప్రధాన మంత్రి నరేంద్రమోదీ -ఇటు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు చరిత్రలో మిగిలిపోతారు.

# విద్యా వికాసంతో బాల్య వివాహాలకు అడ్డుకట్ట

భారత దేశంలో బాల్య వివాహాలను నిషేదించినప్పటికి ఇంకా కొనసాగుతున్నాయి.దేశం శాస్త్ర సాంకేతిరంగాల్లో పురోగమించి చంద్రయానం చేస్తున్న కాలంలో బాల్యవివాహాలు జరగడం మానవ జాతికి కళంకంగ మారింది. 18 సంవత్సరాల వయ స్సు లోపు బాలికల వివాహాన్ని బాల్యవివాహం యునెస్కో నిర్వ చించింది.బాల్యవి వివాహాల వల్లమానవహక్కులఉల్లంఘన జరగడంసభ్య సమాజానికి మాయనిమచ్చ. గ్రామీణ భారతంలో బాల్యవివాహాలశాతంఎక్కువగావుంది.నిరక్షాస్యులైన పేద బాలికలు బాల్య వివాహాలు చేసుకుంటున్నారు, బాల్యవివాహాలు సర్వే 2005-2006సం" లోదేశవ్యాప్తంగాజరిగినఒకసర్వే ప్రకా రం 1978లోవివాహ చట్ట ప్రకారం వివాహ వయసు 18 సం"రాల ప్రభుత్వ నిర్ణయించి నప్పటికీ 2.6శాతం బాలికలు 13సం"' రాలు నిండకుండానే22.6శాతంమంది 16 ఏళ్ల సం 'రాల లోపు 44.5శాతం 16బ17.సంవతరాల వయసుకు వివాహంచేసుకుంటున్నారనిఅద్యయనంలోవెల్లడైయింది.సామా జికంగా ఆర్థికంగావెనుకబడినబలహీనవర్గాల్లో వున్నపేదరికం నిరక్షరాస్యత ఆర్థిక అసమానత లుఅల్ప పౌష్ఠికాహారం ఆర్థిక వెనకబాటు తనంచదువులో బాలికలుతక్కువస్థాయిలోఉండడం ఆడపిల్లల కుకుటుంబములో తక్కువహోదా ఇవ్వడం ఆడపిల్లలనుఆర్థిక బారంగాభావించ డంసాంఘిక ఆచారాలు సాంప్రదాయాలు కన్యలపై జరుగగలలైంగిక హింస నుండి రక్షణకోసంబాల్యవివాహాలుజరుగుతున్నాయి.రాష్ట్రాలు వివాహ వయసు వివిధ రాష్ట్రాలలో 18ఏళ్ళవయసు లోపు బాలికల వివాహలశాతంఆందోళన కలిగిస్తు న్నాయి.మధ్యప్రదేశ్73 శాతంరాజస్థాన్ 68 శాతం ఉత్తరప్రదేశ్ 64 శాతం ఆంధ్రప్రదేశ్ 71శాతంబిహార్ 67శాతం జరిగాయి. 2009 యూనిసెఫ్ నివేదిక ప్రకారం ప్రపంచములోజరిగే 40శాతం బాల్య వివాహాలుభారతదేశములోజరుగుతున్నాయని తెలిపింది. సామాజిక వేత్తలు ఆందోళనబాల్యంలోనే పెండ్లిలు జరగడం వల్ల అభం శుభం తెలియని వయసులో పెళ్ళైయిపిల్ల వయసు లోనే తల్లులు అయ్యేవిచిత్రపరిస్థితినెలకొనడంతో పట్లసామా జికవేత్తలు తీవ్రఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చట్టం బాల్య వివాహాలు కేంద్రప్రభుత్వం ఆడపిల్లల వివాహ వయసును18 సంవత్సరాల నుండి 21 ఏళ్ళకుపెంచుతూ పార్లమెంట్లో చట్టం చేసినప్పటికీభారతదేశములో బాల్యవివాహాలు ఆగడం లేదు. వెస్ట్ బెంగాల్ ' బీహార్ ఉత్తరప్రదేశ్ త్రిపుర అస్సాం జార?ండ్ రాష్ట్రాల్లో 15 జిల్లాల్లో 50 శాతం పెళ్లిలు 18 సంవత్సరాల వయస్సులోపుబాలిలకువివాహాలుచేస్తున్నారు .మహిళా సాధి కారిత మహిళాహక్కులకొరకు పోరాటాలు జరుగుతున్న ప్పటికీ బాల్య వివాహాలలోఆంధ్రప్రదేశ్ లో 23స్థానం తెలంగాణలో 26 స్థానంలో వుండడం శోచనీయం. తెలంగాణలో మారు మూల గ్రామాల్లో గుట్టుచప్పుడుకాకుండానాలుగో వంతుబాల్య వివా హాలు జరుగుతున్నాయని అధ్యయనంలో తేలింది. గతములో గిరిజన తండాల్లో జరిగే బాల్యవివాహాలు నేడు ఇతర ప్రాంతాల్లో కూడా జరుగుతున్నాయి.ఆడపిల్లలనుఆర్తికభారంగాభావించే తల్లి తండ్రులు ఆడపిల్ల కంటే 10 యేళ్లవయసు ఎక్కువున్న అబ్బాయిలతో మేన మామ భావ వరుస వున్నవారితో పెళ్లిచేస్తున్నారని అధ్యయనంలో వెల్లడైంది. సామాజిక ప్రగతి



సూచికలుదేశంలోని రాష్ట్రా లలో కేంద్రపాలిత ప్రాంతాలో 77జిల్లాల్లో అధ్యయనం చేసినఇన్స్టిట్యూట్ ఫార్ కాంపిటీటినెస్ సోషల్ ప్రోగ్రెస్ ఇంపరేటివే సంస్థ నివేదికను ప్రధాన మంత్రి ఆర్థిక సలహా మండలికి సమర్పించింది.ఒక వైపు దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ "భేటీ బచావో భేటీపడా వో" అనేనినాదంతో ముందుకువెళుతుంటేసమాజము లోసహకారం కొరవడ్డ ది. పేదరికందిగువమధ్యతరగతికుటుంబాలలోని పేదరికం ఆడపిల్లల జీవితంలో బాల్య వివాహాలు పెనుభారం మారాయి.దేశములోజరిగినఆర్థికాభివృద్ధిమహిళాభివృదిలోవచ్చి న ప్రగతి మాత శిశు సంరక్షణ కొరకు ప్రభుత్వం చేస్తున్న కృషిబాల్యవివాహాలనుఅరికట్టడంలో విఫలమైంది.దేశప్రగతి ఫలాలు గ్రామీణనిరు పేదలకుచేరకపోవడంవల్ల ఇంకా పేదవర్గలలో బాల్యవివాహాలఆచారంకొనసాగుతుంది. బాల్య వివాహాల ను అరికట్టే చర్యలు 1)ప్రభుత్వం పౌరస మాజం స్వచ్ఛంధసంస్థలుకుటుంబనియంత్రణపద్ధతులపట్లఅవగాహనక లిగించినవిదంగా బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాల గురించి పెద్దఎత్తున ప్రచారం జరగాలి.2) బాలికలకు ఇంటర్మీడియేట్ వరకు నిర్బంధఉచితవిద్యవొకేషనల్ విద్య డిజిటల్ ఎడ్యుకేషన్ కంప్యూటర్ శిక్షణ ఫ్యాషన్డిజైనింగ్ కోర్సులు ప్రవేశ పెట్టి మహిళాస్వశక్తి కరణకుఉపాధి కల్పనకు ప్రభుత్వం పెద్ద పీట వెయ్యాలి. 3)పాటశాల కళాశాల స్థాయిలో బాల్య వివాహాల నిర్మూలనపై ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించాలి. ప్రభుత్వం బాల్య వివాహాల ను అరికట్టే విద్యా పాలన పరమైన సం స్కరణలు చేపట్టాలి.మానవీయ విలువలు ఆద్యాత్మిక విలువలు పాఠ్యాంశంగా చేర్చి బాలికలకు బోధించాలి. బాలికలకు కౌమార విద్య ప్రవేశ పెట్టాలి. పునరుత్పత్తి గర్భనిరోధక పద్ధతులు జీవననైపుణ్యాలు ఆరోగ్యసూత్రాలుబాలికల హక్కుల పట్లఅవగాహన చైతన్యంకలిగించాలి.4) ప్రాథమిక మాధ్యమిక విద్యపూర్తిచేసినఆడపిల్లలుఆలస్యంగాపెళ్లిచేసుకుంటున్నారనికుట ంబనియంత్రణపాటిస్తున్నారనిపలుఅధ్యయనాలుతెలియజేస్తునా ్నయి.5)మహిళాసాధికారిత .గ్రామీణ పేదరిక నిర్మూలన మహిళాహక్కులరక్షణచిన్నకుటీరపరిశ్రమలుఏర్పాటు కొరకు ప్రతేక మహిళా బ్యాంక్ ఏర్పాటుచేసిమహిళాఆర్థివికాసానికి ప్రభుత్వం కృషి చెయ్యాలి. 6)గ్రామీణ ప్రాంతాలలో గ్రామపంచాయితీలుగ్రామాలలోజరిగేవివాహాలకుపెళ్లిచేసుకునే అమ్మాయి అబ్బాయి ఆధారుకార్డు పాటశాల బోనాఫైడే సర్టిఫికేట్ జన్మ దినపత్రిక తప్పనిసరిగా పంచాయతీ కార్యదర్శికిసమర్పించాలి.దీనిద్వారాగ్రామాలలోజరిగేబాల్యవివా హాలుఅడ్డుకోవచ్చు. 7)గ్రామాలలో జరిగే వివాహాలు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్.చెయ్యాలి. 8)కులపెద్ధలు 'మత పెద్దలు' బాల్య వివాహాలను అరికట్టడంలో ప్రముఖ పాత్ర పోషించాలి.9) అన్ని ప్రభుత్వ పథకాలకు ఆధార్ కార్డు తప్పని సరి చేసినట్లు గ్రామాలలో జరిగే పెళ్లిళ్లకు ఆధార్ కార్డు నిబం ధన అమలు చెయ్యాలి.దీని ద్వారా బాల్య వివాహాలను అరికట్ట వచ్చు. 10)బాల్యవివాహాల నిరోధక కమిటీలుక్రియా శీలకంగాపనిచేయాలి.11) క్షేత్ర స్థాయిలో చైల్డ్ లైన్ కమిటీలు జిల్లాబాలలసంరక్షణ యూనిట్స్ జిల్లా బాలల సంరక్షణ కమిటీలు బాధ్యతా యుతంగా పనిచేయాలి. 12)గ్రామాల్లో గ్రామసభలో వివాహ చట్టంశిక్షలగురించిచర్చించాలి. 13) బాల్యవివాహాలరహితగ్రామాలకుప్రభుత్వంఅవార్డ్సఇచ్చిసత్కరించ ాలి.నగదుపారితోషికం ఇవ్వాలి. 14)గ్రామ కార్యదర్శి మహిళా పోలీస్ అధికారులను బాధ్యులుగా నిర్ణయిం చాలి.15) జిల్లామండలగ్రామస్థాయిలోబాల్యవిహాలనిరోధకకమిటీలుపూర్తిస ్థాయిలోఏర్పాటుచెయ్యాలి.బాల్యవివాహాలపై అంగన్ వాడి సిబ్బందికి లేదా మహిళాసహాయ కేంద్రం181 పోలీస్హెల్ప్లైన్ 100నంభర్కు టోల్ఫ్రీ1098కు ఫోన్చేసితెలియచేయాలి. వీటి గురించిప్రజల్లోవిరివిగాప్రచారంచెయ్యాలి.పౌరసమాజంస్వచ్ఛం దసంస్థలుమహిళాయువజనసంఘాలుబాలికలవివాహవయసుచ ట్టాల మీద గ్రామీణ నిరుపేద ప్రజలకు పట్టణ ప్రాంతాలలో మురికి వాడల్లో నివసిస్తున్న పేదలకు మానసిక శాస్త్రవేత్తలు సామాజిక శాస్త్రవేత్తలతోకౌన్సిలింగ్ ఏర్పాటు చెయ్యాలి తల్లి తండ్రులకుకుటుంబసభ్యులకు బాల్య వివాహాల వల్ల జరిగే నష్టాలగురించిఅవగాహనచైతన్య కలిగించాలి.బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాలను వివిధకళా రూపాల ద్వారా విద్యా సంస్థ ల్లో ప్రదర్శించి అవగాహన కలిగించాలి. మహిళా పొదుపు సంఘాలు ప్రతి నెలజరిగేసమావే శములోబాల్యవివాహాల నిరోధక చట్టం గురించి చర్చించాలి. ప్రపంచ మహిళా దినోత్సవంవేడుకల్లోబాల్యవివాహాలనివారణఅంశాన్నిచేర్చిసమా జములో అన్ని వర్గాల ప్రజలను స్వచ్ఛందంగా పాల్గొనే విధానంగా సదస్సులుసమావేశాలునిర్వహించాలి. వివాహచట్టం బాల్యవివాహాల నిర్మూలన ప్రచారం లో మీడియా. టివి ప్రసార మాధ్యమాలు క్రియాశీలక పాత్ర పోషించాలి. బాల్యవివాహా లువద్దు చదివే ముద్దు అన్న మానసికపరివర్తనపేద బలహీన వర్గాలప్రజల్లోకలిగించాలి. బాలికలపై జరుగుతున్న అత్యా చారాలనుఅడ్డుకోవాలి.బాలికలకుబంగారుబాల్యాన్నిఅనుభవించే సామాజిక వాతావరణం కల్పించాలి.భ్రూణ హత్య లుఅరికట్టాలి.బాలికలుఉన్నత విద్యలోపురో గమి చిరాజ్యాంగం కల్పించిన ఉన్నత పదవులు చేపట్టి ఆర్థికంగా ప్రగతి. సాధించి బాల్యవివాహాలను అడ్డుకోవాలి. మహిళా సంఘాలు మహిళా ప్రజా ప్రతినిధులుబాల్యవివాహాల నిర్మూలనకు పునరంకితం కావాలి.బాల్యవివాహాలకుఅడ్డుకట్టవేయడానికికుటుంబమేపునా దికావాలి.మహిళాఆర్థికవిద్యావికాసంతోబాల్యవివాహాలనుఅరిక ట్టడానికిప్రభుత్వంపూనుకోవాలి సమాజానికి దురాచారంగ పరిణమించిన బాల్యవివాహాలను అడ్డుకోవడానికి సమాజం ఉద్యమించాలి .

**నేదునూరి కనకయ్య**

# చాగంటి కోటేశ్వరరావు

## చాగంటి కోటేశ్వరరావు గూర్చి చాలామందికి తెలియని కొన్ని విశేషాలు..

ఇవాళ సినిమా హీరోలలో అగ్రహీరోలకు ఏమాత్రం తీసిపోని పేరుప్రఖ్యాతులు కలిగిన ప్రవచనకారుడు బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వర రావు గారు. గత పదిహేనేళ్లలో ఆయన సాధించిన ప్రతిష్ట మరే ఇతర ఆధ్యాత్మికవేత్తలకు దక్కలేదు అనేది నిస్సం దేహం. అఖండ ప్రజ్ఞావంతుడు, పండితుడు, వేదమూర్తి చాగం టి వారు. ఆయన ఎంతటి ఖ్యాతి గడించారో మనకు తెలియ నిది కాదు. చాగంటివారు ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లో మేనేజర్ గా పనిచేస్తున్నారు. ఆయన భార్య వ్యవసాయశాఖలో ఉన్నతాధికారిణి. ఏ ఛానెల్లో చూసినా చాగంటి వారి ప్రవచ నాలు కనిపిస్తుంటాయి. అవి చూస్తే అసలు చాగంటి వారు ఏనాడైనా ఆఫీసుకు వెళ్తారా అనే సందేహం కలుగుతుంది ఎవరికైనా. కానీ చాగంటివారు ఆఫీసుకు ఒక్కరోజు కూడా సెలవు పెట్టరు. ఒక్కసారి కూడా లేట్ పెర్మిషన్స్ తీసుకోరు. ఆయన కేవలం శనివారం, ఆదివారం మాత్రమే ప్రవచనాలు ఇస్తారు. అవి కూడా కాకినాడలోని ఒక దేవాలయంలో. ఛానెల్స్ వారు అక్కడికి వెళ్లి రికార్డ్ చేసుకుని ప్రసారం చేస్తుంటారు. చాగంటి వారికి ఉన్న ప్రతిభాసంపత్తిని సొమ్ము చేసుకోద లచుకుంటే ఈపాటికి ఆయన వందల ఎకరాల భూములు, ఇల్లువాకిళ్ళు, మణిమాణిక్యాలు సంపాదించేవారు. కానీ ప్రవచ నాలను ఆయన నయాపైసా పారితోషికం తీసుకోరు. ఎక్కడికైనా బయట నగరాలకు వెళ్లి ప్రవచనాలు ఇవ్వాల్సివస్తే ఆయన తన సొంత డబ్బుతో స్లీపర్ క్లాస్ టికెట్ కొనుక్కుని ప్రయాణం చేస్తారు తప్ప నిర్వాహకులనుంచి డబ్బు తీసుకోరు. ఆయన కున్నది కేవలం రెండు పడకగదుల చిన్న ఇల్లు. ఇంతవరకు ఆయనకు కారు లేదు. ఆఫీసుకు కూడా మోటార్ సైకిల్ మీద వెళ్తారు. ఎఫ్ సి ఐ డైరెక్టర్ క్రైస్తవుడు. చాగంటి వారు ఆఫీసుకు వెళ్ళగానే ఆయనే స్వయంగా వచ్చి బూట్లు విప్పి చాగంటి వారికి నమస్కారం చేస్తారు. సెలవులను ఉపయోగించుకోమని, కావా లంటే లేట్ అనుమతులు తీసుకోమని చెప్పినా చాగంటివారు ఆ సౌకర్యాలను ఎన్నడూ వినియోగించుకోలేదు. చాగంటి వారికి ఆరేడేళ్ల వయసులో జనకులు గతించారు. ఆయనకు ఒక అక్క, ఒక చెల్లెలు, ఒక తమ్ముడు ఉన్నారు. తల్లిగారు కష్టపడి నలు



గురు పిల్లలను పెంచారు. వారికి ఆస్తిపాస్తులు లేవు. నిరుపేద కుటుంబం. సంసారానికి తాను మాత్రమే పెద్ద దిక్కు అన్న స్పృహ పొటమరించగా చాగంటి వారు అహోరాత్రాలు సం స్వతీ ఉపాసనే లక్ష్యంగా విద్యను అభ్యసించారు. పాఠశాల స్థాయినుంచి ఆయన విద్యాబుద్ధులు వికసించాయి. వేదాగ్రణి ఆయన రసన మీద తిష్టవేసుకుని కూర్చున్నది. ఫలితంగా ఆయన యూనివర్సిటీ స్థాయివరకు గోల్డ్ మెడలిస్టుగా ఎదిగారు. ఇక ఆయన ఇవాళ చెప్పే ప్రవచనాల వెనుక ఆయనేదో వేద వేదాంగాలు, పురాణాలు, ఉపనిషత్తులు ఆపోసన పట్టారని చాలామంది పొరపడతారు. ఆయన కృషి పెద్దగా లేదు. అవన్నీ ఆయనకు పూర్వజన్మ సుకృతంగా లభించినవి అంటే మనం ఆశ్చర్యపోవాలి. ఇది వారికి భగవంతుడు ఇచ్చిన వరం తప్ప ఈ జన్మకృషి కాదు. అలా అని ఆయన వాటిని చదవలేదని కాదు. ఎంతచదివినా ధారణాశక్తి అనేది ప్రధానం. ఒకసారి శంకరుల సౌందర్యలహరి తిరగేస్తే అది మొత్తం ఆయన మదిలో నిలిచిపోతుంది. ఎక్కడ ఏ పేజీలో ఏమున్నదో చెప్పగలరు. వరప్రసాదితులకు మాత్రమే ఇది సాధ్యం. ఆయన ఉద్యోగంలో చేరాక తోబుట్టువుల బాధ్యతను స్వీకరించారు. అక్క, చెల్లెలు, తమ్ముడుకు తానె తన సంపాదనతో వివాహాలు చేశారు. కు టుంబం కోసం తన కష్టార్జితాన్ని మొత్తం ధారపోశారు. తన కంటూ ఈరోజు వరకు బ్యాంకు బాలన్స్ లేదంటే నమ్ముతారా? అప్పుడపుడు కాకినాడలో అయ్యప్ప దేవాలయంలో సాయంత్రం కూర్చుని భక్తులముందు భారతభాగవత ప్రవచనాలు ఇచ్చే వారు. ఎన్నడూ పట్టణం దాటి ఎరుగరు. ఏనాడూ డబ్బు పుచ్చు కునే వారు కారు. ఆయన స్వరలాలిత్యం, ధారణ, విజ్ఞానం, విశదీకరణ భక్తులను ఆకర్షించాయి. అభిమానులు పెరిగారు. పీవీ నరసింహారావు ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో అను కుంటాను.. ఎక్కడో ఒకచోట చాగంటి వారిని కలిశారు. "మీ గురించి ఎంతో విన్నాను. మీ ఆధ్యాత్మిక పరిజ్ఞానం అసాధా రణం. మీ ప్రవచనాలు నాకు బాగా నచ్చాయి. ముఖ్యంగా మీ పాండితీప్రకర్ష అమోఘం. ఇప్పుడు నేను మంచి స్థితిలో ఉన్నాను. ఏమైనా అడగండి. చేసిపెడతాను" అన్నారు పీవీ. చాగంటి వారు నవ్వేసి "మీకూ, నాకు ఇవ్వాల్సింది ఆ పరమాత్మే తప్ప మరెవరూ కారు. మీ సహృదయానికి కృతజ్ఞతలు. నాకేమీ ఆశలు లేవు." అని నమస్కరించి బయటకు వెళ్లిపోయారు. ఈనాటికి కూడా ఆయనకు ఉన్నది కేవలం రెండు మూడు ధోవతులు, నాలుగు పంచెలు, నాలుగు జతల ఆఫీస్ బట్టలు!! చాగంటివారిని చూసి ఆయన ఎన్నో ఏళ్ళనుంచి ప్రవచనాలు ఇస్తున్నారని, లక్షలు సంపాదించి ఉంటారని చాలామంది భావిస్తుంటారు. ఆయన బయటప్రాంతాల్లో ప్రవచనాలు ఇవ్వడం వారి అమ్మగారు 1998 లో స్వర్గస్తులు అయ్యాక ప్రారంభించారు. ఎందుకంటే చాగంటి వంశంలో గత ఆరు తరాలుగా ఆ సరస్వతి కటాక్షం ఎవరో ఒక్కరికే వస్తున్నది. ఈ తరంలో ఆ శారదాకృప నలుగురు పిల్లలలో చాగంటి కోటేశ్వర రావు గారిపై ప్రసరించింది. ఆ మాత దయను తృణీకరించలేక తనకు తెలిసిన జ్ఞానాన్ని లోకానికి పంచుతున్నారు చాగంటి వారు...

# "దొర"కునా ఇటువంటి సేవ!

## సిపి బ్రౌన్ జయంతి

తెలుగుదేలయన్న..యేను తెనుంగు బ్రౌనుండ..తెలుగు నేర్వక ఎట్లుండ..దేశభాషలందు తెలుగు లెస్సఈ దొరకైతే హైలెస్స..!.బ్రౌన్ దొర..పుట్టింది కలకత్తాలో..అదేమి అభిమాన మో తెలుగన్న..కోటుతోనే తెలుగక్షరాల కోటలు కట్టాడు.. దొరగానే తెనుంగు పుస్తకాలను దొరగా వేయించాడు..భరత భూమిని దోచుకున్న ఈస్ట్ఇండియా కంపెనీతెలుగు జాతికి మిగి ల్చినప్రైజ్ మనీ..!ఎబిసిడిలు దిద్దిన దొరఅఆఇఈలు ఎప్పుడు నేర్చాడో..ఉద్యోగ అవసరమైనాఅభిరుచి దొరను చేసింది విరించి..పాండిత్యం వరించి!అసలే..అందమైన తెలుగు.. అందుకుంది వెలుగు..ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్నచ్చాడు అందులోని టేస్ట్..ఆ కిరణం నుంచే నేర్చాడువ్యాకరణం..డిక్షన్ ఒంటబట్టి అచ్చేసాడు డిక్షనరీ..అధికారం అవకాశమైపుట్టింది పదకోశం..తెలుగు జాతికి బ్రిటిష్ దొర ఇచ్చిన సందేశం! ఇప్పటికీ అదే తీరుస్తోంది కదా కఠిన పదాల క్లేశం!!వేమన్న చెప్పింది వేదంరా..సిద్ధం చేశాడు ఔరా అనేలా..శతకాలు ఆంగ్లంలోకి అనువాదం..దొరలకూ అయ్యాయవి నమ్మిన



వేదాలు..నచ్చిన వేదాం తాలు..! శ్రీమద్భా గవత మూ.. ఆంధ్రమ హాభారతమూఈ దొరకు అవగ తమే..నీ భాష నాకు.. నా భాష నీకు అంటూతెలుగు బాసకి. .ఇంగి లిపీసుకు లింకు.. లంకె పెట్టిని ఘంటు వులు..అచ్చేసాడు బాసు..! నాటి కాలంలో నిలువ నీడ కొరవడి నతెలుగు సరస్వతినితన ఇంట సాహితీ పర్ణశాలలో నిండు ముత్తైదు వగా నిలిపిన..నడిపిన సాహి తీమూ ర్తి..ఎప్పటికీ చెదరిపో నిఅఖండ కీర్తి..! జగమునందు తెలుగు ఖ్యాతి బ్రౌన్ దొర నిరతి..ఆ బ్రిటీషోడు తెలుగు తల్లికిపట్టిన హారతి!

**సేనాధిపత్యం రమేష్**

3
ఆంధ్రపత్రిక
ఎన్టీఆర్-కృష్ణా జిల్లాలు
బుధవారం 13 నవంబరు 2024

## శ్రీ అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖ హీరో వరుణ్ తేజ్



**విజయవాడ నవంబర్ 12 (ఆంధ్రపత్రిక) :** మంగళవారంన ప్రముఖ చలనచిత్ర కథానాయకులు వరుణ్ తేజ్ సినిమా బృందం అమ్మవారి ఆలయము నకు విచ్చేయగా ఆలయ అధికారులు అమ్మవారి దర్శనం కల్పించారు.అనంతరం వీరికి ఆలయ ఈవో కె.ఎస్ రామరావు గారు వేదపండితులచే వేదాశీర్వచనం కల్పించి, అమ్మవారి ప్రసాదం, శేష వస్త్రం మరియు చిత్రపటం అందజేశారు.

## కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకు న్యాయం



**విజయవాడ నవంబర్ 12 (ఆంధ్రప్రత్రిక) :** ఆంధ్రప్రదేశ్ గౌడ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ పదవి కూటమి ప్రభుత్వం వీరంకి వెంకట గురుమూర్తికి ఇచ్చినందుకు జిల్లా పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ జిల్లా బీసీ గౌడ్ సాదికారిగా కన్వీనర్ పామర్తి కిషోర్ బాబు,కృష్ణా జిల్లా బీసీ గౌడ సాధికారిక కన్వీనర్ శౌంఠి శివరాం ప్రసాద్ గౌడ్, శాలువా కప్పి, పుష్ప గుచ్ఛం ఇచ్చి, కిరీటం తొడిగి సన్మానించారు.తెలుగుదేశం పార్టీ అంటేనే బీసీల పార్టీ అని, కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తను చంద్రబాబు గౌరవిస్తారు అనడానికి ఇది ఒక ఉదాహరణ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి, మంత్రి లోకేష్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# వికసిత్ భారత్ నిర్మాణంలో సహకార సంఘాల పాత్ర కీలకం

- జిల్లాలో సహకార వారోత్సవాలను విజయవంతం చేద్దాం..
- జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ డా. నిధిమీనా



**విజయవాడ, నవంబరు** 12 (ఆంధ్రపత్రిక) ; సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధన, మెరుగైన ప్రపంచ నిర్మాణంలో సహకార సంస్థల పాత్ర కీలకమని, సహకార వారోత్సవాల విజయవంతం సంఘాల బలోపేతానికి దోహదపడుతుందని ఈనెల 14వ తేదీ నుండి నిర్వహించనున్న సహకార వారోత్సవాలను విజయవంతం చేసేందుకు కృషిచేయాలని ఇన్‌ఛార్జ్ కలెక్టర్ డా. నిధిమీనా తెలిపారు.ఈ నెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు నిర్వహించనున్న 71వ అఖిల భారత సహకార వారోత్సవాలకు సంబంధించిన ప్రచార గోడ పత్రికను ఇన్‌చార్జ్ జిల్లా కలెక్టర్ డా. నిధిమీనా మంగళవారం నగరంలోని ఆమె ఛాంబర్‌లో ఆవిష్కరించారు. అనంతరం డా. నిధి మీనా మాట్లాడుతూ సుస్థర అభివృద్ధి లక్ష్యాల సాధనకు సహకార సంఘాలు ఎంతో దోహదపడతాయన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకార్ సే సమృద్ధి యోజన ద్వారా ఇప్పటికే పలు కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా ప్రధానమంత్రి జన ఔషధి ద్వారా జిల్లాలో ఐదు జనరిక్ మందుల కేంద్రాలను ప్రారంభించడం జరిగిందన్నారు. మూడు పెట్రోల్ బంకుల నిర్వహణను సహకార సంఘాలకు అప్పగించడంతో పాటు గిడ్డంగుల నిర్వహణ జరిగిందన్నారు. సహకార సంఘాల కార్యకలాపాలను ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు జిల్లాలోని అన్ని సహకార సంఘాలకు సంబంధించిన డేటాను ఆన్‌లైన్‌లో పొందపరచడం అభినందనీయమన్నారు. వారోత్సవాలలో భాగంగా 14వ తేదీన సహకార శాఖ ద్వారా అమలు చేసే నూతన కార్యక్రమాల గురించి వివరించడం, 15వ తేదీన నూతన ఆవిష్కరణలు, సాంకేతికత సుపరిపాలన, 16వ తేదీన వ్యవస్థాపకత, ఉపాధి కల్పన, నైపుణాభివృద్ధిలో సహకార సంఘాల పాత్ర, 17వ తేదీన సహకార సంస్థల వ్యాపార ప్రాయోజిత సంస్థలుగా రూపాంతరం, 18వ తేదీన సహకార సంఘాల మధ్య సహకారాన్ని పెంపొందించడం, 19వ తేదీన మహిళలు, యువత, బలహీనవర్గాలకు సహకారంలో సహకార సంఘాల పాత్ర, 20వ తేదీన సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనలో సహకార సంఘాల పాత్ర వంటి అంశాలపై అవగాహన కల్పించి సహకార సంఘాల బలోపేతానికి కృషిచేయాలని నిధి మీనా తెలిపారు. గోడ పత్రికల విడుదల కార్యక్రమంలో జిల్లా కో ఆపరేటివ్ అధికారి డా. ఎస్ శ్రీనివాసరెడ్డి, జిల్లా కో-ఆపరేటివ్ ఆడిట్ ఆఫీసర్ సీహెచ్ శైలజ, డివిజనల్ కో-ఆపరేటివ్ అధికారి పి. కిరణ్ కుమార్, డిప్యూటీ రిజిస్ట్రార్ ఎస్ కేశవ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

### రాష్ట్రాన్ని యూనిట్ గ తీసుకొని ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది



**మంగళగిరి నవంబర్ 12 (ఆంధ్రపత్రిక) :** తమిళ నాడు,తెలంగాణ ,పజాబ్, హర్యానా, రాష్ట్రాలలో చేసిన విధంగా రాష్ట్రాన్ని యూనిట్ గా తీసుకొని ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మంగళగిరి లోని ఐబీఎన్ భవన్ ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు, లీగల్ సెల్ కన్వీనర్, చిలువూరు నాగరాజు మాదిగ మాట్లాడుతూ కాలయాపన చేయకుండా ఉద్యోగ ఉపాధ్యాయ రాజకీయ రంగాల్లో ఎస్సీ అభివృద్ధి చెందాలంటే ప్రస్తుతం చంద్రబాబు నాయుడు చెప్పినట్లుగా జిల్లా యూనిట్ వల్ల నష్టం జరుగుతుందని తక్షణమే విరమించు కోవాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపక సభ్యులు కొమ్మూరి గరటయ్య మాదిగ మాట్లాడుతూ 30 ఏళ్ల పాటు ఎన్నో ఆందోళనలో పోరాటాలు చేసిన ఫలితంగా సుప్రీంకోర్టు ముందుకు వచ్చి ఎస్సీ వర్గీకరణ చేయడం మంచిదని ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని చెప్పటం అభినందనీయమన్నారు. ఎస్సీ వర్గీకరణలో ఏ బి సి డి లు విభజించి ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందేందుకు జిల్లా యూనిట్ గా చేయటం సరైన విధానం కాదని దీనివల్ల నష్టం జరుగుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆలోచించి రాష్ట్రాన్ని యూనిట్గా తీసుకొని చేయాలని ఆయన కోరారు. ఈనెల 16వ తేదీన విజయవాడలో జరిగే ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ముఖ్య నాయకుల సమావేశం లో ఏబిసిడి వర్గీకరణ పై పూర్తి స్థాయిలో చర్చించి ప్రభుత్వానికి తెలియజేస్తామన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం అమలు కల్పించి మాదిగ , మాదిగ ఉప కులాలతో పాటు ఎస్సిల్లోని అన్ని ఉప కులాలకు సత్వరమే న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ న్యాయవాది చిలువూరు నాగరాజు మాదిగ చంద్రబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ నేతృత్వంలో జరిగే రాష్ట్ర స్థాయి సమావేశానికి వేలాది గా పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలోఎమ్మార్పీఎస్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఈపూరి ఆదాం మాదిగ ఎమ్మార్పీ రాష్ట్ర నాయకులు కట్టేపోగు బాబురావు మాదిగ, పులి దాస్ మాదిగల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్య క్రమంలో రాష్ట్ర నాయకులు ఏటుకూరి విజయ్ కుమార్ మాదిగ, గుంటూరు జిల్లా ఇన్చార్జి కొమరాల శ్రీనివాస రావు మాదిగ, జిల్లా నాయకులు భూషణం మాది గ,(ఎమ్మెల్యే) నవీన్ మాదిగ , పులి ప్రభుదాస్ మాదిగ, కుక్కమల్లశేఖర్ మాదిగ ,తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్ టీచర్లకు "లెర్నింగ్ సైన్స్ స్టాండర్డ్స్




**విజయవాడ, నవంబరు** 12 (ఆంధ్రపత్రిక) ; ఆంధ్రప్రదేశ్ లోని 277 ప్రభుత్వ పాఠశాలల్లో స్టాండర్డ్స్ క్లబ్‌ను ఏర్పాటు చేసింది. యువతలో ప్రమాణాల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించేందుకు స్టాండర్డ్స్ క్లబ్‌లను రూపొందించారు. మార్గదర్శకులు స్వయంగా ప్రమాణాల వెనుక ఉన్న భావనలను మరియు నాణ్యమైన పర్యావరణ వ్యవస్థలో వారి పాత్రను అర్థం చేసుకోవాలి.స్టాండర్డ్స్ క్లబ్ కార్యాచరణలో భాగంగా, 52 లెసన్ ప్లాన్‌లను (ప్రతి పాఠశాలకు పంపిణీ చేయబడిన ఒక సెట్) అభివృద్ధి చేసింది, సాధారణంగా ఉపయోగించే రోజువారీ ఉత్పత్తుల ద్వారా ప్రదర్శించబడే శాస్త్రీయ చట్టాలు మరియు సూత్రాల ఆచరణాత్మక అనువర్తనాలపై దృష్టి సారించింది. ఈ ప్రెజెంటేషన్ల స్వభావం కారణంగా, లెసన్ ప్లాన్‌లు విద్యార్థులకు సాధారణ కోర్సు పాఠ్యాంశాల్లో భాగంగా బోధించే సైన్స్ సబ్జెక్టుల పరిజ్ఞానానికి అనుబంధంగా ఉపయోగపడతాయి."లెర్నింగ్ సైన్స్ వయా స్టాండర్డ్స్" అనేది యొక్క చొరవ, ఇది నాణ్యత మరియు ప్రమాణాల భావనల ద్వారా విద్యార్థులలో శాస్త్రీయ జ్ఞానం మరియు అవగాహనను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఇకమీదట, మన దేశ నిర్మాతలకు నాణ్యమైన స్పృహ కల్పించడం.కర్నూలు మరియు నంద్యాల జిల్లాల స్టాండర్డ్స్ క్లబ్‌లను కలిగి ఉన్న పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులకు కర్నూలులో 12 నవంబర్ 2024న త్రిగుణ క్లార్క్స్ హోటల్‌లో శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది.ఈ కార్యక్రమం విద్యార్థులకు తెలిసిన సైన్స్ భావనల పరిజ్ఞానం ద్వారా వారు రోజువారీ జీవితంలో ఉపయోగించే వివిధ ఉత్పత్తుల యొక్క భారతీయ ప్రమాణాలను బోధించేలా ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు తాము నేర్చుకునే సైన్స్ కాన్సెప్ట్‌లను ఉపయోగించి ప్రమాణాలు ఎలా రూపొందించబడతాయో ఆచరణాత్మకంగా అర్థం చేసుకోవడానికి ఈ కార్యాచరణ సహాయపడుతుంది. డి వివేక్ వర్ధన్ రెడ్డి, సైంటిస్ట్ - సి / డిప్యూటీ డైరెక్టర్, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్.యొక్క ప్రధాన కార్యకలాపాలు, ఉత్పత్తి ధృవీకరణ, ప్రమాణీకరణ, ప్రమాణాల గురించి వివరించారు మార్క్, హాల్‌మార్క్, రిజిస్ట్రేషన్ మార్క్, - కేర్ యాప్ మొదలైన మార్కులు పాఠం యొక్క లావాదేవీలపై అందించబడ్డాయి సైన్స్ టీచర్లకు అభివృద్ధి చేసిన వివిధ ఉత్పత్తుల ప్రణాళికలు.శామ్యూల్ పాల్, జిల్లా విద్యాశాఖ అధికారి, కర్నూలు జిల్లా.మెచ్చుకున్నారు మరియు స్టాండర్డ్స్ క్లబ్ మెంటార్‌లను మరియు సైన్స్ టీచర్లను యాక్టివ్‌గా ఉండాలని ప్రోత్సహించారునాణ్యతను మెరుగుపరచడానికి స్టాండర్డ్స్ క్లబ్ కార్యకలాపాలను నిర్వహించడంలో పాల్గొనడం స్పృహ, మరియు ఉత్పత్తుల యొక్క అభివృద్ధి చెందిన పాఠ్య ప్రణాళికలు విద్యార్థులకు వివరించబడతాయి.కె హనుమంత రావు, కర్నూలు జిల్లా వినోద్ కుమార్, కర్నూలు. ఏస్ రంగమ్మ, జిల్లా సైన్స్ అధికారి, కర్నూలు జిల్లా.



# మల్లన్న స్వామి టెంపుల్‌లో విశేషంగా అభిషేకాలు





**హైదరాబాదు, నవంబర్ 12 (ఆంధ్రపత్రిక) :** కార్తీక శుద్ధ ఏకాదశి సందర్భంగా ప్రాతఃకాలంలో పరమేశ్వరునికి ఉదయం 5 గం.లకు విశేషభిషేకాలు నిర్వహించారు. హైదరాబాదు నగరంలోని నిజాం పేట్ వాటర్ ట్యాంక్ దగ్గర వేంచేసియున్న మల్లన్న స్వామి టెంపుల్ లో విశేషంగా పలువురు భక్తులు అభిషేకాలు నిర్వహించారు. మహిళలు, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వాహనం అయిన నెమలి వాహనానికి ఎంతో విశిష్టత ఉంది, అలాగే మంగళవారం కావడంతో శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి, నాగ దేవతలకు ఘనంగా పూజలు నిర్వహించారు ఆధ్యాత్మిక సేవకులు శ్రీ ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు మల్లన్న స్వామికి "నెమలి హారతి" సమర్పించారు. భారీగా భక్తులు పాల్గొన్నారు

**ధ్యాన శివునికి మహిళల నీరాజనం**

పరమేశ్వరుని అనుగ్రహం కోసం మహిళలు శివ స్తోత్రములను ఆలపించారు. ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, ఆధ్యాత్మిక సేవకులు ఎస్. ఎస్.ఆర్. ఆంజనేయులు, రిటైర్డ్ పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ గూడూరి సత్యనారాయణ మూర్తి, అర్చక స్వామి శ్రీధరమల్లె గౌతమ్ కుమార్ శర్మ, శంకర మల్లిఖార్జున శర్మ,, వాకాడ శ్రీరామ్ కుమార్, రాయపాటి శివ ప్రసాద్, మహిళలు గుత్తికొండ లక్ష్మి, శ్రీమతి పామర్తి సౌజన్య, శ్రీమతి కలిదిండి పద్మ, శ్రీమతి తులసీ గోవర్ధని, శ్రీమతి నాగరత్నమ్మ గారు తదితరులు పాల్గొన్నారు.

**ఉసిరిగ, తులసి మొక్కలకు కళ్యాణం**

క్షీర సాగర మధనం జరిగింది ఈరోజే కావటం వల్ల పాలకడలిలో యోగ నిద్ర నుండి మహా విష్ణువు మేల్కొంటారని ఆయనను దర్శించి మంగళ హారతులు ఇచ్చి దేవాది దేవతలు శ్రీ నారాయణుని బృందా వనానికి తీసుకుని వస్తారని చెబుతారు. క్షీరాబ్ది ద్వాదశి రోజున ఉసరి, తులసీ మొక్కలకు పూజ నిర్వహిస్తారు.. ఉసరిగ మొక్క నారాయణుడు, తులసీ మొక్క మహాలక్ష్మీ దేవిగా భావించి ఈ రెండు మొక్కలకు వివాహం జరిపించారు. ఈ పూజ, వివాహ కార్యక్రమం చూసిన, చేసిన పుణ్య ఫలం కలుగుతుందని భక్తుల విశ్వాసం. అందు వల్ల క్షీరాబ్ది ద్వాదశి పూజలు మహిళలు ఘనంగా నిర్వహించారు. శివ కేశవులకు ప్రియమైన ఈ కార్తీక మాసంలో శివలింగాన్ని విష్ణు మూర్తిగా అలంకరణ చేశారు. ఇలా వుండగా మంగళవారం ఉదయం సామూహిక శ్రీ అన్నవరం శ్రీ రమా సహిత శ్రీ సత్యనారాయణ స్వామి వారి వ్రతాలు నిర్వహించారు. ఒకే రోజున శివ కేశవులకు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి అభిషేకం, సామూహిక వ్రతాలు నిర్వహించడంతో నిజాంపేట్ దేవాలయాలలో భక్తుల రద్దీ పెరిగింది. ప్రతి రోజూమాదిరిగా ఆకాశదీపం కార్యక్రమం జరిగింది.

# ఆంధ్రప్రదేశ్ కాకతీయ సేవా సమాఖ్య సమావేశం



**మంగళగిరి నవంబర్ 12 (ఆంధ్రపత్రిక) :** చెప్పేదొకటి చేసేదొకటిగా కాకుండా నిజాయితీగా మనకు చేతనైనంత వరకు సమాజానికి సేవ చేసి చూపిస్తామని ఆంధ్రప్రదేశ్ కాకతీయ సేవా సమాఖ్య ఏపికెఎస్ఎస్ నూతన అధ్యక్షులు వెలగపూడి గోపాలకృష్ణ ప్రసాద్ అన్నారు. మంగళవారం స్తానిక రాయల్ బ్యాంకట్ హాలు లో జరిగిన రాష్ట్ర సమాఖ్య సర్వసభ్య సమావేశంలో నూతన పాలకవర్గ అధ్యక్షులుగా ఎంపికైన తదుపరి గోపాలకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఎంత మంచి చేసినా అసూయతో రాళ్ల వేసే వాళ్ళు ఎప్పుడు వేస్తూ ఉంటారని అన్నారు కుక్కలు మొరిగాయని అనుకొని నిజాయితీగా ధైర్యంగా ముందుకు అడిగేయాలే గాని ఏ పరిస్థితులలో కూడా బ్యాలెన్స్ తప్పి మాట్లాడకూడదు అని అన్నారు. మనం చేసేది మంచిగా సమాజాభివృద్ధికి తోడ్పడాలని అలాగే ఇతర కులాలతో కలిసి మెలిసి వారి అభివృద్ధికి కూడా మనకు చేతనైనంత సహాయం చేయాలని అన్నారు. మన వాళ్ళ విషయంలో న్యాయబద్ధంగా ధర్మబద్ధంగా అన్యాయం జరిగిన సందర్భం ఏదైనా తన దృష్టికి తీసుకొస్తే ముఖ్యమంత్రి చంద్రబాబుతో మాట్లాడి పరిష్కరిద్దామని, సంఘ సభ్యులందరి సహకారంతో తనకున్న పరిచయాలన్నీ ఉపయోగించి సంస్థకు శాశ్వత భవనం ఏర్పాటుకు కృషి చేస్తానని మీరు పెట్టిన ఈ బాధ్యత సరిపడా పని దొరికిందని భావిస్తున్నానని గోపాలక్రిష్ణ అన్నారు.ప్రధాన కార్యదర్శి బెజవాడ వెంకట్రావు మాట్లాడుతూ ఇప్పటివరకు మనవాళ్ళు ఉన్న ఎక్కువ ప్రాంతాలకు వెళ్లి సంఘాల ఏర్పాటుకు కృషి చేశామని, ఆయా సంఘాలను సేవా కార్యక్రమాలు చేసే విధంగా ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లా నుంచి యావరేజ్ గా ముగ్గురికి తగ్గకుండా 39 మందితో అన్ని ప్రాంతాల నుంచి కమిటీలోకి తీసుకుంటున్నామని ప్రతి ఒక్కరూ బాధ్యతగా రాష్ట్ర సమాఖ్య అభివృద్ధికి శక్తి మేరకు కృషి చేయాలని ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు వెంకట్రావు కృతజ్ఞతలు తెలియజేశారు. దూదిపల్లి వెంకటరమణ నంద్యాల, నన్నపనేని నాగేశ్వరరావు విజయవాడ మరియు కాటూరి వివి ప్రసాద్ కాకినాడ ఎన్నికల పరిశీలకులుగా ముగ్గురు కలిసి కొత్త కమిటీకి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులను సమావేశానికి హాజరైన సభ్యులందరి ఆమోదంతో ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఆ తదుపరి ఈ క్రింది సభ్యులతో పూర్తిస్థాయి కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్ష్యులుగా రామినేని కృష్ణమూర్తి నాయుడు (తిరుపతి), వర్కింగ్ ప్రెసిడెంట్ గా మురకొండ బోసుబాబు (ఇంకొల్లు), వైస్ ప్రెసిడెంట్లుగా కొంకా ఉమాపతి నాయుడు (అధోని), చిగురుపాటి నాగరాజు (విజయవాడ), వీరమాచినేని ప్రభాకరావు (ఏలూరు), పులివర్తి మాల్యాద్రి నాయుడు (నెల్లూరు), ముత్తవరపు సురేష్ బాబు (ఎడ్లపాడు), ప్రధాన కార్యదర్శిగా బెజవాడ వెంకట్రావు ఒంగోలు), కార్యదర్శులుగా వెలగా కోటేశ్వరరావు (యర్రగొండపాలెం), తమ్మినేని రమేష్ (గుంతకల్లు), కర్నాటి శ్రీనివాస చక్రవర్తి (విస్సన్నపేట), మేడసాని చెన్నకేశవ దుర్గాప్రసాద్ (కర్నూలు), రెడ్డి విజయశ్రీ వెంకటేశ్వరరావు (శ్రీకాకుళం), పిన్నమనేని వెంకటేశ్వరరావు (విశాఖపట్నం), సంయుక్త కార్యదర్శులుగా పర్చూరి శ్రీనివాసరావు (ఆళ్లగడ్డ), తరిగోపుల లక్ష్మీనారాయణ (రాజంపేట), వేలిచేటి జ్యోతిప్రసాద్ (విజయనగరం), కోశాధికారిగా కొర్రపాటి అయోధ్య రామారావు (తాడేపల్లి గూడెం) లను ఎంపిక చేసారు.అలాగే ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు గా బూరుగపల్లి వెంగళరావు (తాడేపల్లి గూడెం), మేదరమెట్ల రాజేష్( రాజాం), వసంత కృష్ణ (విశాఖపట్నం)లు ఎంపిక అయ్యారు. ఇంకా రాష్ట్ర కార్యదర్శులుగా వ్యవసాయ విభాగానికి మాలెంపాటి కృష్ణారావు (ఒంగోలు), మెడికల్ - హెల్త్ విభాగానికి కాటూరి వి.వి.ప్రసాద్ (కాకినాడ), మీడియా విభాగానికి దండా గోపి (చిలకలూరిపేట), లీగల్ విభాగానికి నల్లమోతు రామకోటేశ్వరరావు (వినుకొండ), ఎంప్లాయిస్ విభాగానికి ధూదిపల్లి వెంకటరమణ (నంధ్యాల), ఎన్నారై - సోషల్ మీడియా విభాగానికి గడ్డం సతీష్ కుమార్ (పర్చూరు), మహిళా విభాగానికి శ్రీమతి కనుమూరి రాజ్యలక్ష్మి (నరసరావుపేట) లను ఏక గ్రీవముగాఎంపిక చేసారు. కార్యదర్శి శ్రీ వెలగా కోటేశ్వరరావు వందన సమర్పణతో కార్యక్రమము ముగిసింది.

## వెంకటగిరిలోని గిరిజన కుగ్రామాలపై దృష్టి సారించిన శ్రీనివాసన్ సర్వీసెస్ ట్రస్ట్ (ఎస్ ఎస్ టి),
# 70 గ్రామాలలో కమ్యూనిటీ ఆధారిత అభివృద్ధిని చేస్తోంది



**వెంకటగిరి, నవంబరు 12 (ఆంధ్రపత్రిక) ;** టీవీఎస్ మోటర్ కంపెనీ - సుందరం-క్లేటన్ లిమిటెడ్ యొక్క కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) విభాగం .శ్రీనివాసన్ సర్వీసెస్ ట్రస్ట్ (ఎస్ ఎస్ టి). దాని 28-సంవత్సరాల గ్రామీణ సాధికారత కార్యక్రమాలు అందించిన ప్రోత్సాహంతో, ఎస్ ఎస్ టి యొక్క విధానం కమ్యూనిటీ భాగస్వామ్యాన్ని మరియు అనుసంధానితను నొక్కిచెప్పడంతో పాటుగా స్థిరమైన అభివృద్ధి కోసం స్థానిక సమాజం సాధికారత తీసుకునేలా ప్రోత్సహిస్తుంది.2011 నుండి, ఎస్ ఎస్ టి వెంకటగిరిలోని 70 గ్రామాలతో సన్నిహితంగా పనిచేస్తోంది. సామాజిక-ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడం మరియు అవసరమైన మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయటం లక్ష్యంగా ప్రభావవంతమైన కార్యక్రమాలను అమలు చేస్తోంది. ఎస్ ఎస్ టి యొక్క సమగ్ర నమూనాలు ఆరోగ్య సంరక్షణ, విద్య, వ్యవసాయం, నీటి సంరక్షణ మరియు పారిశుధ్యం అవసరాలను తీర్చటంతో పాటుగా సానుకూల మార్పును తీసుకురావడానికి ప్రభుత్వం మరియు స్థానిక వాటాదారులతో భాగస్వామ్యం చేసుకుంటుంది. వెంకటగిరిలో ప్రభుత్వ అంగన్వాడీలు, పాఠశాలలు. ఆరోగ్య కేంద్రాలు మరియు పశువైద్యశాలలతో సహా 90కి పైగా ప్రభుత్వ మౌలిక సదుపాయాలను రూ.2 కోట్ల కంటే ఎక్కువ పెట్టుబడితో ఎస్ ఎస్ టి పునరుద్ధరించింది. వ్యవసాయం మరియు పశు పోషణ అవసరాలు తీర్చటంతో పాటుగా, సంవత్సరానికి 200 పైగా అవగాహన కార్యక్రమాలను నిర్వహించడానికి ప్రభుత్వ శాఖలతో ఎస్ ఎస్ టి కలిసి పనిచేస్తుంది. తద్వారా 3,000ం రైతులు ప్రయోజనం పొందుతున్నారు. సాధారణ పశువైద్య శిబిరాలను నిర్వహించటం ద్వారా 15,000 జంతువులకు ప్రయోజనం చేకూరుస్తుంది. అదనంగా, ఎస్ ఎస్ టి మెరుగైన కమ్యూనిటీ ఆరోగ్య సంరక్షణ అవసరాల కోసం ఆరోగ్య కేంద్రాలను పునరుద్ధరించడంతో పాటు 2023-24లో దాదాపు 2,000 మంది వ్యక్తుల కోసం 90ం దంత మరియు కంటి శిబిరాలను నిర్వహించింది. నీటి శుద్ధీకరణ వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావటం ద్వారా గిరిజన కుగ్రామాలకు కూడా ఎస్ ఎస్ టి మద్దతు ఇచ్చింది. ఇది స్వచ్ఛమైన త్రాగునీటికి ప్రాప్యతను అందిస్తుంది.అదనంగా, కైవల్య మరియు గొడ్డేరు నదులలో వ్యర్థాలు, గుర్రపు డెక్క వంటి వాటిని క్రమం తప్పకుండా తొలగించటం ద్వారా నీటి ప్రవాహం సరిగా నిర్వహించబడుతుంది. ఇది స్థానిక పర్యావరణ వ్యవస్థకు ప్రయోజనం చేకూరుస్తుంది. బొప్పాపురం, ఏపిటిఎఫ్ కాలనీ మరియు టీచర్ కాలనీ వంటి కీలక ప్రాంతాలలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను కూడా ఎస్ ఎస్ టి అభివృద్ధి చేసింది. పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని పెంపొందించింది. సామాజిక కార్యక్రమాలలో 500 కుటుంబాలకు ప్రభుత్వ ప్రయోజనాలను అందించడం కూడా ఉంది. వెంకటగిరి మండలంలో రానున్న మూడేళ్లపాటు గిరిజన తండాల అభివృద్ధిపై ఎస్ఎస్ఈ దృష్టి సారిస్తోంది.ఎస్ ఎస్ టి యొక్క కార్యకలాపాలను గురించి, శ్రీనివాసన్ సర్వీసెస్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ స్వరణ్ సింగ్ ఐఏఎస్ (ఆర్) మాట్లాడుతూ, "వెంకటగిరి మండలంలో మా కార్యక్రమాలు అర్థవంతమైన అభివృద్ధిని కలుపుకొని మరియు సమాజ ఆధారితమైనవనే మా నమ్మకాన్ని నొక్కి చెబుతున్నాయి. సాధికారత పొందిన వ్యక్తులు తమకు తాము ఉజ్వల భవిష్యత్తును సృష్టించుకోవడంతో పాటుగా గ్రామీణ సంఘాలు స్వతంత్రంగా అభివృద్ధి చెందే భవిష్యత్తును సైతం మేము ఊహించాము. వెంకటగిరిని సుస్థిర గ్రామీణాభివృద్ధికి నమూనా గా మార్చడమే మా లక్ష్యం.." అని అన్నారు.మొక్కలపాడు గ్రామంలోని అంగన్వాడీ కేర్కర్ శ్రీమతి శివకుమారి విషయంలో చూసినట్లుగా, ఎస్ ఎస్ టి జోక్యం చెప్పుకోదగ్గ మార్గాల్లో జీవితాలను తాకింది. ఆమె మాట్లాడుతూ, "ఎస్ ఎస్ టి సహాయానికి ముందు. మా అంగన్వాడీ కేవలం అడవి పొదలు మరియు పాములతో నిండి ఉండేది. ఇప్పుడు. ఇది టైల్డ్ మార్గం, వంటగది మరియు తోటతో సురక్షితమైన, స్వాగతించే ప్రదేశంగా మారింది ప్రతిరోజూ ఇక్కడ పిల్లలను స్వాగతించడం నాకు గర్వంగా అనిపిస్తుంది. ఈ పరివర్తన హాజరును పెంచడమే కాకుండా సంఘంలో నమ్మకాన్ని కలిగించి. తరువాతి తరానికి ఉజ్వల భవిష్యత్తును అందిస్తుంది.." అని అన్నారు.ఖచ్చితమైన రీతిలో వరి నాటడానికి డ్రమ్ సీడర్ల వాడకం వంటి స్థిరమైన వ్యవసాయ పద్ధతులను చేర్చడం ద్వారా, ఎస్ ఎస్ టి స్థానిక రైతులకు కూలీ ఖర్చులను తగ్గించింది మరియు దిగుబడిని మెరుగుపరిచింది. వ్యవసాయాన్ని మరింత సమర్థవంతంగా మరియు తక్కువ వనరులతో కూడుకున్నదిగా చేస్తుంది. పాత్రపల్లికి చెందిన రైతు రాధాకృష్ణమాట్లాడుతూ. "డ్రమ్ సీడర్ మాకు వేల రూపాయల ఖర్చులను ఆదా చేసింది మరియు మా దిగుబడిని 10% పెంచింది.గతంలో వ్యవసాయం ఎన్నడూ ఇంత ఎక్కువ లాభదాయకంగా భావించలేదు.." అని అన్నారు.స్థానిక ప్రభుత్వ సంస్థల భాగస్వామ్యంతో, ఎస్ఎస్టి వెంకటగిరిని గ్రామీణాభివృద్ధిలో నమూనాగా మార్చింది. ఎస్ ఎస్టి తన ప్రయాణాన్ని కొనసాగిస్తున్నందున, స్థానిక కమ్యూనిటీలనమూనాగా సాధికారత కల్పించడంపై దృష్టి.

# నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు

**విజయవాడ, నవంబరు 12 (ఆంధ్రపత్రిక) ;** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కల్పన శాఖ, డి ఆర్ డి ఎ - సీడాప్ సంయుక్త అద్వర్యంలో, జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు గాను ది.14.11.2024 గురువారం నాడు విజయవాడ లోని "నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ శిక్షణా కేంద్రం, సాంఘిక సంక్షేమ బాలుర హాస్టల్, ఖబేలా భవనం వెనుక వైపు, రోటరీ నగర్, విద్యాధరపురం, విజయవాడ, ఎన్టీఆర్ జిల్లా" నందు "జాబ్ మేళా" నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి డి.విక్టర్ బాబుమరియు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్.శ్రీనివాసరావు సంయుక్తంగా తెలియజేసారు.ఈ జాబ్ మేళాలో, సంస్థ, ఇన్నోసోర్స్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ (కార్డ్స్), అపోలో ఫార్మసీస్ లిమిటెడ్, పేమెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు వంటి ప్రముఖ కంపెనీల వారు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కంపెనీ లలో గల ఉద్యోగాలకు టెన్త్, ఇంటర్, డిగ్రీ మరియు పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన 18 నుండి 60 సంవత్సరాల లోపు వారు అర్హులని, ఎంపిక అయిన వారికి నెలకు సుమారు రూ.12,000/- నుండి రూ.40,000/- ల వరకు వేతనముతో పాటు ఇతర సౌకర్యాలతో కూడిన ఉద్యోగ అవకాశాలు కలవని, నవంబర్ 14 న నిర్వహించబోయే ఈ జాబ్ మేళాలకు హాజరయిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం ద్వారా సదరు ఉద్యోగాలకు ఎంపిక చేయనున్నట్లు సంస్థ జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్. శ్రీనివాసరావు గారు తెలిపారు.ఆసక్తి మరియు తగిన అర్హతలు గల అభ్యర్థులు ముందుగా https:tinyurl.comjobmela-naipunyam లింక్ నందు తమ పూర్తి వివరాలతో రిజిస్టర్ అయ్యి, సదరు జాబ్ మేళాకు రెజ్యూమె లతో లేదా బయోడేటా ఫోరమ్ లతో పాటు ఆధార్ మరియు సర్టిఫికెట్ల జిరాక్సు కాపీలతో రావాలని, మరిన్ని వివరాలకు 9700025833 నంబర్ను సంప్రదించాలని తెలిపారు.

## 27 రకాల దళిత సంక్షేమ పథకాలను

# పునరుద్ధరించి, నిధులు ఇవ్వండి

### అమరావతి బహుజన ఐకాస అధ్యక్షులు పోతుల బాలకోటయ్య విజ్ఞప్తి



**విజయవాడ, నవంబరు 12 (ఆంధ్రపత్రిక)** ;గత ఐదేళ్ళ వైసిపి పాలనలో అమలుకు నోచుకోని ఎస్సీ ,ఎస్టీ కులాల 27 రకాల సంక్షేమ పథకాలను పునరుద్ధరించి, నిధులను కేటాయించాలని అమరావతి బహుజన ఐకాస అధ్యక్షులు పోతుల బాలకోటయ్య ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం విజయవాడలోని ప్రెస్ క్లబ్ లో ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో దగా పడ్డది, దిగాలు పడ్డది ఎస్సీ, ఎస్టీలే అన్నారు. ఐదేళ్ళు నెత్తీ నోరు కొట్టుకొని చెప్పినా జగన్మోహన్ రెడ్డి వినలేదన్నారు. దశాబ్దాలుగా ఆయా ప్రభుత్వాలు అమలు చేసిన సంక్షేమ పథకాలతో పాటు ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల కోసం పోరాడామని గుర్తు చేశారు. సంక్షేమ పథకాల అమలు లేక దళిత బిడ్డలు ఊళ్ళు వదిలి హైదరాబాద్ , చెన్నై, బెంగళూరు వలస పోతున్నట్లు చెప్పారు. దీర్ఘకాలిక జీవనోపాధికి మార్గాలైన 27 రకాల సంక్షేమ పథకాలకు కూటమి ప్రభుత్వం మోక్షం కలిగించాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. వైకాపా రాకాసి పాలనలో ప్రాణాలు, మానాలు పోయిన దళిత బిడ్డలపై విచారణ కమిటీ వేసి న్యాయం చేయాలని పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీకి రానని, పది మంది ఎమ్మెల్యేలను కూడా వెళ్ళద్దని అలిగారని, బుంగమూతి పెట్టారని ఎద్దేవా చేశారు. ఐదేళ్ళ పాటు జగన్ చెప్పిన 'దద్దమ్మల'శాసనమండలిలో కాలక్షేపం చేసేలా ఉన్నారని, పవిత్రమైన శాసనసభకు మాత్రం రారని తెలిపారు. దీంతో దాన వీర శూర కర్ణ సినిమాలోలా శ్రీకృష్ణుడు, దుర్యోధనుడు, కర్ణుడు మూడు పాత్రలు ఎన్టీఆర్ పోషించినట్లు, అధికార పక్షమైనా, ప్రతి పక్షమైనా ముఖ్యమంత్రి చంద్రబాబు పోషించాలని బాలకోటయ్య అభిప్రాయపడ్డారు. నేషనల్ నవ క్రాంతి పార్టీ అధ్యక్షులు కనకం శ్రీనివాసరావు మాట్లాడుతూ గత ప్రభుత్వ తప్పిదాలను సరిదిద్దామన్న సందేశం ఇచ్చేందుకు దళితుల సంక్షేమ పథకాల పునరుద్ధరణ ఏకైక మార్గం అన్నారు . వీటి కోసం తాము కూడా నిర్విరామంగా పోరాడినట్టు తెలిపారు. రెల్లి సంక్షేమ సంఘం నాయకులు శిరంశెట్టి నాగేంద్రరావు మాట్లాడుతూ రెల్లి సంక్షేమ కార్పొరేషన్ పోస్టులను వెంటనే నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు.

#### అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రమౌళికి అభినందనలు తెలియజేసిన

## జనసేన మండల పార్టీ అధ్యక్షుడు



**కృత్తివెన్ను, నవంబర్12 (ఆంధ్రపత్రిక) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ కు పెడన నియోజకవర్గం కృత్తివెన్ను మండలం గరిశపూడి గ్రామానికి చెందిన జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి అయిన తిరుమల శెట్టి చంద్రమౌళి అగ్నికుల క్షత్రియ రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ గా ఎన్నికైనందుకు కృత్తివెన్ను మండల కూటమి ప్రభుత్వం తరపున కృత్తివెన్ను మండల జనసేన పార్టీ అధ్యక్షుడు పాశం నాగమల్లేశ్వరరావు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ గా ఎంపికైన తిరుమల శెట్టి చంద్రమౌళి మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతను నిస్వార్థంగా నిజాయితీగా నిర్వహించి పార్టీలకతీతంగా పనిచేస్తానని ఒక ప్రకటనలో తెలియజేశారు. పార్టీ పెద్దలు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయనని ఇంతకు మునుపు పార్టీ శ్రేయస్సు కోసం ఏ రీతిగా నైతే సేవలు అందించానో రాబోవు కాలంలో కూడా అలానే సేవ చేస్తానని ఆయన తెలియజేసి తనకు ఈ పదవిని కట్టబెట్టిన అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మండలంలో ఘనంగా కార్తీక వన సమారాధన



**కృత్తివెన్ను, నవంబర్ 12 (ఆంధ్రపత్రిక) :** పవిత్ర కార్తీక మాసంలో భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ, బంధుమిత్రులందరితో కలిసి కార్తీక వన సమారాధన కార్యక్రమంలో పాల్గొని దేవుని ఆశీస్సులు తమ కుటుంబాలకు మెండుగా ఉండాలని తమ భక్తిని చాటుకుంటూ ఉంటారు. మంగళవారం నాడు కృత్తివెన్ను మండలం గాంధీనగరం శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి దేవస్థానం వద్ద కార్తీక వన సమారాధన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని వన సమారాధన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## 4వ రోజుకు చేరిన రైతుల రిలే నిరాహార దీక్ష

### దాళ్వాపై వీడని సందిగ్ధత

### రోజురోజుకు వివిధ వర్గాల నుంచి మద్దతు కూడగడుతున్న రైతులు



**బంటుమిల్లి, నవంబర్ 12 (ఆంధ్రపత్రిక) :** బంటుమిల్లి మెయిన్ కాలువ పరిధిలో దాళ్వా వరి సాగుకు ప్రభుత్వం వెంటనే అనుమతి ఇవ్వాలని, బంటుమిల్లి సెంటర్ లో 4 వ రోజుకు చేరిన రైతుల రిలే నిరాహారదీక్షలు. మంగళవారం నాడు కృత్తివెన్ను మండలం మాజీ ఎం.పి.పి వలవల సత్యనారాయణ , నాదెండ్ల సుబ్రహ్మణ్యం దీక్ష శిబిరానికి వచ్చి సంఘీభావం, మద్దతు ప్రకటించారు. ఈరోజు కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కృష్ణా జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు, రైతు సంఘం సీనియర్ నాయకులు సుజ్ఞానం జనార్దనరావు , లంకదాసుల అజయ్ ఘోష్, వెంట్రపాటి సురేష్, రాంబాబు, ప్రత్తి లక్ష్మణరావు, కంఠమనేని మురళీమోహన్, సుంకర వెంకన్న, యడ్లపల్లి పెద్దిరాజులు, బండెడ్డి వీరాంజనేయులు, ప్రత్తి చంటి, యర్రా రమేష్, సుంకర పాములు, వంగలరాజా తదితరులు పాల్గొన్నారు.

### కృత్తివెన్ను శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో

## ఘనంగా నిత్య అన్నదానం



**కృత్తివెన్ను, నవంబర్12 (ఆంధ్రపత్రిక) :** కృత్తివెన్ను శ్రీ అయ్యప్ప స్వామి వారి దేవస్థానంలో గత మూడు సంవత్సరాల క్రితం ప్రారంభించబడిన సర్వ దీక్షాపరులకు నిత్య అన్నదాన కార్యక్రమం నిరాటంకంగా కొనసాగుతుంది. ఈ మహా నిత్య అన్నదాన కార్యక్రమం భక్తుల సహాయ సహకారాలతో జరుగుతుంది. ఈ అన్నదాన కార్యక్రమనికి మంగళవారం సహకరించిన దాత కృత్తివెన్ను పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా పనిచేస్తున్న పామర్తి సుబ్రమణ్యం స్వామి సహాయ సహకారాలతో నిర్వహించడం జరిగింది. ఈ అన్నదాన కార్యక్రమానికి అతిథిగా కృత్తివెన్ను ఎస్ఐ ఏ పైడి బాబు దంపతులు విచ్చేసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే స్టేషన్ సిబ్బంది మొత్తం అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ అన్నదాన కార్యక్రమాన్ని మూడు సంవత్సరాల నుండి కొనసాగిస్తున్నామని ఎంతమంది దీక్షాపరులు వచ్చిన అన్న ప్రసాదాన్ని అందించగలరని ఆలయ కమిటీ చైర్మన్ కూనసాని నాగబాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఆలయ ధర్మకర్త మరియు వాలిశెట్టి స్వామి నాయుడు తదితర సభ్యుల పర్యవేక్షణలో అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుంది.

## ముద్రగడ వెంటే ఉంటాం



**ప్రత్తిపాడు, నవంబరు 12 (ఆంధ్రపత్రిక)** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం వైసిపి పార్టీకి చెందిన మండల అధ్యక్షుడు గొళ్ళ కాంతి సుధాకర్ సారధ్యంలో పలువురు వైసిపి ఎంపీటీసీలు కార్యకర్తలు నాయకులు మంగళవారం సాయంత్రం వైఎస్ఆర్ సీపీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభంను కిర్లంపూడిలో ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా వారంతా ముద్రగడవెంటే ఉంటామని అన్నారు ప్రత్తిపాడు నియోజకవర్గ చరిత్రలో నియోజకవర్గానికి ముద్రగడ కుటుంబం చేసిన అభివృద్ధి ఇంతవరకు ఎవరూ చేయలేదని తన వర్గాన్ని కాపాడుకోవడం కోసం ముద్రగడ ఎన్నో ఉద్యమాలు చేసి నియోజకవర్గ ప్రజలకు అండగా నిలిచారని ఎంపీపీ ఎంపీటీసీలు అన్నారు భవిష్యత్తులో జరగబోయే ఎన్నికలలో ముద్రగడ కుటుంబం నుండే అభ్యర్థి ఉండాలని తామంతాముద్రగడకు అండగా నిలుస్తామని ఈ మేరకు ముద్రగడతో వారు అన్నారు ముద్రగడను కలిసిన వారిలో ప్రత్తిపాడు ఎంపీటీసీ సేంద్రిపు భాస్కరరావు ఎంపీటీసీ పినిశెట్టి ప్రకాష్ పోతులూరి ఎంపీటీసీ ముప్పిడి ఏసుబాబు రాయవరం ఎంపీటీసీ తటవర్తి రామన్న దొర ఒమ్మంగి ఎంపీటీసీ సాధనాల అప్పారావు పోతులూరు సర్పంచ్ బొండు రాంబాబు వైసిపి నాయకులు జువ్వల బాబులు లొండబాబు లక్ష్మణ దొంగర మల్లేష్ మోర గంగ బాబు పలురు వైసిపి కార్యకర్తలు ఉన్నారు

## వీరభద్రుని ఆలయంలో అన్నదానం



**గూడూరు నవంబర్ 12 (ఆంధ్ర పత్రిక) ;** గూడూరు పట్టణంలోని త్యాగరాజ వీధిలో కొలువై ఉన్న శ్రీ కళ్యాణ వీరభద్ర స్వామి దేవస్థానంలో అన్నదానంలో మంగళవారం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం భారీ అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ అన్నదాన కార్యక్రమానికి దాతలుగా మారంరెడ్డి వెంకటలక్ష్మి, నారాయణ ల జ్ఞాపకార్థం వారి కుమారుడు శ్రీహరి రెడ్డి, రత్నమ్మ దంపతులు వ్యవహరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, స్వామివారిని దర్శించుకుని, అన్న ప్రసాదాలను స్వీకరించారు.

## వృద్ధాశ్రమంలో అన్నదానం



**గూడూరు నవంబర్ 12 (ఆంధ్రపత్రిక) :** గూడూరు పట్టణంలోని ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో గూడూరు పట్టణంలోని ఓం సాయిరాం చారిటీస్ వృద్ధాశ్రమం నందు మంగళవారం కార్తీక మాస విశిష్టతను పురస్కరించుకొని వల్లెంకొండ సురేష్ దంపతుల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ కార్తీకమాసంలో ఏకాదశి పర్వదినం సందర్భంగా వృద్ధులకు అన్నదానం చేయడం చాలా సంతోషకరమని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని పెంపొందించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ జి చంద్రశేఖర్ , రాము, కె.ఆర్.ఎం, కోట వెంకటేశ్వర్లు, సర్విశెట్టి నాగరాజు, నాగేంద్ర , కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

### త్రాగినీటి కోసం అవస్థలు పడుతున్న

## వైయస్సార్ కాలనీ ప్రజలు ప్రజలు

**కుప్పం నవంబర్ 12, (ఆంధ్రపత్రిక) :** కుప్పం మున్సిపల్ పరిధిలోని ఏడవ వార్డ్ వైయస్సార్ కాలనీలో నీరు లేక అవస్థలు పడుతున్న జనం పట్టించుకోని కుప్పం మున్సిపల్ అధికారులు పైప్ లైన్ వేసినారుగాని నీళ్లు అందించలేదు త్వరగా వైయస్సార్ కాలనీ నీటి సమస్య తీర్చాలని వైఎస్ఆర్ కాలనీ ప్రజలు కోరుకుంటున్నారు ఉదయం నుంచి సాయంత్రం వరకు పనికి వెళ్లి వచ్చి రాత్రి వేళల్లో నీళ్లు మోయడం చాలా ఇబ్బందిగా ఉంది అని వైయస్సార్ కాలనీ ప్రజలు వాపోతున్నారు సంబంధిత అధికారులు వెంటనే త్రాగునీరు అందించాలని కోరుకుంటున్నరు.

## గ్రామాల అభివృద్ధికి కృషి చేయండి

### – జడ్పీ సి ఈ ఓ రామ్మోహన్ రావు



**గూడూరు నవంబర్ 12 (ఆంధ్ర పత్రిక) ;** గూడూరు పట్టణంలోని ఎంపిడివో కార్యాలయంలో గ్రామ సర్పంచ్ లకు , పంచాయతీ కార్యదర్శులకు ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పీ సి. ఈ .ఓ రామ్మోహన్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కొరకు దృష్టి సారించాలని తెలిపారు. సర్పంచ్ లు , పంచాయతీ కార్యదర్శులు పరస్పర అవగాహన కు వచ్చి ప్రణాళికలు తయారుచేసుకొని గ్రామాల్లో మంజూరైన నిధులను సక్రమంగా వినియోగించి గ్రామాల అభివృద్ధి పై దృష్టి సారించాలని పేర్కొన్నారు. అనంతరం పలు సూచనలు , సలహాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో మధుసూదన్ రావు, డి.ఎల్.పి.ఓ వెంకట రమణ , గ్రామ సర్పంచ్ లు , కార్యదర్శులు , తదితరులు పాల్గొన్నారు.

### కుప్పం దేవాలయాల శాఖ సందర్శనకు

## ఆర్టీసీ ప్రత్యేక ప్యాకేజీ



**కుప్పం నవంబర్ 12, (ఆంధ్రపత్రిక) :** కుప్పం ఆర్టిసి డిపో నుండి వివిధ లయాల సందర్శనకు ప్రత్యేక ప్యాకేజ్ తో బస్సులు నడపడం జరుగుతుందని ఆర్టిసి డిఎం గోపీనాథ్ తెలిపారు కార్తీకమాసం సందర్భంగా ఈనెల 18 25 తేదీల్లో మల్లప్పకొండ గుడిపల్లి కర్ణాటకలోని శ్రీ కోటిలింగేశ్వర ఆలయం బంగారు తిరుపతి అవని ఆకుదురు మలై మలబాగాలు ఆంజనేయస్వామి మొగలి ముగ్గేశ్వర స్వామి బంగారు పాలెం ఆలయాల సందర్శనకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

## తిరుమల బస్ సర్వీస్‌లను పునరుద్ధరించండి

### – ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్



**గూడూరు నవంబర్ 12, (ఆంధ్రపత్రిక) ;** రాష్ట్ర ట్రాన్స్పోర్ట్ మినిస్టర్ మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి ని ఆయన ఛాంబర్ లో గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ కలిసి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం లో గతంలో గూడూరు పట్టణం రైల్వేస్టేషన్ నుండి 14 బస్సులు నేరుగా తిరుమలకు వెళ్లేవని, కానీ గత ప్రభుత్వం నుండి వాటిని నిలిపివేశారని తెలిపారు. గూడూరు పట్టణం జంక్షన్ అయినందువలన అన్నిప్రాంతాల వారు ఇక్కడకు వచ్చి నేరుగా తిరుమలకు భక్తులు వెళ్ళేవారు. వాటిని నిలుపుదల చేయడం వలన తిరుమలకు వెళ్లే భక్తులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వాటిని తిరిగి పునరుద్దరణ చేయాలని కోరారు. నియోజకవర్గంలో పలు ప్రాంతాలకు బస్సు సర్వీస్ లు లేవని వాటిని కూడా పరిశీలించాలని తెలిపారు. రవాణా శాఖా మాత్యులు సానుకూలంగా స్పందించి తిరుమల కు వెళ్లే బస్సులను తిరిగి పునరుద్దరణ చేయించేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు.

## పులిచెర్ల ఐసిడిఎస్ సిడిపిఓగా మల్లీశ్వరి



**కల్లూరు, నవంబర్ 12 (ఆంధ్రపత్రిక) :** పుంగనూరు నియోజకవర్గం పులిచెర్ల మండలం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ గా మల్లీశ్వరి నియమిస్తూ చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. పులిచెర్ల ఐ సి డి ఎస్ ప్రాజెక్టు గ్రేడ్ వన్ సూపర్వైజర్ గా ఉన్న మల్లీశ్వరిని పులిచెర్ల ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఇంచార్జ్ సిడిపిఓగా నియమించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ సిడిపిఓగా నియమితులైన మల్లీశ్వరి మాట్లాడుతూ అందరి సహకారంతో అంగన్వాడి కేంద్రాలను బలోపేతం చేసే విధంగా చర్యలు చేపడతామని అన్నారు.

## శ్రీచైతన్య యంగ్ సైంటిస్టులకు నాసా కిట్ల పంపిణీ



**వి.కోట నవంబరు 12 (ఆంధ్రపత్రిక) :** చౌడేపల్లి రోడ్డులో గల విజయవాడ వారి శ్రీచైతన్య టెక్నో కరికులం పాఠశాలలో మంగళవారం ఉదయం భవిష్యత్ శాస్త్రవేత్తలను ప్రోత్సహించేదుకు ఉద్దేశ్యించిన నాసా కిట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ఏజీఎం సురేష్ మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థి దశలోనే శాస్త్రీయ విజ్ఞానంపై మక్కువ పెంచుకోవాలని, తార్కిక జ్ఞానం ,భూగోళంపై, అంతరాళంలో జరుగుతున్న దృగ్విషయాల పట్ల ఆసక్తి చూపాలని సూచించారు. ఆర్ ఐ చక్రధర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సైన్స్ పై ప్రత్యేక శ్రద్ధచూపి భావిభారత శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. శ్రీ చైతన్యలో విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీయడానికి నాసా, ఐ ఎన్ టీ ఎస్ ఓ, ఒలంపియాడ్, ఓటీ, ఎఫ్ బీటీ తదితర పరీక్షలు ఎంతగానో ఉపకరిస్తాయని తెలిపారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ నిత్యజీవితంలో సైన్స్ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు . ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అరుణారెడ్డి, డీన్ వెంకటేష్ , సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థుల పరీక్ష రుసుం విరాళంగా అందజేసిన మహేష్



**కల్లూరు, నవంబర్ 12 (ఆంధ్రపత్రిక) :** పుంగనూరు నియోజకవర్గం పులిచెర్ల మండలంకల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఇంటర్మీడియట్ మొదటిసంవ త్సరం చదువుతున్న పేద విద్యర్థులకు ,మార్చి- 2025 వ సంవత్సరంలో జరగబోవు పబ్లిక్ పరీక్షల గానూ ఫీజు రూ. 10000 (పదివేల రూపాయలు) ను కల్లూరు కు చెందిన ,వినాయక ట్రేడర్స్ ప్రొప్రైటర్ మాచారం మహేష్ విరాళంగా అందజేశారని ప్రధానోపాధ్యాయురాలు శ్రీవాణి అందజేశారు. ఈ సందర్భగా హెచ్ఎం శ్రీవాణి మాట్లడుతూ ఈ విరాళాన్ని సేకరించడంలో ఉపాధ్యాయులు వెంకట సిద్దులు ప్రముఖ పాత్ర వహించారని తెలియజేస్తూ దాతల సహకారం మరువలేనిదని, వారి సహకారాన్ని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకుని రాబోవు పబ్లిక్ పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటసిద్దులు ,రాజేంద్ర, నంద కుమార్ , మువ్వల శేఖర్, వేణుగోపాల్, వెంకటరమణారెడ్డి ,ప్రకాష్ ,వెంకటరత్నం , పూల రాజేంద్ర, సుభాషిని,విద్యార్థులు పాల్గొన్నారు.

### గుంటూరు జిల్లా పరిషత్ కార్యాలయాన్ని సందర్శించిన

## రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణ తేజ

**గుంటూరు : నవంబర్ 12 (ఆంధ్రపత్రిక) :** గుంటూరు జిల్లా పరిషత్ కార్యాలయమును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణ తేజ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ హెని క్రిస్టినా దుశ్శాలువా మరియు పూలమొక్క బహూకరించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ క్రిస్టినా జిల్లా పరిషత్ భవనం శిథిలావస్థకు చేరుకుంది అని, నూతన భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు, జిల్లా పరిషత్ ఆస్తుల పరిరక్షణ కోసం ఎంతో కృషి చేస్తున్నాం అని తెలియజేశారు, ఇసుక బకాయిలు విధుదల చేయాలని, చైర్ పర్సన్ నూతన వాహనం కొనుగోలు చేయడానికి అవసరమైన అనుమతులు మంజూరు చేయాలని కోరారు. త్వరలోనే అన్నిటినీ పరిస్కరిస్తము అని కమిషనర్ తెలియపరిచారు. అనంతరం జిల్లా పరిషత్, ఇంజనీరింగ్ మరియు డ్వామా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం భాగంగా అధికారులతో మాట్లాడుతూ వారి అవసరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో జ్యోతి బసు డిప్యూటి సీఈఓ కృష్ణ మరియు జిల్లా పరిషత్ పరిపాలనా అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

5
# ఆంధ్రపత్రిక
## గుంటూరు - బాపట్ల
బుధవారం 13 నవంబరు 2024

### నగరాభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తాం



కార్పొరేషన్ నవంబర్ 12 (ఆంధ్రపత్రిక) : గుంటూరు నగరాభివృద్ధికి పూర్తి తోడ్పాటు అందిస్తామన్న మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ ప్రత్యేక కార్యదర్శి కన్నబాబు తెలిపారు.మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ ప్రత్యేక కార్యదర్శిగా భాద్యతలు స్వీకరించిన కె.కన్నబాబు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు మంగళవారం వెలగపూడిలోని సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కన్నబాబు గారు గతంలో గుంటూరు నగర కమిషనర్ గా విధులు నిర్వహించి ఉన్నందున నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై చర్చించి, నగరాభివృద్ధికి పూర్తి సహాయసహకారాలు అందిస్తామని తెలిపారు

### వేటగాళ్ల గురికి బలవుతున్న వన్యప్రాణులు ?

రాజుపాలెం, నవంబర్ 12 (ఆంధ్రపత్రిక): మండల కేంద్రమైన రాజుపాలెం అటవీ ప్రాంతంలో రాత్రి వేళల్లో వేటగాళ్లు అడవిలోని వన్యప్రాణులను వేటాడి చంపి మాంసాన్ని విక్రయిస్తున్నట్లు సమాచారం. గుర్తుతెలియని వేటగాళ్లు అడవిలోని వన్య ప్రాణులు దుప్పి, కనితి, అడవిపంది, కుందేలు వంటి జీవాలను వల, ఉచ్చులు, విద్యుత్ తీగలతో వలపన్ని వెంటాడి చంపి వాటి మాంసాన్ని పలు ప్రాంతాల్లో విక్రయాలు చేస్తూ డబ్బులు కొందరు అక్రమంగా సంపాదిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అటవీ ప్రాంతంలోని వన్యప్రాణులను సంరక్షించాలని ప్రజలు కోరుతున్నారు.

# ఫంక్షన్ హాల్స్‌లో జీరో వేస్ట్ నిర్వహణ చేయాలి

కార్పొరేషన్ నవంబర్ 12 (ఆంధ్రపత్రిక) : గుంటూరు నగరాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దుకోవడంలో కళ్యాణ మండపాలు, ఫంక్షన్ హాల్స్ పాత్ర కీలకమని, నగరపాలక సంస్థ పరిధిలోని కళ్యాణ మండపాలు, ఫంక్షన్ హాల్స్ ల్లో నిషేధిత ప్లాస్టిక్ వినియోగించకుండా, జీరో వేస్ట్ ఈవెంట్స్ చేపడుతూ నగరపాలక సంస్థకు సహకరించే వారికి ఆస్తి పన్నులో రాయితీ అందించేందుకు చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో జిఎంసి అధికారులు, ట్రాఫిక్ పోలీసు అధికారులు, కళ్యాణ మండపాలు, ఫంక్షన్ హాల్స్, ఫంక్షన్ హాల్స్ ఉన్న హెూటల్స్ యజమానులతో వ్యర్ధాల నిర్వహణపై ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు నగరం శర వేగంగా అభివృద్ధి చెందుతుందని, అందుకు తగిన విధంగా మౌలిక వసతుల కల్పన, స్వచ్ఛతను ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. నగరంలో బల్క్ గా వ్యర్థాలు ఉత్పత్తి చేసే కళ్యాణ మండపాలు, ఫంక్షన్ హాల్స్, హెూటల్స్ నిర్వాహకులు స్వచ్ఛ సర్వేక్షణ్ మార్గదర్శకాల మేరకు నిషేదిత ప్లాస్టిక్ వినియోగించకుండా, జీరో వేస్ట్ ఈవెంట్స్ నిర్వహణపట్ల శ్రద్ధ చూపాలని, అటువంటి వారికి జిఎంసి నుండి విధించే ఆస్తి పన్నులో రాయితీ కల్పించడానికి చర్యలు



తీసుకుంటామని తెలిపారు. అలాగే వ్యర్ధాలను ఆన్ సైట్ కంపోస్ట్ ద్వారా ఎరువు తయారీ చేయాలని, సదరు ఎరువును జిఎంసి కొనుగోలు చేస్తుందని, దీని ద్వారా వ్యర్థాల నిర్వహణ తేలికవుతుందన్నారు. ఫంక్షన్ హాల్ నుండి డ్రైన్ లోకి మురుగు వచ్చే మార్గంలో మెష్ లు ఏర్పాటు చేసుకోవాలని, పార్కింగ్ ని తమ రోడ్ల మీద కాకుండా తమ స్వంత ప్రాంగణంలోనే ఏర్పాటు చేసుకోవాలని స్పష్టం చేశారు. చాలా ఫంక్షన్ హాల్స్ ర్యాంప్ లు డ్రైన్ ని మూసివేస్తూ, రోడ్ మీదకు ఏర్పాటు చేశారని, అటువంటి వారు ఈనెల 25వ తేదీలోపు తొలగించుకోకుంటే, జిఎంసి సిబ్బంది తొలగిస్తారని తెలిపారు. త్వరలో కమర్షియల్ వ్యర్థాల సేకరణకు నూతన కాంట్రాక్టర్లను టెండర్ ద్వారా ఎంపిక చేస్తామని, వ్యర్థాలను వారికి లేదా స్వంతంగా అయినా డంపింగ్ యార్డ్ కి తరలించాలి తప్ప శివారు ప్రాంతాల్లో రోడ్ల మీద, కాల్వల్లో వేయడానికి వీలు లేదని స్పష్టం చేశారు. ఆస్తి, నీటి పన్నులు ఎప్పటికప్పుడు చెల్లించాలని, ట్రేడ్ లైసెన్స్ లు తప్పనిసరిగా తీసుకోవాలని, వాటిని నిర్దేశిత కాలం మేరకు పునరుద్దరణ చేసుకోవాలన్నారు. హాల్స్ ల్లో అనధికార నిర్మాణాలు చేపట్టడానికి వీలు లేదని, అటువంటి వాటిని గుర్తిస్తే జిఎంసి పట్టణ ప్రణాళిక సిబ్బంది తొలగిస్తారన్నారు. ఫంక్షన్ హాల్స్ నిర్వహకులు తమకు జిఎంసి నుండే అందే సేవల్లో లోపాలు ఎదురైనా, సమస్యలు ఉన్నా ఎప్పుడైనా తమ దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. నగర ప్రజలు, వ్యాపారస్తులు అందరూ కలిసి సుందర, కాలుష్య రహిత గుంటూరు నగర సాధనకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు.సమావేశంలో డిప్యూటీ కమిషనర్లు డి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాస్, టి.వెంకట కృష్ణయ్య, సిటి ప్లానర్ రాంబాబు, సిఎంఓహెచ్ డాక్టర్ శోభారాణి, ఎంహెచ్ఓ డాక్టర్ రవిబాబు, ట్రాఫిక్ సిఐలు అశోక్ కుమార్, సింగయ్య, వివిధ హెూటల్స్, ఫంక్షన్ హాల్స్, కళ్యాణ మండపాల యజమానులు పాల్గొన్నారు.

# తాగునీటి సరఫరాలో నిర్లక్ష్యం వద్దు

**- కమిషనర్ పులి శ్రీనివాసులు**

కార్పొరేషన్ నవంబర్ 12 (ఆంధ్రపత్రిక) : త్రాగునీటి సరఫరా విషయంలో ఉదాశీనత సరికాదని, యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు జిఎంసి ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కమిషనర్ గారు సంజీవయ్య నగర్ రైల్వే గేటు దగ్గర పంపింగ్ లైన్ పై ఏర్పడిన లీకును పరిశీలించి తీసుకోవాల్సిన



చర్యలపై ఇంజినీరింగ్ అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ హెడ్ వాటర్ వర్క్స్ నుండి వస్తున్న పంపింగ్ లైన్ పై ఏర్పడిన లీకును యుద్ధ ప్రాతిపదికన మరమత్తు చేపట్టాలని, పనుల్లో జాప్యం వలన నగరంలో త్రాగునీటి సరఫరాలో లోపం జరుగుతుందని తెలిపారు. త్రాగునీటి సరఫరా విషయంలో ఇంజినీరింగ్ అధికారులు ఉదాశీనంగా వ్యవహరించ కూడదని, పెండింగ్ సమస్యలు ఉంటే తక్షణం తమ దృష్టికి తీసుకురావాలన్నారు. లీకు పనులను 3 రోజుల్లో పూర్తి చేసేలా కాంట్రాక్టర్ తో సమన్వయం చేసుకోవాలని ఈఈని ఆదేశించారు. అలాగే పైప్ లైన్ ఇంటర్ కనెక్షన్ కోసం పెండింగ్ పనులను సమీక్షించి పైప్ లైన్ ఇంటర్ కనెక్షన్ పై చర్చి ప్రతినిధులు, చుట్టు పక్కల నివాసాల వారితో కమిషనర్ నేరుగా చర్చించి, ఎవరికి సమస్య లేకుంట పైప్ లైన్ పనులు చేపడతామని, పైప్ లైన్ ఇంటర్ కనెక్షన్ వలన లక్షల మంది నగర ప్రజల త్రాగునీటి సమస్య పరిష్కారం అవుతుందని, ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. పర్యటనలో ఎస్.ఈ. నాగమల్లేస్వరరావు, ఈఈ కోటేశ్వరరావు, డిఈఈ కళ్యాణ రావు, ఏఈ నాగవేణి తదితరులు పాల్గొన్నారు.

# కార్య నిర్వహణ అధికారిపై గ్రామస్తులు ఫిర్యాదు

నాదెండ్ల నవంబర్ 12 (ఆంధ్రపత్రిక) : దేవస్థానంలో పలు అవకతవకలు జరిగాయని దేవస్థానం కార్యనిర్వహణ అధికారిపై దేవాదాయ కమిషనర్ కు గ్రామస్తులు ఫిర్యాదు చేసిన సంఘటన మండల కేంద్రమైన నాదెండ్ల నందికుంట విగ్నేశ్వర స్వామి దేవస్థానం లో చోటుచేసుకుంది. గ్రామస్తుల నుండి సేకరించిన వివరాలు ప్రకారం దేవస్థానం కార్యనిర్వహణ అధికారిగా పనిచేస్తున్న తులసీదాసు గత రెండు సంవత్సరాల నుండి దేవాలయానికి వచ్చిన ఆదాయంలో లెక్కలు ఫార్మర్ చేసి అవినీతికి పాల్పడ్డాడని కార్య నిర్వహణ అధికారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు దేవాదాయ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. దేవాలయం ఆదాయం ఎంత వస్తుందో అని గ్రామస్తులు అడిగిన చెప్పటంలేదని గ్రామస్తులు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. గతంలో ఈ దేవాలయం ధర్మకర్తల ఆధీనంలో ఉండగా, వైసీపీ ప్రభుత్వం హయాంలో 2022 లో గ్రామానికి చెందిన వైసిపి నేత ఒత్తిడితో దేవాదాయ శాఖలో దేవాలయాన్ని కలిపి ఎందుకు వైసీపీ నేతకు కార్యనిర్వహణ అధికారి సహకరించి దేవాదాయ శాఖలో కలిపారని గ్రామస్తులు ఫిర్యాదులో పేర్కొన్నారు. దేవాలయానికి ఐదు లక్షల ఆదాయం ఉంటేనే సాధ్యమవుతుందని దేవాలయానికి 5 లక్షల ఆదాయం లేదని ధర్మకర్తలు న్యాయస్థానాన్ని ఆశ్రయించగా వెంటనే కొంత నగదు ప్రజాప్రతినిధుల సహకారంతో దేవాలయానికి సంబంధించిన బ్యాంకు ఖాతాలో జమ చేశారు ఆ సమను తిరిగి వారికి చెల్లించేందుకు తప్పులు లెక్కలు చూపి ఖర్చు చేసినట్లు చూపారని గ్రామస్తులు ఆరోపణ చేశారు. గత కొన్ని దశాబ్దాల నుంచి ఈ దేవాలయం వార్షికోత్సవ సందర్భంగా దేవాలయం వద్ద పలు కార్యక్రమాలు నిర్వహించేవారు. ఒంగోలు జాతి ఎడ్ల బల ప్రదర్శన పోటీలు నిర్వహించేవారు కానీ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైసిపి నాయకులు అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి వార్షికోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసే కార్యక్రమాలన్నీ నిర్వహించకుండా అడ్డు తగిలారు.ఇప్పటికైనాను అధికారులు స్పందించి వెంటనే ఈ దేవాలయం కార్యనిర్వహణ అధికారిపై చర్యలు తీసుకొని, వచ్చే వార్షికోత్సవ వేడుకలకు దేవాలయం వద్ద కార్యక్రమాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



### అమ్మమ్మ కుటుంబ సభ్యులకు సంతాపం తెలుపుతున్న మాజీ మంత్రి పత్తిపాటి

నాదెండ్ల నవంబర్ 12 (ఆంధ్రపత్రిక) :చిలకలూరిపేట 36 వార్డు పండరీపురం 5వ లైన్ కు చెందిన దండ అమ్మ ఇటీవల అనారోగ్యా నికి గురై మృతి చెందింది. మంగళవారం అమ్మమ్మ నివాసంలో కుటుంబ సభ్యులు ఏర్పాటుచేసిన సంతాపకార్యక్రమంలో మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాడు పుల్లారావు పాల్గొని కామ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు.



# క్షయ వ్యాధిపై అవగాహన

తెనాలి నవంబర్12(ఆంధ్రపత్రిక):క్షయ వ్యాధి అంటువ్యాధని, క్షయ వ్యాధిగ్రస్తుని నుండి సంవత్సరానికి 10 నుండి 15 మందికి గాలి ద్వారా వ్యాప్తి చెందుతుం దని టీబీ యూనిట్ సూపర్వైజర్ డాక్టర్ పల్లికొండ రవికుమార్ అన్నారు. స్థానిక గంగానంపేట తోటకూర సుబ్బారావు మున్సిపల్ హై స్కూల్ నందు క్షయ వ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయ వ్యాధిగ్రస్తులు క్రమంగా తప్పక మందులు వాడితే ఒకరి నుండి మరొకరికి వ్యాప్తి చెందే అవకాశం లేదన్నారు.రెండు వారాల మించిదగ్గు,జ్వరం,కల్లెలో రక్తచార కనబడటం, బరువు తగ్గటం,ఆకలి లేకపోవడం,చాతి ఎక్సరేలో మార్పు ఇలాంటి లక్షణాలలో ఏ ఒక్క లక్షణం ఉన్న క్షయ వ్యాధి అనుమానితులుగా గుర్తించొచ్చన్నారు.కల్లె పరీక్ష ద్వారా క్షయ వ్యాధి నిర్ధారించి డాట్స్ పద్ధతిలో క్రమం తప్పకుండా మందులు వాడినట్లయితే క్షయ వ్యాధి పూర్తిగా నివారించవచ్చన్నారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ క్షయ వ్యాధి వంశపారపర్యంగా వచ్చేది కాదని ఒకరు నుండి ఒకరికి గాలి ద్వారానే వ్యాప్తి చెందుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఇన్చార్జ్ ప్రసన్న సిబ్బంది జ్యోతి సాయి రవి సచివాలయం ఏఎన్ఎం ఏ సౌజన్య ఆశా కార్యకర్త పరమేశ్వరి 8వ, 9వ, 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



### జాతీయ పురస్కారానికి తన్నీరు శివశంకర్ ఎంపిక

తెనాలి నవంబర్ 12 (ఆంధ్రపత్రిక):పరోపకారం ఇదం శరీరం అన్న ఆర్యోక్తిని అనుసరిస్తూ తన చుట్టుపక్కల ఉన్న వారిని ఆదుకుంటూ జీవితాన్ని కొనసాగిస్తున్న వ్యక్తులకు సమాజంలో తప్పకుండా గుర్తింపు లభిస్తుంది. అలాంటి వ్యక్తి తన్నీరు శివశంకర్ గత రెండున్నర దశాబ్దాలుగా సత్యం శివం సుందరం సామాజిక సేవా కేంద్రం వంగవీటి రాధా రంగా స్మారక కాపు యువజన సేవా సమితి మున్సిపల్ బాయ్స్ హై స్కూల్ పూర్వ విద్యార్థుల సంఘం తన్నీరు చారిటబుల్ ట్రస్ట్ ఆత్మా రామ భక్త బృందం సంస్థలను స్థాపించి విద్యా వైద్య ఆధ్యాత్మిక సామాజిక రంగాల్లో ఆయన అందిస్తున్న సేవలకు గాను సోమల రాజు ఫౌండేషన్ తమ 12వ వార్షికోత్సవ సందర్భంగా జాతీయ పురస్కారానికి ఆయన ఎంపిక చేసింది.ఈ నెల 14వ తేదీన బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని అన్నమయ్య జిల్లా రాయచోటి పిసిఆర్ గ్రాండ్ నందు ఏర్పాటుచేసిన వేడుకలలో ఈ పురస్కారాన్ని ప్రధానం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. జాతీయ పురస్కారానికి ఎంపికైన శివశంకర్ కు స్థానికులు అభినందనలు తెలిపారు.



# స్పీడ్ బ్రేకర్లు లేక విద్యార్థులు ఆందోళన

నాదెండ్ల నవంబర్ 12 (ఆంధ్రపత్రిక) : మండలంలోని ఇర్లపాడు పరిధిలో కేంద్ర ప్రభుత్వం కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేసింది. గతంలో ఈ కేంద్రీయ విద్యాలయం గణపవరం, సి ఆర్ కళాశాలలో కొనసాగుతుండగా ఈ విద్యా సంవత్సరం ప్రారంభంలో ఇర్లపాడు లో ప్రభుత్వ భవనాలు పూర్తి కావడంతో కేంద్రీయ విద్యాలయం ఇర్లపాడు లోనే కొనసాగిస్తున్నారు. ఈ కేంద్రీయ విద్యాలయం నరసరావుపేట, చిలకలూరిపేట మార్గంలోనే 167/ఏ జాతీయ రహదారి ఆనుకొని బస్కాపురం,అవిసా పాలెం వద్ద రోడ్డు దాటే సమయంలో వాహనాల రద్దీతో విద్యార్థులు రోడ్డు దాటాలంటే ఏ సమయంలో ఏం జరుగుతుందో అని ఆందోళన చెందుతున్నారు. వచ్చేటప్పుడు తిరిగి ఇంటికి వెళ్లే సమయంలో లారీలు, ద్విచక్ర వాహనాలు, బస్సులు, లారీలు వస్తుండటంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అధికారులకు అధికారులకు విద్యార్థుల తల్లిదండ్రులు స్పీడ్ బ్రేకర్లు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరినప్పటికిని, అధికారులు పట్టించుకోవడంలేదని మంగళవారం విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు అమీన్ సాహెబ్ పాలెం, ఇర్లపాడు, బస్కాపురం, మధ్య గ్రామస్తులు ఆందోళన చేశారు.అనంతరం పల్నాడు జిల్లా కలెక్టర్కు వినతి పత్రం అందజేయగా స్పందించిన కలెక్టర్ అధికారులతో మాట్లాడి స్పీడ్ బ్రేకర్లు వేసేందుకు చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు.




# పత్తి అమ్మకంలో రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**ఏవో హరిప్రసాద్**

నాదెండ్ల నవంబర్ 12 (ఆంధ్రపత్రిక) : నియోజకవర్గ పరిధిలోనే కాటన్ కార్పొరేషన్ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశారని మండల వ్యవసాయ అధికారి ఏ.హరిప్రసాద్ అన్నారు. మండలంలోని ఇర్లపాడు, అప్పాపురం గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా హరిప్రసాద్ మాట్లాడుతూ కాటన్ కార్పొరేషన్ లో పత్తి అమ్ముకోవాల్సిన వారు గ్రామాల్లోనే రైతు సేవా కేంద్రాల్లో ముందుగా తమ పేర్లను నమోదు చేయించుకోవాలి అన్నారు. కాటన్ కార్పొరేషన్ లో అమ్ముకున్న పత్తికి నాణ్యత ప్రమాణాలు పాటించాలి అన్నారు. పత్తి నాణ్యతగా ఉన్నట్లయితే ప్రభుత్వం ప్రవేశపెట్టిన కింటా మద్దతు ధర 7.521/- రూపాయలు, రెండవ రకం 7,021/- రూపాయలు, ధర పలుకుతుంది అన్నారు రైతులు తమ పత్తిలో తేమ శాతం లేకుండా చూసుకోవాలి అన్నారు. ప్రభుత్వం సబ్సిడీపై రైతులకు శనగలు అందజేస్తుందని కింటా ధర 7,050/-రూపాయలు, ధరకు విక్రయించడం జరుగుతుందన్నారు. రవి పంటలో రైతులు తమ పంటలను పంటల భీమా చేయించుకోవాలి అన్నారు. అనంతరం ఇర్లపాడు, అప్పాపురం గ్రామాల్లో పత్తి పంట పొలాలను పరిశీలించారు.



### బీసీలకు అన్ని రకాల పరిశ్రమలకు
# ప్రభుత్వం అవకాశం కల్పించాలి

**రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షుడు కేసన శంకర్రావు**

తెనాలి నవంబర్ 12 (ఆంధ్రపత్రిక) : ప్రజా పరిపాలనలో అణగారిన వర్గాలు అందరినీ ఒకేలా ప్రభుత్వం ఆదరించాలని రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షుడు కేసన శంకర్ రావు అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ 2015 - 20 ప్రభుత్వ పారిశ్రామిక విధానంలో అనెక్సర్ ఒకటి పరిశ్రమల స్థాపనకు ఎస్సీ ఎస్టీలకు అనర్హత నిబంధన లేకుండా అన్ని రకాల పరిశ్రమల స్థాపనకు అవకాశం కల్పిస్తున్నట్లే బీసీ పారిశ్రామిక వేత్తలకు కూడా అవకాశం కల్పించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి ని సచివాలయంలోని వారి ఆఫీసులో కలిసి బీసీ నాయకులు బృందం విజ్ఞాపన పత్రాలను అందించడం జరిగిందన్నారు ఇంకా వారు వెనుకబడిన తరగతుల ఆర్థిక సంస్థ మరియు వెనుకబడిన తరగతుల సంక్షేమ సంఘముల ఉమ్మడి యాజమాన్యంలో పి పి పి మోడ్లో ఒక నాన్ బ్యాంకింగ్ సంస్థ స్థాపనకు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళామన్నారు రాష్ట్ర ఎంఎస్ నెంబర్ ఈ పాలసీ నాలుగులో జీవో నెంబర్ 69 తేదీ 26 10 24 పేరా ఆరులో పేర్కొన్నట్లు ఎస్సీ ఎస్టీలకు ఇంటెన్సిబుల్ ఇచ్చే అన్ని పరిశ్రమలకు బీసీలకు కూడా వర్తించేలా గైడ్లైన్స్ రూపొందించాలన్నారు ప్రస్తుత కోఆపరేటివ్ చట్టాల ప్రకారం సహకార సంఘం ఏర్పాటుకు పదిమంది సభ్యులు కావలసి ఉందని దానిని మార్చి కంపెనీ చట్టం వలె ఇద్దరితో బీసీలు సహకార సంఘం ఏర్పాటు చేసుకోవడానికి అనుమతి కల్పించాలని అందువల్ల ఫార్మర్స్ ప్రొడ్యూసింగ్ ఆర్గనైజేషన్ లు కోఆపరేటివ్ ప్రకారం రిజిస్టర్ చేసుకోవడం వల్ల రైతుల ఉత్పత్తుల సంస్థ లు బాగా అభివృద్ధి చెందడానికి అవకాశాలు ఉంటాయన్నారు పరిశ్రమల ఏర్పాటుకు సింగిల్ విండో ద్వారా ల్యాండ్ కన్వర్షన్ జరగడంలేదని మధ్యలో ఉన్న మీసేవ పేమెంట్ కనెక్షన్ సమస్యను పరిష్కరించాలని వారు కోరారు అలాగే ప్రైవేట్ విద్యాసంస్థల ఏర్పాటుకు ముందుకు వచ్చే బీసీలకు చెందిన యాజమాన్యాలకు ప్రభుత్వ నోటిఫికేషన్తో సంబంధం లేకుండా ఒకే ఒక్క దరఖాస్తు దాఖలతోనే అనుమతులు మంజూరు చేయాలని ఆపై ప్రభుత్వ నియమ నిబంధనలతో విద్యాసంస్థల నిర్వహణ జరుపుకునేలా అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు బీసీ నాయకులు పాల్గొన్నారు.



# సచివాలయ సిబ్బంది ప్రజల సమస్యలు పరిష్కరించాలి

**- కమిషనర్ పులి శ్రీనివాసులు**

కార్పొరేషన్ నవంబర్ 12 (ఆంధ్రపత్రిక) : సచివాలయ కార్యదర్శులు స్థానికంగా ఉండే ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, నూతన రోడ్లు, డ్రైన్ నిర్మాణ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని, ప్రజల నుండి పిజిఆర్ఎస్ లో అందే ఫిర్యాదులు లేదా ఆర్జీలను నేరుగా క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు వార్డ్ సచివాలయ కార్యదర్శులను ఆదేశించారు. మంగళవారం కమిషనర్ గారు రత్నగిరి నగర్, తురకపాలెం రోడ్, నగరాలులోని సరస్వతి నగర్ తదితర ప్రాంతాల్లో స్థానికుల ఫిర్యాదు మేరకు జిఎంసి అధికారులతో కలిసి పరిశీలించి, తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వార్డ్ సచివాలయాల వారీగా స్థానిక సమస్యల పరిష్కారానికి ఆయా కార్యదర్శులు భాద్యత తీసుకోవాలన్నారు. పారిశుధ్యం, నీటి సరఫరా, పైప్ లైన్ మైనర్ లీకులు, ఇంటి పన్నులు, రహదారుల ఆక్రమణలు, వీధి దీపాలు వంటి సమస్యలను సచివాలయం పరిధిలోనే పరిష్కారానికి కృషి చేయాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యంగా ఉండే కార్యదర్శులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రత్నగిరినగర్ లో పర్యటించి, త్రాగునీరు సక్రమంగా రావడంలేదన్న స్థానికుల ఫిర్యాదు మేరకు పెద్ద పలకలూరు రోడ్ లో అదనంగా బోర్ లు ఏర్పాటు చేసి, నీటిని అందించడానికి ప్రతిపాదనలు సిద్దం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను, ఖాళీ స్థలాలో పెరిగిన మొక్కలను తొలగించుకోవాలని స్థల యజమానులను నోటీసులు ఇవ్వాలని శానిటేషన్ కార్యదర్శులను ఆదేశించారు. ప్యాచ్ వర్క్ లు, వీధి దీపాలు ఏర్పాటు చేయాలన్నారు. తురకపాలెం రోడ్ లో పర్యటించి, స్థానిక వార్డ్ సచివాలయంలో నూతన ట్యాప్ కనెక్షన్ కోసం దరఖాస్తు చేసుకోవాలని స్థానికులకు తెలిపి, సదరు రోడ్ పక్కనవేసిన వ్యర్ధాలను తొలగించాలని శానిటరీ ఇన్స్పెక్టర్ ని ఆదేశించారు. నగరాల్లోని సరస్వతి నగర్ లో యుజిడి ఓవర్ ఫ్లో ఫిర్యాదుని పరిశీలించి, యుజిడికి అనధికారికంగా కనెక్షన్ చేసిన వారిని గుర్తించి తక్షణం కనెక్షన్ తొలగించాలన్నారు. త్రాగునీటి సరఫరా సమయంపై స్థానికుల ఫిర్యాదు మేరకు ప్రతి 3 నెలలకు ఒక సారి సరఫరా సమయం మార్చాలన్నారు. ఆయా ప్రాంతంలో మురుగునీరు పారుదలకు వీలుగా కచ్చా డ్రైన్ నిర్మాణంకు ప్రతిపాదనలు సిద్దం చేయాలని ఏఈని ఆదేశించారు. పర్యటనలో ఈఈ కోటేశ్వరరావు, డిఈఈలు రమేష్ బాబు, శ్రీనివాస్, డిసిపి సూరజ్ కుమార్, ఏఎంహెచ్ఓ ఆనందకుమార్, ఏఈలు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.



### సభ్యత్వ నమోదములో మండలం
# వెనుకబడి ఉంది : సత్యనారాయణ

నాదెండ్ల నవంబర్ 12 (ఆంధ్రపత్రిక) : తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదములో చిలకలూరిపేట నియోజకవర్గం లోని నాదెండ్ల మండలం చాలా వెనుకబడి ఉందని మండల పార్టీ అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ అన్నారు. మండల కేంద్రమైన నాదెండ్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం మండల తెలుగుదేశం పార్టీ సర్వసభ్య సమావేశం లో పాల్గొని మాట్లాడారు ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గ్రామ నాయకులు కార్యకర్తలు మహిళలు శ్రద్ధతో అందరు సభ్యత్వం చేసే విధంగా ముందుకు పోవాలి అన్నారు. అలాగనే త్వరలో జరగబోయే నీటి సంఘాలు, సొసైటీ ఎన్నికల గురించి ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలి అన్నారు. గత వైసిపి ప్రభుత్వం హయాంలో మండలంలోని టిడిపి నాయకులు కొన్ని ఇబ్బందులు పడ్డారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని గ్రామాల్లో అభివృద్ధిపై చిలకలూరిపేట ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు సహకారంతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. వైసిపి ప్రభుత్వం హయాంలో ఐదు సంవత్సరములలో మండలంలో ఏ ఒక్క గ్రామంలో కూడా ఒక రూపాయి అభివృద్ధి పనులు నిర్వహించలేదన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసిపి నాయకులు కోటమి ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. ఇప్పటికైనాను వారు కోటమి ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు మానుకోవాలి అన్నారు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వాటిని అమలు చేసేందుకు కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీమాజీ అధ్యక్షులు నల్లమోతు హరిబాబు,గ్రామ కమిటీ అధ్యక్షులు కమ్మ పెద్ద శ్రీనివాసరావు,తదితర నాయకులు పాల్గొన్నారు.



### నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే పత్తిపాటి

నాదెండ్ల నవంబర్ 12 (ఆంధ్రపత్రిక) : మండల కేంద్రమైన నాదెండ్ల గ్రామానికి చెందిన చెరుకూరి నారాయణస్వామి కుమారునికి ఇటీవలే వివాహం జరిగింది. మంగళవారం నాదెండ్ల కళ్యాణమండపంలో ఏర్పాటు చేసిన రిసెప్షన్ వేడుకలకు మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలకలూరిపేట ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు, మండల పార్టీ అధ్యక్షులు సత్యనారాయణ, పలువురు టిడిపి నాయకులు హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు.



# ప్రోటీన్ రైస్ ఉత్పత్తిని పెంచేలా చూడాలి

**గుంతల రహిత రహదారుల నిర్మాణం కొరకు రూ.17.32 కోట్ల నిధులు .... ధాన్యం సేకరణలో ఇతరుల జోక్యం ఉంటే సహించేది లేదు... సమావేశంలో జిల్లా కలెక్టర్ మురళి...**



**బాపట్ల నవంబర్ 12 (ఆంధ్రపత్రిక) :** బాపట్ల జిల్లాలో పంటల సాగు, ఉత్పత్తుల విస్తీర్ణం, ఆదాయం మరింత పెరగాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ముఖ్యమంత్రి సమీక్షించిన అంశాల పురోగతిపై వివిధ శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో సమావేశమయ్యారు. ప్రకృతి వ్యవసాయం బాపట్ల జిల్లాలో మరింత విస్తరింప చేయాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. ప్రకృతి వ్యవసాయంపై రైతులు మక్కువ చూపేలా అవగాహన కల్పించాలన్నారు. తద్వారా రైతులకు, ప్రజలకు కలిగే ప్రయోజనాలను వివరించాలన్నారు. ప్రోటీన్ రైస్ ఉత్పత్తిని పెంచేలా చూడాలన్నారు. చిరుధాన్యాల సాగు ప్రతి మండలంలో ప్రారంభమయ్యేలా వ్యవసాయాధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. రైతులు పండించిన పంటలకు మంచి ధరలు లభించేలా ఆన్ లైన్ మార్కెటింగ్ విధానం అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ధాన్యం సేకరణలో ఇతరుల జోక్యం ఉంటే సహించేది లేదని హెచ్చరించారు. ఆవులు, గేదెల ఉత్పత్తికి అవసరమైన ప్రణాళికలు రూపొందించుకొని జిల్లాలో పశు సంపద పెరుగుదలకు పశు వైద్యులు కృషి చేయాలన్నారు. కల్తీ పాల విక్రయాలను అరికట్టాలన్నారు. పాలు రవాణా చేసే ప్రాంతాలలో ఆకస్మిక తనిఖీలతో నమూనాలు సేకరించి పరీక్షలు చేయాలన్నారు. పండ్ల తోటల విస్తీర్ణం పెంచాలని జామ, అరటి తోటలు, డ్రాగన్ ఫ్రూట్స్ పెంపకం వృద్ధి చేయాలన్నారు. సూక్ష్మ సేద్యంపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. సముద్ర తీరం వెంబడి పెరిగే మొక్కలను ఎంపిక చేసి ఉపాధి హామీ పథకం అనుసంధానం ద్వారా నాటాలని జిల్లా కలెక్టర్ వెంకట మురళి చెప్పారు. బాపట్ల జిల్లా తీర ప్రాంతంలో ఈ ప్రక్రియ 15 రోజుల్లో పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమాలలో ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలన్నారు. పరిశ్రమల స్థాపనకు ఔత్సాహికులను ప్రోత్సహించాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలన్నింటిలో సౌర విద్యుత్ వినియోగించేలా చూడాలన్నారు. విరివిగా సోలార్ యూనిట్లను మంజూరు చేయాలన్నారు. గుంతల రహిత రహదారుల నిర్మాణం కొరకు రూ.17.32 కోట్ల నిధులను ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. జిల్లాలో 337 కిలోమీటర్ల మేర 67 రహదారుల మరమ్మతు పనులు చేపట్టిందన్నారు. విద్యాశాఖ, సర్వ శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో నడిచే పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలన్నింటిలో సమస్యలన్నీ పరిష్కరిస్తామన్నారు. భావి భారత పౌరులు కానున్న విద్యార్థులకు అసౌకర్యాలు లేకుండా తాగునీరు, మరుగుదొడ్లు నీటి వనరులు పక్కాగా ఉండేలా పర్యవేక్షించాలన్నారు. వసతి గృహాలలో మరమ్మత్తులకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ప్రభుత్వ సంక్షేమ వసతిగృహాన్ని సచివాలయాలకు అనుసంధానిస్తామన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ వైద్యశాలలకు దీటుగా ప్రభుత్వ వైద్యశాలలను నడపడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు. "క్యాన్సర్ నివారణపై రూపొందించిన ప్రచార గోడ పత్రాలను కలెక్టర్ విడుదల చేశారు". ముఖ్యంగా అంబులెన్స్ సేవలు ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నారు. వైద్యశాలల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ముఖ్యంగా తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యం మెరుగుపరచాలన్నారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. యువతీలో రక్తహీనత నివారించాలన్నారు. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి కౌమార దశ బాలికలకు పరీక్షల నిర్వహించాలన్నారు. సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా అరికట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు చర్యలు

**- మంగళగిరిలో స్టాపర్ల ఏర్పాటు**
**- పర్యవేక్షించిన సీఐ వినోద్ కుమార్**



**మంగళగిరి నవంబర్ 12 (ఆంధ్రపత్రిక) :** రోడ్డు ప్రమాదాల నివారణ కు పోలీసులు దృష్టి సారించారు. ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి అక్కడ స్టాఫ్ బోర్డులను ఏర్పాటు చేస్తున్నారు. గౌతమ బుద్ధ రోడ్డుపై బీఎండబ్ల్యూ షోరూమ్ వద్ద జిగ్ జాగ్ తరహాలో ఏర్పాటు చేసిన స్టాఫ్ బోర్డు లను మంగళగిరి పట్టణ సిఐ వినోద్ కుమార్ మంగళవారం పర్యవేక్షించారు.సిబ్బందికి పలు సూచనలు చేశారు. మిగిలిన ప్రాంతాల్లోనూ స్టాప్ బోర్డులను ఏర్పాటు చేయిస్తామని ప్రమాదాల నివారణకు తగు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.ప్రమాదాల నివారణ చర్యల్లో భాగంగా స్టాఫ్ బోర్డులను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. మెయిన్ బజార్ లో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.

## పట్ట పగలే బంగారం, రెండు లక్షలు నగదు చోరీ



**మాచవరం నవంబర్ 12 (ఆంధ్రపత్రిక) :** ఓరి నాయనో పట్ట పగలే వేమవరం గ్రామంలో 10 లక్షల విలువ చేసే వస్తువులు చోరీ చేసిన దుండగులు ! మాచవరం మండలం వేమవరంలో సోమవారం పట్టపగలే చోరీ జరిగింది. గ్రామానికి చెందిన జక్కుల సైదులు ఇంట్లో 13 సవర్ల బంగారం, రూ. 2 లక్షల నగదును గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారు. ఉదయం పొలం పనుల నిమిత్తం వెళ్లిన సైదులు కుటుంబ సభ్యులు సాయంత్రానికి రాగానే ఇంటి తాళాలు పగలగొట్టడం గమనించి బీరువా చూడగా ఉన్న నగదు అపహరించినట్లు గుర్తించారు. వెంటనే మాచవరం పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు కేసును విచారిస్తున్నారు.

## భేటీ బచావో బేటి పడావో అవగాహన కార్యక్రమం



**మాచవరం నవంబర్ 12 (ఆంధ్రపత్రిక) :** మాచవరం మండల కార్యాలయంలో మంగళవారం మహిళా అభివృద్ధి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బేటి బచావో భేటీ పడావో చిన్నపిల్లల కార్యక్రమం పై పంచాయతీ కార్యదర్శులకు, వెల్ఫేర్ అసిస్టెంట్లకు, మేట్ లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ రుక్సానా సుల్తానా బేగం మాట్లాడుతూ.. గ్రామాల్లో బాల్యవివాహాలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. డిసిపియు నుండి ప్రశాంత్ సట్టాల గురించి అవగాహన కల్పించారు. కృష్ణారెడ్డి దత్తత గురించి వివరించారు. వన్ స్టాప్ నుండి నవీన్ గారు హాజరైనారు. సిడిపిఓ రుక్సానా సుల్తానా బేగం, ఎంపీడీవో పి శ్రీనివాసరావు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు ఏ వెంకటలక్ష్మి , కె కోటేశ్వరి, అన్నపూర్ణ, మండలంలోని అన్ని శివాలయాల పిఎస్ లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 14న జాతీయ లోక్ అదాలత్



**పిడుగురాళ్ల నవంబర్ 12 (ఆంధ్రపత్రిక) :** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, ఆంధ్రప్రదేశ్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, గుంటూరు వారి ఆదేశాల మేరకు ది. 14-12-2024 (రెండవ శనివారం) మండల న్యాయ సేవాధికార సంస్థ, పిడుగురాళ్ళ వారి ఆధ్వర్యంలో స్థానిక సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లుగా నరసరావుపేట ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) పిడుగురాళ్ళ మండల న్యాయ సేవాధికార సంస్థ ఫుల్ అడిషనల్ ఇంచార్జ్ - ఛైర్మన్ కమ్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) ఆర్. ఆశీర్వాదం పాల్ నేడొక ప్రకటనలో తెలియజేసినారు. కావున పిడుగురాళ్ళ కోర్టు పరిధిలోని కక్షిదారులు ఈ జాతీయ లోక్ అదాలత్ నందు రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, ఎక్సైజ్ కేసులు, కుటుంబ తగాదాలు, ప్రి లిటిగేషన్ కేసులు (ముందస్తు వాజ్యములను) తదితర కేసులు రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవచ్చునని తెలియజేశారు. తద్వారా కక్షిదారులకు సమయము, ధనము ఆదా అవుతుందని తెలియజేశారు. ది. 14-12-2024 (రెండవ శనివారం) న పిడుగురాళ్ళ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు ప్రాంగణంలో జాతీయలోక్ అదాలత్ జరుగును. కావున కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాల్సినదిగా కోరడమైనది.

## రైతు సేవా కేంద్రాల్లో రిజిస్టర్ చేసుకోవాలి

**-ఏఓ పాపకుమారి**



**దాచేపల్లి, నవంబరు 12(ఆంధ్రపత్రిక) :** సిసిఐ కొనుగోలు కేంద్రం లో పత్తి తీసుకు వెళ్ళే రైతులు రైతు సేవా కేంద్రం లో రిజిస్టర్ చేయించుకోవాలని దాచేపల్లి మండల వ్యవసాయ అధికారిణి పాపకు మారి రైతులకు సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పొలం పిలుస్తుంది కార్యక్రమం మంగళవారం భట్రుపాలెం , కాట్రపాడు గ్రామా లలో జరిగింది.ఈ కార్యక్రమంలో లో మండల వ్యవసాయ అధికారి పాప కుమారి మాట్లాడుతూజిల్లాలో పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, పత్తిని సిసిఐ లో అమ్మాలనుకున్న రైతులు రైతు సేవా కేంద్రాలలో రిజిస్ట్రేషన్లు చేయించుకోవాలని, పత్తి ధర రూ.7521 క్వింటా కు ఉందన్నారు . పత్తిని రైతులు లూజుగానే కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకెళ్లాలని తెలియజేశారు.ఈ రభీ సీజన్ నుంచి రైతులు ఇన్సూరెన్స్ కి నోటిఫై చేసినటువంటి వరి పంటకు ఎకరాకు 630 రూపాయలను మీ సేవా కేంద్రాల ద్వారా వారే ఇన్సూరెన్స్ ప్రీమియం అమౌంట్ ని చెల్లించవలసి ఉంటుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ, పశుసంవర్ధక, ప్రకృతి వ్యవసాయ, మార్కెటింగ్, రైతు సేవా కేంద్రాలలోనివిఏఏ ,విహెచ్ ఏ లు, గ్రామాలలోని రైతులు పాల్గొన్నారు.

# రైలు ఆపండి

**మంగళగిరిలో నిలువని ప్రధాన ఎక్స్ ప్రెస్ రైళ్ళు ప్రయాణికుల నుండి డిమాండ్**



**మంగళగిరి నవంబర్ 12 (ఆంధ్రపత్రిక) :** అమరావతి రాజధాని లోని కీలక నియోజకవర్గమైన మంగళగిరిలో రైల్వే ప్రయాణికుల సంఖ్య నానాటికి పెరుగుతూ వస్తోంది. దీనికి తగినట్లుగానే ప్రభుత్వం రైల్వే స్టేషన్ ను అభివృద్ధి పథంలో నడిపిస్తోంది. నగరాలకు దీటుగా రాజధానికి ఏ మాత్రం తీసిపోకుండా అభివృద్ధి చేస్తున్నారు. విజయవాడ గుంటూరు నగరాల మధ్య ఉండటం ఒక ఎత్తయితే రాజధాని లో కీలకం కావడం మరో ప్రధాన అంశంగా చెప్పవచ్చు. ఈ నేపథ్యంలో మంగళగిరి మీదుగా వెళ్తూ మంగళగిరిలో నిలువని ఎక్స్ ప్రెస్ రైళ్లకు డిమాండ్ ఉంది. భువనేశ్వర్ నుండి బెంగళూరు వెళ్లే ప్రశాంతి ఎక్స్ప్రెస్, మచిలీపట్నం నుండి హుబ్లీ వెళ్లే అమరావతి ఎక్స్ప్రెస్, మచిలీపట్నం నుండి ధర్మవరం వెళ్లే ధర్మవరం ఎక్స్ప్రెస్ రైళ్ళు మంగళగిరిలో ఆగటం లేదు. ఈ ఎక్స్ప్రెస్ రైళ్లను మంగళగిరిలో నిలపాలని ఎప్పటి నుంచో ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు. రోజు రోజుకు అభివృద్ధి చెందుతున్న నగరంలో ఎక్స్ప్రెస్ రైళ్ల నిలుపుదల కోరిక న్యాయమైనదైనని పలువురు అంటున్నారు. ప్రభుత్వం స్పందించి ప్రయాణికుల డిమాండ్ ను నెరవేర్చితే తమకు ప్రయోజనంగా ఉంటుందని ప్రయాణికులు కోరుతున్నారు.

## ముగిసిన వ్యాసరచన పోటీలు



**పెదకూరపాడు నవంబర్ 12 (ఆంధ్రపత్రిక) :** కవి బ్రహ్మ ఏటుకూరి వెంకట నరసయ్య 75 వ వర్ధంతి సందర్భంగా మంగళవారం వ్యాసరచన పోటీలు జరిగాయని పెదకూరపాడు అభివృద్ధి వేదిక కన్వీనర్, ప్రజాకవి దర్శి శేషారావు తెలిపారు. పెదకూరపాడు లోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో వ్యాసరచన పోటీలకు 80 మంది హాజరయ్యారన్నారు. పలు పాఠశాలల నుండి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. త్వరలో ఫలితాలు ప్రకటించి విజేతలకు బహుమతులు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమా నిర్వహణలో పెదకూరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేవీ రమణ, ఇతర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, పిడిఎఫ్ సభ్యులు కే ప్రదీప్ కుమార్, మస్తాన్రావు, జానీ భాష పాల్గొన్నారు.

## అనారోగ్యం భారిన పడిన పేదలకు సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ

**అమరావతి మండలం లోని 8 మంది బాధితులకు 4,64937 రూపాయల చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే**



**పెదకూరపాడు,నవంబర్ 12 (ఆంధ్రపత్రిక):** అనా పేదరికంతో బాధపడుతూ అనారోగ్యం భారినపడిన వారికి కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని పెదకూరపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ లేఖ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధి నుండి అమరావతి మండలంలోని 8 మందికి మంజూరైన 4,64,937 రూపాయలు. మంజూరైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ చేతుల మీదుగా బాధితులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యం భారిన పడిన పేదలకు వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందించడం ద్వారా ప్రభుత్వం వారికి భరోసాగా నిలుస్తుందన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వాసుపత్రుల్లో అధునాతన సౌకర్యాల కల్పనకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా సహాయాన్ని పొందిన వారు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఆరోగ్యంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థిని,విద్యార్థులకు అవగాహన సదస్సులు

**112,1098,1930 నెంబర్‌లకు సంప్రదించండి**
**నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి - ఎస్పీ దూడి**



**బాపట్ల నవంబర్ 12 (ఆంధ్రపత్రిక):** జిల్లా పోలీసు అధికారులు వారి పరిధిలోని పాఠశాల, కళాశాలలోనే విధ్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహించారు..జిల్లా ఎస్పీ తుషార్ దూడి ఆదేశాల మేరకు మంగళవారం సైబర్ నేరాలు, సమాజంలో జరుగుతున్న వివిధ రకాల నేరాలు, బాల్యవివాహాలు, మహిళా భద్రత, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, రోడ్డు భద్రతా నియమాలు వంటి పలు అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు ప్రస్తుత సమాజంలో నేరాలు జరుగుతున్న తీరు, వాటి బారిన పడకుండా అప్రమత్తంగా వ్యవహరించవలసిన విధానం గురించి, చట్టాల గురించి అవగాహన కల్పించి యువతను సురక్షితంగా జాగ్రత్తగా ఉండేలా ప్రోత్సహించి వారిలో చైతన్యం తీసుకు వచ్చే ఉద్దేశంతో జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రస్తుత ఆధునిక సమాజంలో సైబర్ నేరగాళ్లు సాంకేతిక పరిజ్ఞాన్ని వినియగించుకొని సునాయాసంగా ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ప్రజలు సైబర్ నేరగాళ్ల వలలో పడి వారి యొక్క విలువైన నగదు పోగొట్టుకుంటున్నారన్నారు. వ్యక్తిగత సమాచారాన్ని, ఓటిపి లను సోషల్ మీడియా వేదికలలో, అపరిచితులతో పంచుకోకూడదని, అపరిచిత ఆన్లైన్ లింకులను క్లిక్ చేయవద్దని సూచించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 కి సమాచారం అందించాలన్నారు. బాల్యవివాహాలు ఎవరైనా పూనుకుంటే 1098 కు కాల్ చేసి సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ శాఖ సహాయం పొందేందుకు 112 నెంబర్ కు కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. పోలీస్ శాఖ మీకు భద్రత కల్పిస్తూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## విద్యాసంస్థల్లో ఆపార్‌ను వేగంగా పూర్తి చేయాలి

**కమిషనర్ పులి శ్రీనివాసులు**



**కార్పొరేషన్ నవంబర్ 12 (ఆంధ్రపత్రిక) :** నగరంలో విద్యా సంస్థల్లో ఆటోమేటెడ్ పర్మినెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీని వేగంగా పూర్తి చేయాలని, ప్రదానంగా ఇంటర్మీడియట్ విద్య సంస్థలు అపార్ రిజిస్ట్రేషన్ పై ప్రత్యేక దృష్టి సారించాలని నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. మంగళవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో ఆర్.ఐ.ఓ. ఎంఈఓలు, గుంటూరు నగరంలోని ప్రైవేట్ ఇంటర్మీడియట్ విద్యా సంస్థల ప్రతినిధులతో అపార్ రిజిస్ట్రేషన్ పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు 1 నుండి 12వ తరగతి వరకు ప్రతి విద్యార్ధి అపార్ నమోదు తప్పనిసరి అని అన్నారు. ప్రతి విద్యార్ధి యుడైస్, ఆధార్ నంబర్ల ద్వారా అపార్ రిజిస్టేషన్ చేయడం జరుగుతుందని, ఇందులో గుంటూరు నగరంలో 1 నుండి 5వ తరగతి వరకు విద్యా సంస్థల్లో విధ్యార్దుల వివరాలు అపార్ లో షుమారు 70 శాతం నమోదు చేశారన్నారు. కాని ఇంటర్మీడియట్ విద్యా సంస్థల్లో కేవలం 29 శాతం మాత్రమె పూర్తి చేశారన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అపార్ రిజిస్ట్రేషన్ వేగవంతం చేయడానికి ఆయా విద్యా సంస్థలు ప్రత్యేకంగా సిబ్బంది ఏర్పాటు చేసుకోవాలన్నారు. అపార్ నమోదులో ఏ సమస్య ఎదురైనా ఆయా డిపార్ట్మెంట్ అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఆర్ఐఓ అపార్ నమోదు పై రోజు వారి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.సమావేశంలో డిప్యూటీ కమిషనర్ డి.శ్రీనివాసరావు, ఆర్ఐఓ జుబేర్, ఎంఈఓలు అబ్దుల్ ఖుద్దూస్, రమణయ్య, జ్యోతి కిరణ్, నాగేంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ పి డి యాప్ నందు సర్వే - కలక్టర్ మురళి



**బాపట్ల నవంబర్ 12 (ఆంధ్రపత్రిక) :** నవంబర్ 14వ తేదీ నుండి వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఎన్ పి డి యాప్ నందు సర్వే నిర్వహించాలని జిల్లా కల్కక్టర్ మురళి పేర్కొన్నారు .మంగళవారం ఆయన నిర్వహించిన సమావేశంలో జిల్లాలోని అధికారులతో మాట్లాడుతూ ప్రతి కుటుంబంలోని 18 సంవత్సరములు దాటిన అందరికీ ఎన్ సి డి ప్రోగ్రాం క్రింద గతంలో నిర్వహించిన డయాబెటిస్, హైపర్ టెన్షన్ సర్వే తో పాటుగా క్రొత్తగా కామన్ క్యాన్సర్లు అయిన నోటి క్యాన్సరు, రొమ్ము క్యాన్సరు, సర్వైకల్ క్యాన్సరు పై 3.0 ఎన్ పి డి యాప్ నందు సర్వే చేయుటకు పోస్టర్ ఆవిష్కరణ ఈరోజు బాపట్ల జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్ ,వెంకట్ మురళి చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీ ప్రఖర్ జైన్ గారు, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్. విజయమ్మ గారు, జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త డాక్టర్. శేషు కుమార్ గారు .జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ టి. వెంకటేశ్వర్లు గారు మరియు జిల్లా అధికారులు పాల్గొన్నారు..

## అధిక కూలీలతో ప్రయాణిస్తున్న వాహనాలను గుర్తించరా ?



**రాజుపాలెం, నవంబర్ 12 (ఆంధ్రపత్రిక):** మండలంలోని పలు గ్రామాలకు వెళ్లే వ్యవసాయ కూలీలు పరిమితికి మించి అధిక కూలీలతో ప్రయాణిస్తున్న వాహనాలను అధికారులు గుర్తించరా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. రాజుపాలెం గ్రామం నుండి బ్రాహ్మణపల్లి, ఎగువ గ్రామానికి వెళ్లే కూలీలు ట్రాక్టర్,ఆటోలు, టాటా ఏసీలు పలు వాహనాల్లో ప్రమాదం అంచున నిత్యం ప్రయాణిస్తూ ఉన్నారు. రాజుపాలెం రైల్వే గేటు నెంబర్ 52 వద్ద పంట కాలువ మలుపు వద్ద అనేక ప్రమాదాలు చోటు చేసుకున్న ఘటనలు ఎన్నో జరిగాయి. స్థానిక పోలీస్ స్టేషన్ రహదారి నుండి రోజు పదుల సంఖ్యలో వాహనాలు వెళుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడంలేదని ప్రజలు తెలుపుతున్నారు. ఇప్పటికైనా కూలీలు ప్రమాదాల బారిన పడకుండా అధికారులు వాహనాలు తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాలని ప్రజల కోరుతున్నారు.

## దొంగతనం కేసులో ముద్దాయిల అరెస్టు



**తెనాలి నవంబర్ 12 (ఆంధ్రపత్రిక):**చెత్త ఏరుకునేటట్లుగా నటిస్తూ తాళం వేసి ఉన్న ఇంటిని గమనించి దొంగతనాలు చేస్తున్న దొంగలను అదుపులోకి తీసుకున్నట్టు తెనాలి ఒకటో పట్టణ సీఐ వి మల్లికార్జున రావు తెలిపారు. మంగళవారం ఆయన కేసు వివరాలను విలేకరులకు వివరిస్తూ ఈనెల 7వ తేదీన మధ్యాహ్నం సుమారు 12 గంటల సమయంలో పట్టణంలోని రామలింగేశ్వరపేట తోట వారి వీధి ఒకటిలో ఒక ఇంటికి తాళం వేసి ఉండటాన్ని గమనించి బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలం గుల్లపల్లి బోర్లమ్మ డొంక కు చెందిన శీలం రోశమ్మ, శీలం మహంకాలమ్మలు సదరు ఇంటి ప్రహరీ గోడ దూకి ఆవరణలోకి వెళ్లి ఇంటి ముందు తలుపుకు ఉన్న తాళమును రాడ్డుతో పగలగొట్టి ఇంటిలోకి వెళ్లి హాలులో ఉన్న ఇనుప ట్రంకు పెట్టె తాళం పగలగొట్టి అందులో ఉన్న వెండి వస్తువులు తీసుకొని వెంటనే బెడ్ రూమ్ లో అలమరలో మిగిలిన వస్తువుల కోసం వెతక సాగారు. అక్కడ ఇనుప బీరువా తాళం దొరకగా దానితో బీరువా తెరిచి అందులో ఉన్న రెండు బంగారు చైన్లు దొంగిలించి ఎవరికి అనుమానం రాకుండా కాగితాలు ఏరుకునే సంచుల్లో వేసుకొని వెళ్లిపోయినట్లు ముద్దాయిలు స్వచ్ఛందంగా ఒప్పుకోవడం జరిగిందని ఆయన అన్నారు.జరిగిన దొంగతనంపై ఒకటవ టౌన్ పోలీస్ స్టేషన్లో బాధితులు విష్ణు భట్ల మల్లికార్జున శర్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయబడింది. గుంటూరు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు తెనాలి డిఎస్పి గారి సూచనలతో పట్టణ ఒకటవ టౌన్ సిఐ మల్లికార్జున రావు ఆధ్వర్యంలో ఎస్సై వై సుబ్బయ్య సిబ్బంది కేసులోని ముద్దాయిలను దొంగతనం జరిగిన నాలుగు రోజుల్లోనే గుర్తించి అరెస్టు చేయడంతో ఉన్నతాధికారులు వారిని అభినందించారు. ముద్దాయిలను కోర్టులో హాజరపరచగా వారికి రిమాండ్ విధించినట్లు తెలిపారు.

**వన్నాయపాలెం, పాపాయపాలెం గ్రామంలో**

## పొలం పిలుస్తుంది



**బెల్లంకొండ నవంబర్ 12 (ఆంధ్రపత్రిక) :** బెల్లంకొండ మండలం పాపాయ పాలెం మరియు వన్నాయపాలెం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడమైనది ఈ కార్యక్రమంలో వరి మరియు కంది పంట పొలాలను సందర్శించడమైనది. వరిలో పాము పొడ తెగులు ఆశించినట్లుగా గమనించి నివారణకు గాను వాలిడామైసిన్ 400 మి. లీ లేదా హెక్సాకోనజోల్ 400 మి. లీ లేదా ప్రోఫీకోనజోల్ 200 మి. లీ ఒక ఎకరాకు చొప్పున మొదలు భాగాలకు తడిసేలా పిచికారి చేయవలసిందిగా సూచించడం అయినది.వరి లో మొవ్వ పురుగు వలన తెల్లకంకులు మరియు ఆకు చుట్టు పురుగు ఆశించి పత్ర హరితం గోకి తినటం వలన ఆకులు తెల్లగా మారుచున్నవి ఈ రెండు పురుగుల నివారణకు కార్టాఫ్ హైడ్రోక్లోరైడ్ 400 గ్రాములు ఎకరాకు చొప్పున పిచికారి చేసుకోవాలని సూచించడమైనది. కంది పైరులో మారుక ఆకు చుట్టు పురుగు ఆశించి ఆకు చుట్టి పత్రహరితం గోకి తింటుంది నివారణ కు గాను వేప నూనె 1500 పి పి ఎం ఎకరాకు 600 మి లీ లేదా క్లోరంత్రానిలిప్రోలు 60 మి. లీ ఒక ఎకరాకు చొప్పున పిచికారి చేసుకోవాల్సిందిగా వ్యవసాయ అధికారి వారు సూచించడం అయినది. రబి పంటలు ఎంపిక చేసుకునేటపుడు నీటి వసతిని బట్టి పంటలు మినుములు, పెసర, నువ్వు లు మరియు స్థానికంగా అనుకూలత గల రకాలు ఎంపిక చేసుకోవాలని సూచించడం అయినది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి డి కృష్ణయ్య, గ్రామ ఉద్యాన సహాయకులు మాటూరి వంశీ, మణికంఠ ఆయాగ్రామ రైతు సోదరులు పాల్గొన్నారు.

## నేడు ఉపకార వేతనాలు పంపిణీ

**గుంటూరు నవంబర్ 12 (ఆంధ్రపత్రిక) :** ప్రతిస్పందన ఎడ్యుకేషనల్ - వెల్ఫేర్ సొసైటీ - చర్ల వారి 17 వ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం "కృష్ణదేవరాయ ఎయిడ్ ఫర్ పూర్ అండ్ అండర్ ప్రివిలేజ్డ్ - గుంటూరు" మరియు "ప్రతిస్పందన ఎడ్యుకేషనల్ -వెల్ఫేర్ సొసైటీ - చర్ల " వారి సంయుక్త ఆధ్వర్యంలో చదువులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 200 మంది షెడ్యూల్డ్ తెగలకు చెందిన విద్యార్థులకు ఏడు లక్షల రూపాయలు ఉపకార వేతనాలు గా పంపిణీ చేయనున్నారు. ఇందులో మూడు లక్షల ఇరవై ఐదు వేల రూపాయలు తులసి సీడ్స్ వారు కృష్ణదేవరాయ ఎయిడ్ ఫర్ పూర్ అండ్ అండర్ ప్రివిలెజ్డ్ ద్వారా షెడ్యూల్డ్ తెగల విద్యార్థులకు అందిస్తున్నారు. ఈ కార్యక్రమం ఉమ్మడి ఖమ్మం జిల్లా , చర్ల లోని రాహుల్ విజ్ఞాన్ విద్యాలయంలో లో ఉదయం 10 గంటలకు ప్రారంభమౌతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తులసి గ్రూప్ చైర్మన్ తులసి రామచంద్ర ప్రభు హాజరయ్యి వితరణ చేయనున్నారని తులసి గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ తులసి యోగీష్ తెలియజేసారు.

## భార్గవ్‌రెడ్డికి పోలీసులు షాక్..

(మొదటిపేజీ తరువాయి)

మీడియా చీఫ్ సజ్జల భార్గవ్ రెడ్డి, అర్జున్ రెడ్డి, మరి కొంతమందిపై లుక్ అవుట్ సర్క్యులర్ జారీ చేశారు. గత శుక్రవారం హైదరాబాద్ లోని మణికొండ వద్ద భార్గవ్ రెడ్డి కదలికలను పోలీసులు ట్రేస్ చేశారు. గురువారం ఎల్వోసీ జారీ చేశారు. భార్గవ్‌రెడ్డి పై ఇప్పటికే రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. ఈ నెల 8న పులివెందులలో వర్రా రవీందర్ రెడ్డితో పాటు సజ్జల భార్గవ రెడ్డి, అర్జున్ రెడ్డిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైన సంగతి తెలిసిందే. రాష్ట్రంలో భార్గవ్ పై పలు క్రిమినల్ కేసులు ఉన్న నేపథ్యంలో విదేశాలకు పారిపోయే అవకాశం ఉందనే అనుమానంతో పోలీసులు లుకౌట్ నోటీసులు జారీ చేశారు. వర్రా రవీందర్ రెడ్డి వాంగ్మూలంతో వీరిద్దరి కోసం ప్రత్యేక ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి.

## బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం

(మొదటిపేజీ తరువాయి)

ప్రభావంతో పశ్చిమ గోదావరి, వైఎస్సార్, ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నంద్యాల, కృష్ణ, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాలోని పలు ప్రాంతాల్లో వర్షాలు దంచికొడతాయని వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. అలాగే కర్నూలు, అనంతపురం, సత్యసాయి జిల్లాలోని పలు ప్రాంతాల్లో అల్పపీడనం కారణంగా తేలికపాటి వర్షాలు పడొచ్చని అంచనా వేశారు. వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేయడంతో అధికారులు అప్రమత్తం అయ్యారు. ఇప్పటికే నిండుకుండల్లా ఉన్న చెరువులు, నదులు, రిజర్వాయర్ల వద్ద అప్రమత్తంగా ఉండాలని, సముద్ర తీర ప్రాంతాల్లో మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని అధికారులు సూచించారు. వాతావరణ కేంద్ర హెచ్చరికల నేపథ్యంలో సహాయక బృందాలు.. ఎన్డీఆర్ఎఫ్ టీమ్ లను ప్రభుత్వం అప్రమత్తం చేసింది.

## నేడు ఝార్ఖండ్ ఎన్నికలు

(మొదటిపేజీ తరువాయి)

అంటే బుధవారం నవంబర్ 13న జార్ఖండ్‌లో అసెంబ్లీ ఎన్ని కల తొలదశ పోలింగ్ జరగనుంది. తొలి విడత ఎన్నికల ప్రచారం సోమవారం సాయంత్రం 6గంటలతో నిలిచిపోయింది. తొలి దశలో రాష్ట్రంలోని 43 స్థానాలకు పోలింగ్ జరగనుంది. 683 మంది అభ్యర్థుల భవితవ్యాన్ని 1.37 కోట్ల మంది ఓటర్లు నిర్ణయిస్తారు. 950 పోలింగ్ బూత్‌లలో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఓట్లు వేయనున్నారు. పోలింగ్ సిబ్బందిని హెలిడ్రాపింగ్ ద్వారా 194 పోలింగ్ కేంద్రాలకు తరలించారు. దీనితో పాటు, కర్ణాటకలోని 3 అసెంబ్లీ స్థానాలు, మధ్యప్రదేశ్‌లోని బుధ్ని, విజయ్‌పూర్ అసెంబ్లీ స్థానాలు, అస్సాంలోని 5 అసెంబ్లీ స్థానాలు, రాజస్థాన్‌లోని 7 అసెంబ్లీ స్థానాలు, కేరళలోని చెలక్కర అసెంబ్లీ స్థానం, వాయనాడ్ లోక్‌సభ స్థానాలకు కూడా ఎన్నికల ప్రచారం ముగిసింది. కేరళలోని వాయనాడ్ లోక్‌సభ, చెలక్కర అసెంబ్లీ స్థానాలకు ఇదేరోజు ఉప ఎన్నికలు జరగనున్నాయి. దీంతో ఎన్నికల ప్రచారానికి తెరపడింది. రెండు చోట్లా నవంబర్ 13న పోలింగ్ జరగనుంది. కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ వాయనాడ్ స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. ఆమె ముందు ఎల్‌డీఎఫ్ సత్యన్ మొకేరిని అభ్యర్థిగా నిలబెట్టారు. నవ్య హరిదాస్‌ను బీజేపీ అభ్యర్థిగా బరిలోకి దిగారు. వాయనాడ్‌లో ఎన్నికల ప్రచారం చివరి రోజున ప్రియాంక గాంధీ సుడిగాలి పర్యటన నిర్వహించారు. 35 సంవత్సరాలుగా ప్రచారం చేస్తున్నానని, అయితే ఇది తన జీవితంలో అత్యంత సంతోషకరమైన ప్రచారమని ప్రియాంక అన్నారు. వయనాడ్‌లో ఎక్కడికి వెళ్లినా, తనకు అపారమైన ప్రేమ లభించిందని, ప్రచారమంతా ప్రజల ప్రేమ తనలో శక్తిని నింపిందన్నారు. కేరళవాసుల గొంతుకగా పార్లమెంటులో ప్రాతినిధ్యం వహించడం గొప్ప గౌరవంగా భావిస్తున్నానని ప్రియాంక అన్నారు. కలిసిన ప్రతి వ్యక్తి తనకు స్ఫూర్తినిచ్చారని, వాయనాడ్‌లో భారతదేశ సౌందర్యాన్ని చూశానన్నారు. మా అన్నయ్యను విడిచిపెట్టడం బాధగా ఉన్నప్పటికీ, అంకితభావంతో వాయనాడ్ ప్రజల కోసం పోరాడటానికి ఇక్కడకు వచ్చినందుకు సంతోషంగా ఉందన్నారు ప్రియాంక.

## జగన్ అక్రమాస్తుల కేసు..

**అమరావతి,నవంబరు 12 (ఆంధ్రపత్రిక):** వైసీపీ అధ్యక్షుడు , మాజీ సీఎం వైఎస్ జగన్ అక్రమా స్తుల కేసులో సుప్రీంకోర్టులో కీలక పరిణామం చోటు చేసుకుంది. అక్రమాస్తుల కేసులో జగన్ బెయిల్ రద్దు చేయాలని, కేసు విచారణను హైద రాబాద్ నుంచి మరో రాష్ట్రానికి మార్చాలని కోరుతూ మాజీ ఎంపీ, ప్రస్తుత ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు సుప్రీంకోర్టులో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్‌కుమార్ ధర్మాసనం విచారణ జరిపింది. విచారణ ప్రారంభం కాగానే పిటిషన్ ఏపీకి చెందిందని జగన్ తరుపు న్యాయవాది బెంచ్‌కు చెప్పారు. మారిన పరిస్థితుల్లో కౌంటర్ దాఖలుకు కొంత సమయం కావాలని సీబీఐ తరుపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోరారు. అయితే స్పందించిన జస్టిస్ సంజయ్‌కుమార్ 'నాట్ బీఫోర్ మీ' అనడంతో పిటిషన్లు మరో ధర్మాసనానికి బదిలీ చేశారు. ఈ సందర్భంగా కేసును జస్టిస్ అభయ్ ఎస్ ఓకా నేతృత్వం వహించే ధర్మాసనం ముందుకు పంపాలని ఆదేశాలు జారీ చేస్తూ డిసెంబర్ 2న విచారణకు పంపాలని రిజిస్ట్రీకి ఆదేశించారు.

## మహారాష్ట్ర ఎన్నికల ప్రచారం

(మొదటిపేజీ తరువాయి)

బోతున్నారు. ఈ నెల 16, 17 తేదీల్లో పవన్ కల్యాణ్ మహారాష్ట్రలో వివిధ ప్రాంతాల్లో బీజేపీ కోసం ప్రచారం చేయనున్నారు.తెలుగు వారు ఎక్కువగా నివసించే ప్రాంతాల్లో పవన్ కల్యాణ్‌తో ప్రచారం చేయించనుంది. రెండు రోజుల పాటు ప్రచారం చేసేందుకు పవన్ కల్యాణ్ సంసిద్ధత వ్యక్తం చేసినట్లు సమాచారం. ఇందుకోసం బీజేపీ సీనియర్ నేతలు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తోంది.ఏపీలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమిగా ఎన్నికల్లో పోటీ చేసి గెలిచిన సంగతి తెలిసిందే. ఎన్డీయే కూటమిలో భాగమైన జనసేన.. ప్రస్తుతం మహారాష్ట్ర ఎన్నికల్లో బీజేపీకి మద్దతిస్తూ ప్రచారం చేయనుంది.పవన్‌తో పాటు మహారాష్ట్రకు జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ వెళ్లనున్నారు. ఆయనతో కలిసి ప్రచారంలో పాల్గొననున్నారు నాదెండ్ల. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి సమయం తక్కువగా ఉండడంతో పార్టీలన్నీ ప్రచార సభలతో హోరెత్తిస్తున్నాయి.ఇప్పటికే మ్యానిఫెస్టోలు విడుదల చేశాయి. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు ఈ నెల 20న జరగనున్న విషయం తెలిసిందే. ఈ ఎన్నికల ఫలితాలను ఈ నెల 23న ప్రకటిస్తారు.

## అసెంబ్లీకి వెళ్లకపోతే రాజీనామా చేయండి

(మొదటిపేజీ తరువాయి)

ఆరోపించారు. వైకాపా హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలను గమనించి ప్రజలు 11 సీట్లే ఇచ్చారన్నారు. విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు."జగన్‌ను ఎమ్మెల్యేగా ప్రజలు గెలిపించారు. ఎన్నికల్లో గెలిపించిన వారి తరఫున పోరాడాల్సిన బాధ్యత లేదా? ఎన్నికల్లో 11 సీట్లైనా ఇచ్చారు. ఆ కృతజ్ఞతైనా ఉండాలి కదా! మైక్ ఇవ్వరు.. మాట్లాడనివ్వరు అంటూ అసెంబ్లీకి వెళ్లకపోవడం విడ్డూరంగా ఉంది. జగన్ అహంకారం, అజ్ఞానం బయటపడుతోంది. అసెంబ్లీకి వెళ్లే ధైర్యం, సామర్థ్యం లేవా?దీనికి ఆయన సమాధానం చెప్పాలి. వైకాపా ఎమ్మెల్యేలనూ ఇవే ప్రశ్నలు అడుతున్నాం. సభకు వెళ్లకపోవడమంటే ప్రజలకు వెన్నుపోటు పొడవడం కాదా? బడ్జెట్ ప్రవేశపెడితే వైకాపా సభ్యులు కనీసం హాజరుకాలేదు. అసెంబ్లీకి వెళ్లకపోతే రాజీనామా చేయాలి. అప్పుడు ఎన్నికలకు వెళితే ప్రజలే బుద్ధి చెబుతారు"అని షర్మిల అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో స్పష్టత లేదని షర్మిల అన్నారు. సూపర్ సిక్స్ పథకాల అమలుకు దాదాపు రూ.1.20లక్షల కోట్లు కావాలనే అంచనా ఉండగా.. కనీసం పావు వంతు కూడా కేటాయింపులు చేయలేదని ఆరోపించారు. ఇది ప్రజా వంచన బడ్జెట్‌గా కాంగ్రెస్ పార్టీ భావిస్తోందన్నారు.

## బడ్జెట్‌పై నిర్మలమ్మ కసరత్తులు..

(మొదటిపేజీ తరువాయి)

సమావేశం ఉండనుందని సంబంధిత అధికారులు వెల్లడించారు. రాజస్థాన్‌లో ఈ సంప్రదింపులు జరగనున్నాయి.మరోవైపు ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టే కేంద్ర బడ్జెట్‌కు సంబంధించి రాష్ట్రాలు తమ సూచనలు తెలియజేసేందుకు రెండురోజుల పాటు ఆర్థిక మంత్రులతో సీతారామన్ భేటీ కానున్నారు. ఆ సమయంలోనే జీఎస్టీ కౌన్సిల్ సమావేశం కూడా ఉంటుందని అధికారులు వెల్లడించారు. ఈసారి జరగబోయేది 55వ జీఎస్టీ మండలి సమావేశం. ఇదిలాఉంటే.. జీవిత, ఆరోగ్య బీమా ప్రీమియంలపై జీఎస్టీని రద్దు చేయాలన్న డిమాండ్లు వెల్లువెత్తుతున్నవేళ సెప్టెంబర్‌లో జరిగిన జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలోనే నిర్ణయం వెలువడుతుందని అందరూ ఆశించారు. కానీ, దీనిపై సుదీర్ఘంగా చర్చించిన మండలి.. మంత్రుల బృందానికి ఆ బాధ్యతను అప్పగించింది.కాగా, గత నెలలో, ఆరోగ్య మరియు జీవిత బీమా జీఎస్టీపై మంత్రుల బృందం టర్మ్ జీవిత బీమా పాలసీలకు చెల్లించే బీమా ప్రీమియంలను మరియు జీఎస్టీ నుండి సీనియర్ సిటిజన్‌ల ఆరోగ్య బీమాను మినహాయించడంపై విస్తృతంగా అంగీకరించింది. అలాగే, రూ. 5 లక్షల వరకు కవరేజీతో ఆరోగ్య బీమా కోసం సీనియర్ సిటిజన్లు కాకుండా ఇతర వ్యక్తులు చెల్లించే ప్రీమియంలపై జీఎస్‌టీని మినహాయించాలని ప్రతిపాదించారు. అయితే, రూ. 5 లక్షల కంటే ఎక్కువ ఆరోగ్య బీమా కవరేజీ ఉన్న పాలసీలకు చెల్లించే ప్రీమియంలపై 18 శాతం జీఎస్టీ కొనసాగుతుంది.

## ప్రియాంకపై ఈసికి ఫిర్యాదు

(మొదటిపేజీ తరువాయి)

ఫిర్యాదులో తెలిపింది.వయనాడ్ లోక్‌సభ నియోజకవర్గం ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా నవంబర్ 10న లేడీ ఆఫ్ లూర్దేస్ చర్చి అని కూడా పిలిచే పల్లిక్కన్ను చర్చిలో ప్రియాంక ప్రార్థనలు నిర్వహిస్తున్న వీడియోలు, ఫొటోలను ఇసికి సమర్పించారు. ఆమెతో పాటు ఎమ్మెల్యే, కెపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ టి.సిద్ధిఖీ, వయనాడ్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎన్.డి. అప్పచన్‌లు ఉన్నారు.

# ఎమ్మెల్యేలకు అవగాహన అవసరం

(మొదటిపేజీ తరువాయి)



ఎమ్మెల్యేలకు అవగాహన సదస్సు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాజర య్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలతో సీఎం మాట్లాడుతూ.. రానురాను ఎమ్మెల్యేలకు సబ్జెక్టు నేర్చుకోవాలనే ఆసక్తి తగ్గుతోందని.. ఇది మంచిది కాదని... నిరంతరం నేర్చుకో వాలి... తెలుసుకోవాలని సూచించారు. 'ఇప్పుడు ఎవరు ఏ సబ్జెక్టు మాట్లాడుతున్నారో నేను కూడా నోట్ చేసుకుంటున్నా. కేంద్ర బడ్జెట్‌లో కూడా ఏ విధమైన నిధుల కేటాయింపులు ఉన్నాయో స్టడీ చేసుకుంటే ఎమ్మెల్యేలకు ఉపయోగ పడుతుంది. పని చేయాలన్న ఆసక్తి మీలో ఉంటే ఏదైనా సాధ్యమవుతుందన్నారు. సమస్యలపై మాట్లాడకుండా బూతులు తిడితే ప్రజలు ఎట్టిపరిస్థితుల్లో స్వాగతించరని.. గతంలో అదే జరిగిందన్నారు. శాఖల్లో ఏం జరుగుతుందో ఎమ్మెల్యేలకు అవగాహన లేకపోతే నియోజకవర్గానికి ఏం అవసరమో తెలియ ందన్నారు. బడ్జెట్ సమావేశాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని చెప్పుకొచ్చారు. బడ్జెట్ సమావేశాలపై ఎమ్మెల్యేలకు అవగాహన ఉండాలని.... వచ్చే మంచి ఆలోచనలు సభలో పంచుకోవాలని సూచించారు. ప్రభుత్వం తెచ్చే బిల్లులు, పాలసీలపై ప్రతి ఎమ్మెల్యే అధ్యయనం చేయాలన్నారు. పబ్లిక్ గవర్నెన్స్‌లో ఎమ్మెల్యేలనూ భాగస్వామలను చేస్తామన్నారు. ప్రజలు ఎన్నో ఆశలు, నమ్మకం పెట్టుకున్నందున సమస్యలపై సభలో చర్చించాలని తెలిపారు. అర్థవంతమైన చర్చలకు సభ వేదిక కావాలన్నారు. వరుసగా విజయం సాధించడం అనేది మన పనితనం, పార్టీ నిర్మాణాన్ని బట్టి ఉంటుందన్నారు. టీడీపీ నుంచి 61 మంది, జనసేన నుంచి 15 మంది, బీజేపీ నుంచి నలుగురు, వైసీపీ నుంచి నలుగురు ఎమ్మెల్యేలు కొత్తగా ఎన్నికయ్యారని తెలిపారు. ఒకప్పుడు అసెంబ్లీ ప్రొసీడింగ్స్ ఆల్ ఇండియా రేడియో, దూరదర్శన్‌లో వచ్చేవని.. కానీ ఇప్పుడు లైవ్, సోషల్ మీడియాలో కూడా ప్రసారం అయ్యే దాకా టెక్నాలజీ వచ్చిందన్నారు. ఎమ్మెల్యేలుగా గెలిచిన వాళ్ళకు సభలో పబ్లిక్ పాలసీలు రూపొందిస్తామని.. ఈ పాలసీలు ప్రజా జీవితంలో మార్పులు తెస్తాయని చంద్రబాబు అన్నారు. గతంలో కొందరు ఎమ్మెల్యేలను విదేశాలకు పంపి ఆయా దేశాలు సాధించే ఫాస్ట్ గ్రోత్ రేట్ గురించి స్టడీ చేయించామని గుర్తుచేశారు. మనం తెచ్చే పాలసీలే రాష్ట్రంలోని సమస్యలకు శాశ్వత పరిష్కారాలను చూపిస్తాయన్నారు. గతంలో ఒక సబ్జెక్టుపై ఎంత సమయమైనా చర్చించేవాళ్లమన్నారు. విజన్-2047పై అందరి అభిప్రాయాలు తెలియజేయలని తెలిపారు. మంచి చర్చ, సమస్యల పరిష్కారానికి శాసనసభ, శాసన మండలి ఇకపై వేదికగా నిలవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఎమ్మెల్యేలు నిరంతరం నేర్చుకోవాలని, తెలు సుకోవాలని సూచించారు. విజన్ 2047పై అందరి అభిప్రాయాలు తెలియజేయాలని కోరారు. పనిచేయాలనే ఆసక్తి ఉంటేనే ఏదైనా సాధ్యమవుతుందని తెలిపారు.ప్రజలకు ఏం అవసరం.. మనం ఏం చేశామనేది చెప్పడానికి అసెంబ్లీ ఒక వేదిక అని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. అసెంబ్లీలో తమ ప్రతినిధి మాట్లాడుతున్నారని ప్రజలు గమనిస్తూనే ఉంటారని తెలిపారు. అలాంటప్పుడు బూతులు మాట్లాడితే ప్రజలు స్వాగతించరని చెప్పారు. ఈ కార్యక్రమానికి స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అధ్యక్షత వహించారు.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబయి,నవంబరు 12 :** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మరోసారి భారీ నష్టాల్లో ముగి శాయి. బ్యాంకింగ్, ఫైనాన్షియల్ స్టాక్స్‌లో అమ్మకాల ఒత్తిడితో సూచీలు భారీగా పతనమ య్యాయి. సెన్సెక్స్ 800 పాయింట్ల మేర నష్టపోగా.. నిఫ్టీ మళ్లీ 24వేల దిగువకు చేరింది. ఆసియా మార్కెట్లయిన సియోల్, టోక్యో, షాంఘై, హాంకాంగ్ మార్కెట్లు నేడు నష్టాల్లో ముగిశాయి. దీని ప్రభావం మన మార్కెట్లపైనా పడింది. గత కొన్ని రోజులుగా మన ఈక్విటీ మార్కెట్ల నుంచి విదేశీ మదుపర్ల విక్రయాలు కొనసాగుతున్నాయి. సోమవారం రూ.2306 కోట్ల విలువైన షేర్లను విక్రయించడం గమనార్హం. ట్రంప్ విజయం తర్వాత డాలర్ బలపడుతుండడంతో ఇతర కరెన్సీలు బలహీన పడుతున్నాయి. ఈ క్రమంలోనే డాలరుతో రూపాయి మారకం విలువ జీవనకాల కనిష్ఠమైన 84.40 స్థాయికి చేరింది.నిరాశజనక త్రైమాసిక ఫలితాలు, విదేశీ మదుపర్ల అమ్మకాలు కొనసాగుతుండడం సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. ఉదయం లాభాల్లో ట్రేడయినప్పటికీ.. గరిష్ఠాల వద్ద ఇన్వెస్టర్లు అమ్మకాలకు దిగడంతో సూచీలు భారీగా కుంగాయి. సాయంత్రం ద్రవ్యోల్బణ గణాంకాలు వెలువడనున్న వేళ మదుపర్లు అప్రమత్తత పాటించారు. మదుపర్ల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీ మొత్తం విలువ దాదాపు రూ.6 లక్షల కోట్లు ఆవిరై రూ.436 లక్షల కోట్లకు చేరింది. సెన్సెక్స్ ఉదయం 79,644.95 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఉదయమంతా లాభాల్లో కొనసాగిన సూచీ.. తర్వాత నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడేలో 78,547.84 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 820.97 పాయింట్ల నష్టంతో 78,675.18 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 257 పాయింట్ల నష్టంతో 23,883.45 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ జీవనకాల కనిష్ఠమైన 84.40కు చేరింది. సెన్సెక్స్ 30 సూచీలో ఎన్టీపీసీ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఏషియన్ పెయింట్స్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, టాటా మోటార్స్ సేర్లు ప్రధానంగా నష్టపోయాయి. సన్‌ఫార్మా, ఐసీఐసీఐ బ్యాంక్, ఇన్ఫోసిస్, టీసీఎస్, రిలయన్స్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 72.29 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 2599 డాలర్ల స్థాయిలో కొనసాగుతోంది.

## బిఆర్ఎస్ కుట్రలను సహించేది లేదు

### కలెక్టర్‌పై భౌతిక దాడి దుర్మార్గపు చర్య

### అభివృద్ధిని అడ్డుకోవడమే బిఆర్ఎస్ లక్ష్యం

### అధికారం పోవడంతో ఉన్మాద చర్యలకు ప్రేరేపణ

**హైదరాబాద్,నవంబరు 12 (ఆంధ్రపత్రిక):** లగచర్ల ఘటన వెనక ఎవరున్నా వదిలి పెట్టే ప్రసక్తే లేదని ఐటిశాఖ మంత్రి శ్రీధర్ బాబు హెచ్చరించారు. దీనివెనక బిఆర్ఎస్ నేతల హస్తం ఉందని తెలుస్తోందని, ఎవరున్నా.. ఎంతటి వారున్నా వదిలేది లేదని మంత్రి స్పష్ట చేశారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. సీఎల్పీ కార్యాల యంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అధికారం పోయిందనే ఆక్రోషంతో బీఆర్ఎస్ కుట్రలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఏ కార్యక్రమం చేపట్టినా అడ్డుకోవడం బీఆర్ఎస్ కు అలవాటుగా మారిందని విమర్శిం చారు. అభివృద్ధి అవరోధకులుగా బీఆర్ఎస్ నేతలు తయారయ్యారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఏ రోజు ఈ విధంగా వ్యవహరించలేదని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రగతికి పరిశ్రమలు ఎంతో ముఖ్యమని.. ఇందులో భాగంగానే ప్రభుత్వం పరిశ్రమలను ఏర్పాటు చేస్తుంటే బీఆర్ఎస్ అడ్డుపడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పథకం ప్రకారమే కొందరు రైతులను రెచ్చగొట్టి కలెక్టర్‌పై భౌతిక దాడికి పాల్పడేలా చేశారని కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ విధానాలను అడ్డుకునే ప్రయత్నం చేస్తే ఉపేక్షించమని తేల్చి చెప్పారు. కలెక్టర్‌పై దాడి ఘటనపై కచ్చితంగా సమగ్ర విచారణ చేస్తామని చెప్పారు. కలెక్టర్‌పై దాడి ఘటనలో కుట్రదారులెవరు.. తప్పుదోవ పట్టించి కలెక్టర్‌ను గ్రామంలోకి తీసుకెళ్లింది ఎవరనే దానిపై సమగ్ర విచారణ జరిపిస్తామని స్పష్టం చేశారు. అభివృద్ధిని అడ్డుకోవాలని ఎవరూ ప్రయత్నించినా చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులు, ప్రజలకు ఏమైనా అభ్యంతరం ఉంటే ప్రజాస్వామ్య పద్ధతిలో చెప్పొచ్చని.. ఇలా అధికారులపై భౌతికి దాడులకు పాల్పడటం సరికాదని హితవు పలికారు. సమస్యలపై ప్రజాస్వామిక పద్ధతిలో ముందుకెళ్తున్నామన్నారు. రైతులను సభాస్థలికి రాకుండా కొందరు అడ్డగించారని.. దీంతో రైతుల వద్దకే వెళ్లి సమస్యలు తెలుసుకుందామని కలెక్టర్ వెళ్లాడని.. ఈ క్రమంలోనే పథకం ప్రకారం అధికారులపై దాడి చేశారని చెప్పారు. అప్రజాస్వామికంగా దాడులు చేస్తే సహించమని గట్టిగా వార్నింగ్ ఇచ్చారు.

## కాలుష్య కోరల్లో చిక్కుకున్న ఢిల్లీ

### అధ్వాన స్థితికి చేరుకున్న గాలిలో నాణ్యత



**న్యూఢిల్లీ, నవంబర్ 12 :** దేశ రాజధాని ఢిల్లీ కాలుష్య కోరల్లో చిక్కుకుంది. గత కొన్ని రోజులుగా ఇక్కడ వాయు కాలుష్యం తీవ్రస్థాయిలో ఉంది. గాలి నాణ్యత సూచీ అధ్వాన స్థితిలో నమోదవుతోంది. మంగళవారం ఉదయం కూడా గాలి నాణ్యత అధ్వానంగా నమోదైంది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రకారం.. ఉదయం 8 గంటల సమయంలో ఢిల్లీలో గాలి నాణ్యత 355గా నమోదైంది. అశోక్ విహార్ వద్ద 367, ద్వారకా సెక్టార్ 8 వద్ద 390, డీటీయూ వద్ద 366, జహంగిరిపురిలో 417, లోధి రోడ్డులో 313, ముండ్కాలో 404, నజఫ్‌గఢ్‌లో 355, నరేలాలో 356, ఆనంద్ విహార్‌లో 403, ప్రతాప్‌గంజ్‌లో 371, పూసాలో 320, ఆర్‌కే పురంలో 365, రోహిణిలో 415, షాదీపూర్‌లో 359, వివేక్ విహార్‌లో ఏక్యూఐ లెవల్స్ 385గా నమోదయ్యాయి. రోజురోజుకూ గాలి నాణ్యత క్షీణిస్తుండటంతో రాజధాని వాసులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. శ్వాస తీసుకోవడం వంటి అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో రాజధానిలో కాలుష్య స్థాయిలు ప్రమాదకరంగా మారుతుండ టంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితికి దీర్ఘకాలిక పరిష్కారాన్ని చూపా లని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. 'గత 25 ఏళ్లుగా ఢిల్లీలోనే ఉంటున్నాను. ఇటీవలే కాలంలో రాజధానిలో కాలుష్యం తీవ్రమవుతోంది. ప్రభుత్వం క్రాకర్స్‌పై మాత్రమే ప్రధానంగా దృష్టి పెడుతోంది. అయితే, దీనికి ప్రధాన కారణం సమీప రాష్ట్రాల్లో పంట వ్యర్థాలను తగలపెట్టడమే' అని కర్తవ్య పథ్ వద్ద వరుణ్ అనే వ్యక్తి అన్నారు. మరో ఢిల్లీ నివాసి అంకిత్ సచ్‌దేవా మాట్లాడుతూ.. రాజధానిలో సౌకర్యాల కోసం ప్రభుత్వానికి పన్నులు కడుతున్నామన్నారు. అయినప్పటికీ ఈ పరిస్థితి ఉందన్నారు. నగరంలో కాలుష్య నివారణకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గాలి నాణ్యత సున్నా నుంచి 50 మధ్య ఉంటే బాగా ఉన్నట్టు అర్థం. 51 నుంచి 100 వరకు ఉంటే సంతృప్తికరమైనదని, 101 నుంచి 200 వరకు ఉంటే మితమైన నాణ్యత, 201 నుంచి 300 ఉంటే తక్కువ నాణ్యత అని, 301 నుంచి 400 వరకు ఉంటే చాలా పేలవమైనదని, 401 నుంచి 500 ఉంటే ప్రమాదకరస్థాయిగా పరిగణిస్తారు. అయితే, గత కొంతకాలంగా ఢిల్లీలో గాలి నాణ్యత ప్రమాదకరంగా మారుతోన్న విషయం తెలిసిందే. పొరుగు రాష్ట్రాల్లో పంట వ్యర్థాలను తగలపెట్టడానికి తోడు.. మంచు రాజధానిని కమ్మేయడంతో ఈ పరిస్థితి తలెత్తుతోంది. కాలుష్య నియంత్రణకు పాలకులు ఎన్ని చర్యలు చేపట్టినా ఫలితం ఉండటం లేదు. రోజురోజుకూ గాలి నాణ్యత క్షీణిస్తోంది. ఈ కారణంగా నగర వాసులు తీవ్ర అనారోగ్య సమసల్యకు గురికావాల్సి వస్తోంది.

## కులగణనపై మోదీ సంచలన వ్యాఖ్యలు

(మొదటిపేజీ తరువాయి)

సిద్ధమైందని మండిపడ్డారు.కులగణన పేరుతో కొత్త కుట్రకు తెరలేపారని అన్నారు. బీసీలు ఐక్యంగా ఉంటేనే సేఫ్గా ఉంటారని సూచించారు. కాగా, మహారాష్ట్రలో అధికారంలోకి వచ్చిన వెంటనే కులగణన చేస్తామని కాంగ్రెస్ కూటమి ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విషయం తెలిసిందే. దీనినే అస్త్రంగా చేసుకొని ఎంవీఏ కూటమి నేతలంతా విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు.ప్రస్తుతం ఉన్న 50 శాతం రిజర్వేషన్లను మరింత పెంచుతామని చెబుతున్నారు. కులగణన అంటే సమాజాన్ని విభజించడం కాదని.. వివిధ వర్గాల వారు మరింత ప్రయోజనం పొందేందుకు ఇది ఉపయోగపడుతుందని కూటమి నేతలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా.. ఈ మేనిఫెస్టోపై ప్రధాని మోదీ స్పందించి కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ కుట్రను బీసీలు గమనించాలని పిలుపునిచ్చారు.

## ఆహార ధరల పెరుగుదల..

(మొదటిపేజీ తరువాయి)

శాతంగా ఉండగా.. గతేడాది అక్టోబర్‌లో 4.87 శాతంగా ఉంది. రిటైల్ ద్రవ్యోల్బణం పెరుగుదలలో ఆహార పదార్థాల ధరల పెరుగుదల కారణమైంది. ఈ మేరకు కేంద్ర గణాంక కార్యాలయం మంగళవారం అధికారిక డేటాను వెలువరించింది.ఎన్ఎస్ఓ డేటా ప్రకారం.. అక్టోబర్‌లో ఆహార పదార్థాల ధరలు సెప్టెంబర్‌లో 9.24 శాతం నుంచి 10.87 శాతానికి పెరిగాయి. గతేడాది ఇదే సమ యంలో ఆహార పదార్థాల ధరల పెరుగుదల 6.61 శాతంగా ఉంది. ద్రవ్యోల్బణాన్ని 2-6 శాతం మధ్య ఉంచాలన్న లక్ష్యాన్ని కేంద్రం ఆర్‌బీఐకి అప్పగించింది. దీంతో కీలక వడ్డీ రేట్ల ను గరిష్ఠ స్థాయికి చేర్చింది. గత కొద్ది రోజులుగా స్థిరంగా కొనసాగిస్తోంది. ఈ క్రమంలోనే తగ్గినట్లే తగ్గిన రిటైల్ ద్రవ్యోల్బణం మరోసారి 6 శాతం ఎగువకు చేరడం ఆందోళన కలిగిస్తోంది.

## ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసులో ముగిసిన వాదనలు

(మొదటిపేజీ తరువాయి)

తీవ్ర ఉత్కంఠ నెలకొంది. గతేడాది నవంబర్ నెలలో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గుర్తుపై గెలిచిన ఎమ్మెల్యేలు దానం నాగేందర్, తెల్లం వెంకట్రావు, కడియం శ్రీహరి ఆ తర్వాత అధికార కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. దీంతో ఒక పార్టీ గుర్తుపై గెలిచి మరో పార్టీలోకి వెళ్లిన పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలు దానం నాగేందర్, తెల్లం వెంకట్రావు, కడియం శ్రీహరిలపై అనర్హత వేటు వేసేలా స్పీకర్‌కు ఆదేశాలు ఇవ్వాలని బీఆర్ఎస్ నేతలు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్లపై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హతపై షెడ్యూల్ ఖరారు చేయాలని అసెంబ్లీ కార్యదర్శికి హైకోర్టు సింగిల్ బెంచ్ ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు సింగిల్ బెంచ్ ఆదేశాలను అసెంబ్లీ కార్యదర్శి డివిజన్ బెంచ్‌లో సవాల్ చేశారు. స్పీకర్‌కు ఆదేశాలు జారీ చేసే అధికారం న్యాయస్థానాలకు లేదని ఆయన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ క్రమంలో అసెంబ్లీ స్పీకర్ దాఖలు చేసిన పిటిషన్‌పై సోమవారం (నవంబర్ 12) ఇరు వర్గాల వాదనలు విన్న ధర్మాసనం.. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై తీర్పును రిజర్వ్ చేసింది.

# అత్యంత వైభవంగా పాండురంగ మహోత్సవాలు





- ఈ నెల 11 నుండి 15 వరకు రంగరంగ వైభవంగా ఉత్సవాలు
- నేడు జరిగే రథోత్సవాన్ని విజయవంతం చేయాలి.
- స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి కొల్లు రవీంద్ర

**మచిలీపట్నం, నవంబర్ 12 (ఆంధ్రపత్రిక):**నగరంలో వేంచేసి ఉన్న పాండురంగ విఠల్ స్వామి వారి బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. ఈ మేరకు పాండురంగ మహోత్సవాల సందర్భంగా స్వామి వారికి సతీసమేతంగా పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ చిలకలపూడి లో వేంచేసి ఉన్న స్వామి వారి ఉత్సవాలను అత్యంత వైభవోపేతంగా నిర్వహించాలని సం కల్పించామని, భక్తులంతా తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ ఆలయానికి దేశ విదేశాల నుండి భక్తులు తరలిరావడం సంతోషంగా ఉందన్నారు. 1929లో భక్త నరసింహం ఈ ఆల యాన్ని పూర్తి చేశారని,తదనంతర సమయంలో విగ్రహ ప్రతిష్ట చేసి నిత్య కైంకర్యాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి ఏడాది కార్తీక మాసం శుద్ధ ఏకాదశి నాడు సముద్ర స్నానాలు, రథోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. కార్తీక పౌర్ణమి వరకు ఈ ఉత్సవాల వైభవోపే తంగా నిర్వహిస్తామన్నారు. స్వామివారి ఉత్స వాల కోసం అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. లైటిం గ్, శానిటేషన్, తాగునీరు, భక్తులకు మజ్జిగ తదితర అన్ని రకాల సదుపాయాలు ఏర్పాటు చేశామన్నారు. అదే సమయం లో ఉత్స వాలకు వచ్చే భక్తుల్లో చిన్న పిల్లలకు ట్యాగ్స్ కూడా ఏర్పాటు చేసి పిల్లల సంరక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. పౌర్ణమి నాడు మంగినపూడి బీచ్ వద్దకు స్నానాలకు వచ్చే భక్తులు ఇబ్బంది పడకుండా బీచ్‌లో కూడా పకడ్బందీ ఏర్పాట్లు చేశామని తెలిపారు. ప్రతి ఒక్క పౌరుడికీ స్వేచ్ఛాయుత వాతావరణంలో దర్శనం కల్పించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ, ఏపీఎస్‌ఆర్టీసీ చైర్మన్ కొన కళ్ళ నారా యణరావు, జనసేన నాయకులు బండి రామకృష్ణ, కూట మి నాయకులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## కార్తీక మాస పుణ్యస్నానాలు ఆచరించడానికి
# పౌర్ణమికి తరలివస్తున్న భక్తులు

**ఏర్పాట్లు దగ్గరుండి పర్యవేక్షిస్తున్న కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ**




**మంగినపూడి( బందరుమండలం) నవంబర్ 12 (ఆంధ్రపత్రిక):** కార్తీక పౌర్ణమి సందర్భంగా మంగిన పూడి బీచ్ వద్ద సముద్ర స్నానాలకు వచ్చే భక్తులకు ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా, రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశాల మేరకు ఏర్పాట్లు పర్యవేక్షణ చేస్తు న్నట్టు కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్య నారాయణ మీడియాకు తెలిపారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా వేలాదిగా భక్తులు సముద్ర స్నానాలకు తరలివస్తారని, భక్తులకు ఏ విధమైన అసౌకర్యం కలగ కుండా మంగినపూడి బీచ్ వద్ద ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నట్లుగా తెలిపారు. బీచ్ పరిసర ప్రాంతాల్లో రహ దారులు బాగు చేయించడం, రోడ్లకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించడం, బ్లీచింగ్ చల్లిం చడం, స్నానానంతరం బట్టలు మార్చుకొందుకు కావల సిన వసతి ఏర్పాటు చేయడం, భక్తులు ఏ విధ మైన ఇబ్బందులు ఎదు ర్కోకుండా చర్యలు తీసుకోవడం జరుగుతోందని తెలిపారు. తాము, తమ సిబ్బ ందితో రాబోయే కార్తీక పౌర్ణమి కి మంగినపూడి వద్ద అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి లంకే శేషగిరి కొక్కిలిగడ్డ జయకృష్ణ, లంకే హరి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సినీనటుడు పోసాని కృష్ణమురళిని
# అరెస్టుచేయాలి

**భవానీపురం పోలీస్‌స్టేషన్‌లో జనసేన బాడిత శంకర్ ఫిర్యాదు**



**విజయవాడ పశ్చిమ, నవంబర్ 12, (ఆంధ్రపత్రిక) :** డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్,ఆయన కుటుంబసభ్యులను అసభ్యంగా ఇష్టంవచ్చినట్లు దూషించిన సినీ నటుడు పోసాని కృష్ణమురళిని వెంటనే అరెస్టు చేయాలని భవానీపురం సిఐ ఉమామహేశ్వరరావుకు జనసేన పార్టీ ఆంధ్ర జోన్ కన్వీనర్ బాడిత శంకర్ జనసేన నాయకులతో కలసి మం గళవారం ఫిర్యాదుచేసారు. ఈ సందర్భంగా బాడిత శంకర్ మీడియాతో మాట్లాడుతు గత ప్రభుత్వ హయాంలో వైసిపి పంచన చేరిన సినీ నటుడు పోసాని కృష్ణ మురళి ఇష్టం వచ్చినట్లు మాట్లాడాడని, ఆనాడు తాము ఫిర్యాదుచేసినా జగన్ ప్రభుత్వం పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. ప్రస్తుత ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,ఆయన కుటుంబ సభ్యులను కూడా కించపరిచేలా మాట్లాడాడని,సోషల్ మీడియా వేదికగా ఆయన చేసిన వ్యాఖ్యలు సభ్య సమాజం సిగ్గుపడేలా ఉన్నా యని అన్నారు. దీనిపై అప్పట్లో పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించు కోలేదన్నారు. ఈ క్రమంలో పోసాని కృష్ణమురళి వ్యాఖ్యలను ఖండిస్తూ ఆయనపై భవానిపురం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని చెప్పారు. సోషల్ మీడియాలో పోసాని కృష్ణమురళి వ్యాఖ్యలు తీసివేయాలని పోలీ సులను కోరామని చెప్పారు. పవన్‌కల్యాణ్‌ను దూషిస్తూ పోసాని మాట్లా డిన రెండు వీడియోలను పెన్‌డ్రైవ్‌ద్వారా పోలీసులకు అందచేసా మన్నా రు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొప్పిశెట్టి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా రంగడి ఉత్సవాలు

**ఏకాదశి సందర్భంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు**

**విఠలా, విఠలా అనే నామస్మరణతో మార్మోగిన ఆలయం..!**







**మచిలీపట్నం, నవంబర్ 12 (ఆంధ్రపత్రిక): చిలకలపూడిలో** వేంచేసి ఉన్న పాండురంగ స్వామి దేవాలయంలో రెండవ రోజు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. భక్తులు విశేష సంఖ్యలో హాజరై పాండురంగడిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణ మంతా విఠలా, విఠలా అనే నామస్మరణతో మార్మోగింది. ఆలయ ప్రాంగణం అంతా విద్యుత్ దీప కాంతులతో అలరారింది. ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తుల్ని విశేషంగా అలరించాయి. భక్తులకు మజ్జిగ మంచినీరు ఏర్పాట్లు చేశారు. నాట్యాచార్యులు ఏలేశ్వరపు పూర్ణచంద్రరావు ఆధ్వ ర్యంలో నిర్వహించిన భరతనాట్యంలో సుంకర జయ సింధూర బృందం నాట్యం భక్తుల్ని విశేషంగా అలరించింది. నేడు నగరంలో స్వామివారి రథోత్సవం, ఏనుగు అంబారీపై ఊరేగింపు నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర గనులు మైనింగ్ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. కార్తీక పౌర్ణమి రోజు అశేష సంఖ్యలో హాజరయ్యే భక్తులకు కావల సిన ఏర్పాట్లు అన్నీ చేయడం జరిగిందని ఈ సందర్భంగా మంత్రి రవీంద్ర మీడియా కి తెలిపారు. భక్తులు అశేష సంఖ్యలో స్వామివారి రథోత్సవాన్ని కనుల పండువగా తిలకించి పులకించాలని స్వామి వారి కృపకు పాత్రు లు కావాలని గోల్డ్ ప్రిన్స్ అధినేత చలమలశెట్టి నరసింహారావు కోరారు.

## ట్రిపుల్ ఐటీ నూజివీడు నందు జాతీయ మెటలర్జికల్ దినోత్సవం సందర్భంగా జాతీయ సదస్సు




**నూజివీడు, నవంబర్ 12(ఆంధ్రపత్రిక ):** లోహ పదార్థాలు మరియు వాటి ప్రాసెసింగ్ లపై పరిశోధన చేసి, దేశానికి వెన్నుదన్నుగా నిలిచే శాస్త్రవేత్తల సేవలను గుర్తిస్తూ, నవంబర్ 14 న జాతీయ మెటలర్జీ దినోత్సవం జరుపుకుంటారు. ట్రిపుల్ ఐటీ నూజివీడు నందు గల మెటలర్జీ , మెటీరియల్స్ ఇంజనీరింగ్ విభాగం ప్రతీ సంవత్సరం జాతీయ మెటలర్జీ దినోత్సవం నిర్వహిస్తారు. మెటలర్జి విభాగంలో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన శాస్త్రవేత్తలు, ఇండస్ట్రీస్ లో డైరెక్టర్ స్థాయి వ్యక్తులను ఆహ్వానిస్తూ, "నేషనల్ సింపోజియం ఆన్ మెటలర్జి, మెటీరియల్స్, , మ్యానుఫ్యాక్చరింగ్" పేరుతో జాతీయ స్థాయి సదస్సును నిర్వహిస్తున్నారు. ఈ జాతీయ సదస్సుకు ఎన్ఐటి వరంగల్ మెటలర్జి విభాగాధిపతి ప్రొఫెసర్ డా. కిశోర్ బాబు, జెఎన్‌టియు విజయనగరం మెటలర్జి విభాగాధిపతి ప్రొఫెసర్ డా. జి. స్వామి నాయుడు, కుశలవ ఇంటర్నేషనల్ పరిశ్రమ వైస్ ప్రెసిడెంట్ వై. గోపాల్ రావు, శారదా మెటల్స్ , ఎల్లాయ్స్ మేనేజింగ్ డైరెక్టర్ నీరజ్ శారదా లాంటి ప్రముఖులు విచ్చేస్తున్నారు. ఈ కార్యక్రమ పోస్టర్ ను ట్రిపుల్ ఐటీ నూజివీడు డైరెక్టర్ ప్రొఫెసర్ ఎస్. అమరేంద్ర కుమార్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లక్ష్మణ రావు, డీన్ ఎన్. రత్నాకర్, మెటలర్జి విభాగాధిపతి డా. బి. వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు వీర శ్రీను, శివ, శివకుమార్, మధుసుధన్ తదితరులు ఆవిష్కరించారు. డైరెక్టర్ ప్రొఫెసర్ ఎస్. అమరేంద్ర కుమార్ మాట్లాడుతూ, జాతీయ స్థాయిలో ప్రఖ్యాత మెటలర్జి శాస్త్రవేత్తలను, పారిశ్రామిక రంగంలోని ప్రముఖులను ఒక వేదిక మీదకు చేర్చడం ద్వారా మెటలర్జీ రంగంలో నూతన ఆవిష్కర ణలను, పురోగతులను విద్యార్థులకు పరిచయం చేసి, వారిని ఉత్తమంగా తీర్చిదిద్దడమే ధ్యేయం అన్నా రు. డీన్ రత్నాకర్ మాట్లాడుతూ, మెటలర్జీ రంగంలో ఉన్న అవకాశాలు, అలాగే వాటికి సంబంధించిన జ్ఞానాన్ని, నేటి విద్యార్థులకు తెలియజేస్తూ, వారికి ఉత్తమ ఉద్యోగ అవకాశాలను ఇలాంటి జాతీయ సద స్సులు ద్వారా కల్పించేందుకు కృషి చేస్తున్నాము అన్నారు. మెటలర్జీ విభాగాధిపతి డా. బి. వెంకటేశ్వర్లు మాటాడుతూ, దేశంలో పారిశ్రామిక రంగంలో మెటలర్జీస్టుల కొరత ఉందనీ, ట్రిపుల్ ఐటీ మెటలర్జీ విద్యార్థులు అందరూ ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకుంటున్నారని తెలియజేసారు. మెటలర్జీ ఇంజనీ రింగ్ విభాగంలోని ప్రఖ్యాత ఆవిష్కరణలు, అలాగే అవగాహన కల్పించేందుకు ప్రొటోటైప్ నమూనాలు, సైంటిఫిక్ పోస్టర్ లు, లాంటివి విద్యార్థులు తయారుచేసి ప్రదర్శిస్తారని తెలియజేసారు.

## నిజాయితీ చాటుకున్న కానిస్టేబుల్ చందు



**విజయవాడ పశ్చిమ, నవంబర్ 12, (ఆంధ్రపత్రిక) :** రైల్వే విశ్రాంత ఉద్యోగి పోగొట్టుకున్న పర్సును తిరిగి ఆయనకు అప్పగించిన కానిస్టేబుల్ చందు తన నిజాయితీని చాటుకున్నారు. కానిస్టేబుల్ వల్లభా పురం చందు (పిసి నెంబర్ 346) అజిత్ సింగ్ నగర్ లో పనిచేస్తు న్నారు. మధ్యాహ్నం విధులకు వెళ్తున్న చందుకి పర్సు దొరికింది. అందు లో 16,500 నగదు, ఆధార్ కార్డు, పాన్ కార్డు తో పాటు హెల్త్ డాక్యుమెంట్లు వున్నాయి.. వెంటనే కానిస్టేబుల్ చందు వెంటనే కంట్రోల్ రూంకి కాల్ చేసి ఇన్ఫర్మేషన్ ఇచ్చారు. సదరు బాధితుడికి ఫోన్ చేసి వివరాలు తెలిపారు.పర్సు పోగొట్టుకున్న బాధితుడు పెండ్యాల సత్యానారాయణ రైల్వే విశ్రాంతి ఉద్యోగి. కాగా ఆయనకు భవానిపురం పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ ప్రకాష్ సమక్షంలో పర్సుని భద్రంగా పెండ్యాల సత్యానారాయణకి అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ ప్రకాష్ తో పాటు భవానిపురం పోలీస్ స్టేషన్ సిబ్బంది కానిస్టేబుల్ చందూని అభినందించారు.

## మున్సిపాలిటిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి: ఏఐటీయూసీ డిమాండ్



**నూజివీడు,నవంబర్ 12(ఆంధ్రపత్రిక):** రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పారిశుద్ధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ( ఏఐటీయూసీ అనుబంధం ) ఆధ్వర్యంలో ఈరోజు నూజివీడు మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ కార్మికులతో ఈనెల 23వ తేదీన జరుగు ఏలూరు జిల్లా మున్సిపల్ కార్మికుల జనరల్ బాడీ సమావేశం జంగారెడ్డిగూడెంలో జరుగుతున్న నేపథ్యంలో కరపత్రాలు విడుదల చేయడం జరిగింది . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏలూరు జిల్లా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కే విగ్నేష్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ వ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్నారు. దీనిలో ముఖ్యంగా పారిశుద్ధ్య కార్మికుల సేవలు చాలా అమూల్యమైనవి. ప్రతిరోజు వీధులను శుభ్రం చేస్తూ ప్రజా ఆరోగ్యాన్ని కాపాడుచున్నారు, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్న మున్సిపల్ పారిశుద్ధ కార్మికులను చాలా తక్కువ జీతాలు ఇస్తున్నది. కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ ఆప్కాస్ విధానాన్ని రద్దుచేసి మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి. మున్సిపల్ కార్మికులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నూజివీడు ఏఐటీ యూసీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చాట్ల. పుల్లారావు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, పారిశుద్ధ్య మరియు ఇంజనీరింగ్ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డ్రైవర్లకు18500 వేలు ఇవ్వాలి. మున్సిపల్ కార్మికులందరికీ అలవెన్సులు మరియు రిస్క్ అలవెన్సులు ఇవ్వాలి. పర్మినెంట్ ఉద్యోగులకు సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి. మున్సిపల్ కార్మికులకు ఆర్జిత సెలవులు ఇవ్వాలి. మరణించిన మున్సిపల్ కార్మికుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి. పిఎఫ్ కు సంబంధించిన మూడు , నాలుగు ఖాతాలను ఒకే ఖాతాగా మేడ్జ్ చేయాలి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పారిశుద్ధ్య రెగ్యులర్, కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సి ంగ్ కార్మికులు నాగేశ్వరరావు, ఉమాదేవి, శ్యామల, ఎలక్షన్, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాహక్కుల సభను విజయవంతం చెయ్యండి



**నూజివీడు, నవంబర్ 12(ఆంధ్రపత్రిక ):** సిపిఐ ఎంఎల్ లిబరేషన్ ప్రజా హక్కుల సభ 2024 డిసెంబర్ 4 తేదీన జింఖానా గ్రౌండ్ విజయవాడలో జరుగునని ఈ మహాసభకు పార్టీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ దిపాంకర్ భట్టాచార్య పాల్గొంటారని ఏఐ సిసిటియు జిల్లా కార్యదర్శి వేముల బక్కయ్య రమణక్కపేట పాఠశాల కార్మికులు మిడ్డే మీల్,శానిటేషన్,నైట్ వాచ్ మెన్ కార్మికులు కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. బక్కయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తానని అధికారంలోకి రావడం జరిగిందని నేటికీ ఆ పథకాలు అమలకు నోస్కోపోవడం సోషనీయమని, సూపర్ సిక్స్ పథకాలే కాదు ప్రజల కోరే పీపుల్స్ సిక్స్ సాదిద్దాం, తెలుగు నేల నుంచి మత రాజకీయాలు తరిమేద్దాం,పోరాటాలతో నిజమైన ప్రజా ప్రతిపక్షాన్ని నిలబడేదామని అన్నారు.విద్యార్థులకు కావలసిన నాణ్యమైన విద్యను ప్రభుత్వం ఉచితంగా అందించాలని నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని విద్యారంగ ప్రైవేటు కరణ నిలిపివేయాలని అన్నారు. ఏటా 15 లక్షల ఉద్యోగాలు కల్పించాలని,ఉద్యోగం వచ్చేవరకు నిరుద్యోగులకు నెలకు 5000 రూపాయలు నిరుద్యోగ భృతి కల్పించాలని, కీ పరిశ్రమలు పబ్లిక్ రంగ సంస్థలు ప్రైవేటీకరణ నిలిపివేయాలని అన్ని రంగాల కార్మికులకు ఆరోగ్య భీమా వర్తింపచేయాలని,ప్రభుత్వ వైద్య రంగాన్ని బలోపేతం చేయాలని వైద్యరంగ ప్రవేటికరణను ఆపాలని గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్మికులకు 600 రూపాయల కనీస వేతనం అందించి ఏడాదికి రెండు వందల రోజులు పని కల్పించాలని,పట్టణ పేదలకు కూడా సమగ్రమైన ఉపాధి హామీ పథకం అమలు చేయాలని, భూమి లేని నిరుపేదలకు భూమి, ఇల్లు లేని వారికి ఉచితంగా ఇల్లు నిర్మించి ఇవ్వాలని, పథకం కార్మికులందరినీ ప్రభుత్వం ఉద్యోగులుగా గుర్తించాలని, పరిశుద్ధ్యంతో పాటు ఇతర రంగాలలో కాంటాక్ట్ రద్దుచేసి చేసి ప్రభుత్వ నియమాల ప్రకారం 3500 రూపాయల కనీస వేతనం అందించాలని,ప్రభుత్వ పాఠశాలలో అక్రమంగా తొలగించిన కార్మికులను వెంటనే విధులకు తీసుకోవాలని,కార్మిక బకాయిలను జీతాలను వెంటనే విడుదల చేయాలని పేరెంట్స్ కమిటీల జోక్యం కార్మికులపై ఉండరాదని, నాలుగు లేబర్ కోట్లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.డిసెంబర్ 4 విజయవాడలో జరుగు ప్రజా హక్కుల సభను హార్దికంగా మీ యొక్క సహాయ సహకారాలు అందించి, మహాసభ విజయవంతానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల మహిళా సంఘం సభ్యులు పల్లిపాము భవాని కార్మికులు ఉప్పే వాణి, అరెల్లి సలోమి, పల్లిపాము విజయ,కుమారి, ఆతుకూరి అరుణ, చందమాల శిరోమణి,నందిపాము భారతి, గడ్డం అమృత, నందిపాము హేమలత,ముక్కు నాగేశ్వరరావు, నంది పాము కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## కళ్ళే లలిత ట్రస్ట్ సేవలు కొనసాగిస్తాం

**ట్రస్ట్ అధ్యక్షులు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో అన్నదానం**



**విజయవాడ పశ్చిమ, నవంబర్ 12, (ఆంధ్రపత్రిక) :** రానున్న రోజుల లో కళ్ళే లలిత ట్రస్ట్ సేవలు కొనసాగిస్తామని కళ్ళే లలిత ట్రస్ట్ అధ్యక్షులు కళ్ళే నాగేశ్వరరావు అన్నారు. అజిత్ సింగ్ నగర్ స్వర్గీయ కళ్ళే లలిత వీధిలో పేదలకు అన్నసమారాధన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కళ్ళే లలిత ట్రస్ట్ డైరెక్టర్లు కళ్ళే సీతా మహాలక్ష్మి ,జయ దుర్గ,మేఘవాణి పాల్గొని స్వర్గీయ కళ్ళే లలిత చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు కళ్ళే నాగేశ్వరరావు పాల్గొని పేదలకు అన్నసమారాధన నిర్వహించారు.ఈ సందర్భంగా కళ్ళే నాగేశ్వరరావు మాట్లాడుతూ స్వర్గీయ కళ్ళే లలిత భౌతికంగా దూరమైన నాటి నుండి ప్రతి నెల 12వ తేదిన క్రమం తప్పకుండా గత 33నెలలు నుండి పేదలకు సింగ్ నగర్ ప్రాంతంలోని కళ్ళే లలిత వీధి వద్ద అన్నసమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. బుడమేరు వరద ముంపు అందరిని బాధితులను చేసిందని అన్నారు. తనకు కలిగిన ఆర్థిక స్థోమత బట్టి పేదలకు, వరద బాధితులకు ఆహారాన్ని అందజేయడం జరిగిందని అన్నారు.కళ్ళే లలిత బ్రతికి ఉన్న రోజులలో పేదలకు అన్నసమారాధన చేయాలని తెలపడం జరిగిందని, అందుకే ప్రతి నెల పేదలకు భోజనాలను ఏర్పాటు చేయడం జరిగిందని కళ్ళే నాగేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ డైరెక్టర్ కళ్ళే సీతా మహాలక్ష్మి,జయదుర్గా,మేఘవాణి ముప్పూరి హరీష్, ఎమ్.జశ్విన్,జి. ధ్రువన్, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ 2024 ఫైనల్స్ కోసం ఆర్జీయూకేటీ
# నూజివీడు నుండి రెండు బృందాలు ఎంపిక



**నూజివీడు, నవంబర్ 12(ఆంధ్రపత్రిక ):** 2024 - స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ (ఎస్ఐహెచ్) 2024 గ్రాండ్ ఫినాలేలో పోటీ పడేందుకు ఆర్జీయూకేటీ నూజివీడు క్యాంపస్ నుండి రెం డు విద్యార్థి బృందాలు ఎంపిక కాబడ్డాయి. ఏఐసిటిఇ సహకారంతో విద్యా మంత్రిత్వ శాఖ "ఇన్నోవేషన్ సెల్"ను నిర్వహించింది. ఈ ప్రతిష్టాత్మక ఈవెంట్ కొరకు భారతదేశం అంతటా విద్యార్థుల నుండి 500 కంటే ఎక్కువ సబ్మిషన్లను ఆకర్షించింది. ఎస్ఐహెచ్ విద్యార్థులకు వారి సాంకేతిక మరియు సృజనాత్మక నైపుణ్యాలను ప్రదర్శించడం ద్వారా వినూత్న పరిష్కారాల ద్వారా వాస్తవ-ప్రపంచ సవాళ్లను పరిష్కరించడానికి ఒక వేదికను అందిస్తుంది.మెషిన్ లెర్నింగ్‌ని ఉపయోగించి "స్మార్ట్ ఆటోమేషన్ ఆఫ్ డైనమిక్ రూట్ రేషనలైజేషన్"పై దృష్టి సారించి, సమస్య ప్రకటన ఎస్ఐహెచ్-1617 కోసం సాఫ్ట్‌వేర్ ట్రాక్ కింద పి. వెంకటేష్ నేతృత్వంలోని "ఛేజింగ్ హారిజన్స్" బృందం పోటీపడుతుంది. అధునాతన ఆటోమేషన్ టెక్నిక్‌ల ద్వారా రూట్ ఆప్టిమైజేషన్‌ను విప్లవాత్మకంగా మార్చ డం వారి ప్రాజెక్ట్ లక్ష్యం. సభ్యులు మనోజ్ కుమార్, వినుత స్నేహ, విశ్వ దత్తా, నౌషిన్ ఫర్హానా మరియు సిద్ధార్థతో కూడిన బృందం డిసెం బర్ 11-12, 2024న ఛత్తీస్‌గఢ్‌లోని భిలాయ్ లోని రుంగ్తా కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నా లజీలో తమ పరిష్కారాన్ని ప్రదర్శించనున్నారు. అదేవిధంగా, టీమ్ "ఇన్నోవేటింగ్ఎక్స్ ," . స్రవంతి నేతృత్వంలో, ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రా నిక్స్ ఇంజనీరింగ్ కేటగిరీలో ఎస్ఐహెచ్-1600 సమస్య ప్రకటన క్రింద వారి ప్రాజెక్ట్‌ను ప్రదర్శిస్తుం ది. చంద్ర సిద్ధార్థ, మనోజ్ కుమార్, లోకేష్, యసస్విని మరియు దివ్యలతో కూడిన ఈ బృందం డిసెంబర్ 11-12, 2024న కర్ణాటకలోని మైసూరులోని విద్యా వర్ధక కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో పోటీపడుతుంది. ఆర్జీయూ కేటీ నూజివీడు నిర్దేశకులు ఆచార్య ఎస్. అమరేంద్ర కుమార్, పరిపాలన అధికారి డాక్టర్. బి. లక్ష్మణ్, ఫైనాన్స్ ఆఫీసర్ డాక్టర్. నాగార్జున దేవి మరియు ప్లేస్మెంట్స్ ఇంచార్జ్ పి. శ్యామ్ ప్రతిభావంతులైన విద్యార్థులను అభినందించి జాతీయస్థాయిలో వీరు గొప్ప విజయాన్ని సాధించాలని కోరారు.

## పెడన శాఖా గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్‌గా బళ్ల మల్లిఖార్జున ప్రసాద్



**పెడన, నవంబర్12 (ఆంధ్రపత్రిక):** పెడన శాఖా గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ తో పాటు సభ్యులుగా వేముల రమేష్,కట్టా గణేష్,బొడ్డు అభిలాష్,రిబ్బా పవన్ లను ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ నియమించారు.కాగా చైర్మన్ గా ఎంపికైన బళ్ల మల్లిఖార్జున ప్రసాద్ ను,సభ్యులను పట్టణ పార్టీ అధ్యక్షుడు యక్కల శ్యామలయ్య, పలువురు టిడిపి నాయకులు అభినందించారు.

## పరిశ్రమల ఏర్పాటు, పెట్టుబడులు రాబట్టడంలో కీలకపాత్ర పోషించాలి



**గుంటూరు , నవంబర్ 12( ఆంధ్రపత్రిక ):** పరిశ్రమల ఏర్పాటు, పెట్టుబడులు రాబట్టడంలో కీలకపాత్ర పోషించాలని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దేగల ప్రభాకర్ కు సిఎం నారా చంద్రబాబు,మంత్రి నారా లోకేష్ సూచించారు. మంగళవారం ఉండవల్లి లోని వారి నివాసంలో దేగల ప్రభాకర్ మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మంత్రి నారా లోకేష్ లు పదవులను బాధ్యతగా భావించి పనిచేయాలని సూచించారు. పార్టీకి ప్రభుత్వా నికి మంచి పేరు తీసుకురావాలన్నారు.మౌలిక సదుపాయాల కల్పనలతో పెద్ద పరిశ్రమలను తీసుకురావచ్చును పేర్కొన్నారు. నాకు అప్పగించిన బాధ్యతలను విజయవంతంగా నిర్వహిస్తానన్నారు.మంత్రులు, ఎమ్మెల్యేల సమన్వయంతో పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తానని ప్రభాకర్ పేర్కొన్నారు. చంద్రబాబు, లోకేష్ విజన్ కు అనుగుణంగా లక్ష్యాలను చేరుకుంటామని పేర్కొన్నారు.

## బల్లికురవ మండలం వ్యాప్తంగా మోస్తారు వర్షం



**బల్లికురవ, నవంబర్ 12 (ఆంధ్రపత్రిక):** బల్లికురవ మండలం వ్యాప్తంగా మంగళవారం మోస్తారు వర్షం కురిసింది. కొంతకాలంగా ఎండ తీవ్రతకు అల్లాడిపోయిన మండల ప్రజలకు మంగళవారం ఉదయం నుంచి కారు మబ్బులు అలుముకున్నాయి. భారీ వర్షం కురవడంతో రోడ్డు పూర్తిగా నీట మునిగింది. అల్పపీడన ప్రభావంతో తెల్లవారుజాము నుంచి మండలంలోని పలుచోట్ల రోడ్లు వర్షపు నీటితో నిండిపోవడంతో వాహనదారులు ఇబ్బంది పడ్డారు. దీంతో జల జీవనం స్తంభించింది. మరో రెండు రోజులు పాటు వర్షం పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. పనులకు వెళ్లే కూలీలు, చిరువ్యాపారులు, ద్విచక్ర వాహనదారులు, కాస్త ఇబ్బందులు పడ్డారు. వర్షంతో మిరప, వరి, చెరకు, పొగాకు పత్తి, పొలాలకు పంటలు సాగు చేసిన రైతుల తమ పంట పొలాలు దెబ్బతింటాయని ఆందోళన చెందుతున్నారు.

## భవిత సెంటర్లో ఫిజియోథెరపీ కార్యక్రమం




**సంతమాగులూరు, నవంబర్ 12 (ఆంధ్రపత్రిక):** సంతమాగులూరు గ్రామంలోని ఎంపీపీ స్కూల్లో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల కొరకు నిర్వహించిన భవిత సెంటర్లో మండల విద్యాశాఖ అధికారి కోటేశ్వరావు దినేష్ కుమార్ వారి ఆధ్వర్యంలో ఫిజియోథెరపీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపిస్ట్ యం.ఇందిరా ప్రియదర్శిని సహకారంతో దేవరపల్లి శ్రీధర్ బాబు మరియు వారి స్నేహితుల సహకారంతో 12 వేల విలువ గల బోధన అభ్యాసన సామాగ్రి మరియు ఆట వస్తువులను భవిత సెంటర్ కు అందించడం జరిగింది. భవిత సెంటర్లోని విద్యార్థులకు వీటిని ఉపయోగించి విద్యాపరంగా అభివృద్ధి చేయవలసినదిగా మండల విద్యాశాఖ అధికారి సూచించారు. వీటితోపాటు ఒక విద్యార్థి తల్లిదండ్రులకు నిత్యవసరాలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల హెచ్. ఎం. అనురాధ టీచర్ బాలి మరియు చంద్రశేఖర్, దివ్యాంగ విద్యార్థి వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సాయిల్ హెల్త్ కార్డ్ల పంపిణీ




**వేటపాలెం, నవంబర్ 12 (ఆంధ్రపత్రిక):** మండలంలోని రామన్నపేట పందిళ్ళపల్లి పంచాయతి పరిధిలోని వరి పొలాల్లో మంగళవారం పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి ఐ కాశీ విశ్వనాథ్ తెలిపారు. ఈ సందర్భంగా పలువురు రైతులకు సాయిల్ హెల్త్ కార్డ్ లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్డు వల్ల రైతు తన పొలంలోని నేల పోషక స్థితి ఆధారంగా సాగుకు ఏమవుతాదిలో ఎరువులు వాడాలనే దానిపై అవగాహన ఉంటుందన్నారు. అలాగే పాడిపంటలు మాస పత్రికను రైతులకు ఇవ్వడం జరిగినదన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వరి పొలాలలో వచ్చు తెగుళ్లు వాటి నివారణకు ఏ మందులు వాడాలి ఎలా పిచికారి చేయాలో రైతులకు వివరించారు. ప్రకృతి వ్యవసా యంలో ఎలాంటి కషాయాలు వాడుకోవాలి, ఏ విధంగా వాడాలి అనే విషయం వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## 14న మండల స్థాయి శిక్షణా తరగతులు ఎంపీడీవో సింగయ్య

**అద్దంకి ,నవంబర్ 12 (ఆంధ్రపత్రిక):** ఎంపీడీవో విస్తరణ అధికారి ఆధ్వర్యం లో 14వ తేదీన స్థానిక మండల పరిషత్ కార్యాలయము నందు ప్రజా ప్రతి నిధులకు మండల స్థాయి అధికారులకు ఒక్కరోజు శిక్షణా తరగతులు నిర్వహి స్తున్నట్లు ఎంపీడీవో బి సింగయ్య తెలిపారు.

ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామ పంచాయితీ అభివృద్ధి ప్రణాళిక మండల పరిషత్ అభివృద్ధి ప్రణాళిక తయారు చేయుటకు గాను మండల స్థాయిలో ఎంపీపీ జడ్పిటిసి ఎంపీటీసీలు సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు తహసి ల్దార్ ఏఈ పంచాయతీరాజ్ ఏఈ ఆర్ డబ్ల్యు ఎస్ ఏ పి యం ఏపీవో ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ వెటర్నరీ డాక్టర్ ఐ సి డి ఎస్ సూపర్వైజర్ ఏఈ హౌసింగ్ ఎఫ్టిఓ ఏఈ విద్యుత్ గ్రామ సంఘం అధ్యక్షులు బెస్ట్ అసిస్టెంట్లు కంప్యూటర్ ఆపరేటర్లకు ఒక్కరోజు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు తప్పనిసరిగా పాల్గొనవలసినదిగా కోరినారు.

# జి.ఎస్.టిలో టాక్స్ కన్సల్టెంట్ల పాత్ర కీలకం

### - జి.ఎస్.టి జాయింట్ కమిషనర్ బి.లక్ష్మినారాయణ




**గుంటూరు,నవంబర్ 12(ఆంధ్రపత్రిక):** జి.ఎస్.టి శాఖలో టాక్స్ కన్సల్టెంట్ల పాత్ర ఎంతో కీలకమైనదని సెంట్రల్ జి.ఎస్.టి జాయింట్ కమిషనర్ బి.లక్ష్మినారాయణ అన్నారు. మంగళవారం కన్నావారితోట ఐదవ లైన్ లో ఈజీ టాక్స్ ' పేరుతో నూతనంగా ప్రారంభించిన టాక్స్ కన్సల్టెన్సీ సర్వీస్ సెంటర్ను ఆయన ప్రారంభించి మాట్లాడారు దీనికి జి.ఎస్.టి రిటైర్డ్ అసిస్టెంట్ కమిషనర్, ఈజీ టాక్స్ నిర్వాహకుడు చుక్కా విల్సన్ బాబు అధ్యక్షత వహించారు. జాయింట్ కమిషనర్ లక్ష్మినారాయణ మాట్లాడుతూ జి.ఎస్.టి చెల్లింపుదారులు తెలిసి తెలియక ఎన్నో తప్పులు చేస్తున్నారని, వాటిని సరిదిద్దటానికి టాక్స్ కన్సల్టెంట్లు ఎంతో అవసరమన్నారు. పన్ను చట్టాల నిబంధనలు తరచూ మార్పులకు లోబడి వుంటుందని, వాటిని అర్థం చేసుకొని అప్డేట్ చేయడం కాన్సల్టెంట్లకే సాధ్యమన్నారు. జి.ఎస్.టి వచ్చి ఏడున్నర ఏళ్లు గడచినప్పటికి ట్రేడ్ లో ఇంకా పలు సందేహాలు వ్యక్తమవుతూనే ఉన్నాయన్నారు. సలహాలు, సందేహాల నివృత్తికి ఇలాంటి సేవా సంస్థలు మరిన్ని రావాలని ఆకాక్షించారు. జిఎస్టి డిప్యూటీ కమిషనర్ వి.వేంకటేశ్వరరావు మాట్లాడుతూ ఉద్యోగ విరమణ చేసిన నిష్ణాతులైన అధికారులు ఇలాంటి సంస్థ నెలకొల్పడం అభినందనీయమన్నారు. జీఎస్టీ నిఘా విభాగం అసిస్టెంట్ కమిషనర్లు ఎం.నాగరాజు, రవికుమార్ లు మాట్లాడుతూ టాక్స్ కన్సల్టెంట్ల మద్దతు, సహాయ సహకారాలు లేకుండా, పన్ను చెల్లింపుదారుల్లో జీఎస్టీ పై అవగాహన పెంచడం సాధ్యం కాదని పేర్కొన్నారు. విశ్రాంత జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్లు రాజేశ్వరరావు, వివేకానంద మాట్లాడుతూ జీఎస్టీ రిజిస్ట్రేషన్ మొదలుకొని రిటర్న్, రిఫండ్లు, షోకాజ్ నోటీసు జవాబులు, ఆడిట్ జవాబులు, ఎగుమతి దిగుమతులు, అప్పీల్, ట్రిబ్యునల్, కోర్టులకు వెళ్ళంతవరకు కన్సల్టెన్సీ సేవలు అందించడం గొప్ప విషయమన్నారు. క్రెడయి ఎ.పి ఛైర్మన్ ఆళ్ళ శివారెడ్డి మాట్లాడుతూ జీఎస్టీ విషయంలో ఐ.టి ఆడిటర్లు ఎంతో వెనుకబడివున్న తరుణంలో, కోస్తాలో తొలిసారిగా జీఎస్టీ కన్సల్టెన్సీ సర్వీస్ ను అందుబాటులోకి తేవడం పన్ను వర్గాలకు గొప్ప సదవకాశమన్నారు. ఈజీ టాక్స్ వ్యవస్థాపకుడు చుక్కా విల్సన్ బాబు మాట్లాడుతూ సేవే లక్ష్యంగా ఒకే ఒక్క రిజిస్ట్రేషన్ తో ఎన్నో రకాల జిఎస్టీ సేవలు పొందవచ్చునన్నారు. జీఎస్టీ తో పాటు కస్టమ్స్, సెంట్రల్ ఎక్సైజ్, సర్వీస్ టాక్స్ వంటి సేవలు కూడా అందుబాటులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో పలువురు ట్రేడ్ వర్గాల వారు, పన్ను చెల్లింపుదారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# బీసీ మహాధర్నా కార్యక్రమంలో మందా జోసఫ్




**అద్దంకి / బల్లికురవ నవంబర్ 12 (ఆంధ్రపత్రిక):** బీసీ మహాధర్నా కార్యక్రమం నెల్లూరు పట్టణంలో గాంధీ చౌక్ సెంటర్లో జరిగినది. బీసీలను లెక్కించాలని కుల గణన జన గణన జరగాలని బీసీలు ఈ రాష్ట్రంలో ఎంత జనాభా ఉన్నార అనేది లెక్కలు తేల్చాలని బీసీలకు అన్ని రంగాలలో దామాస పంచాలని అధికారంలో వాటా ఇవ్వాలని బీసీలకు డిమాండ్ చేశారు. అన్ని రాజకీయ పార్టీలు మాయమాటలు చెప్పి వారి ఓట్లు వేయించుకొని పబ్బం గడుపుకుంటున్నారు. తప్ప బీసీలకు దామాస వాటా ఏ పార్టీ కూడా కల్పించడం లేదని మాట్లాడారు. బిఎస్పీ పార్టీ ఒకటే బీసీలను ముందుకు తీసుకెళుతుందని బిఎస్పి నాయకులు మాట్లాడారు. ఉత్తరప్రదేశ్లో బీసీలకు సమసిత స్థానం కల్పించారని, పలువురు మాట్లాడారు. అలానే ఆంధ్రప్రదేశ్లో కూడా బీసీలను లెక్కించి వారికి దామాసును పంచాలని బీసీలను లెక్కించే వరకు బహుజన్ సమాజ్ పార్టీ కార్యక్రమాలు చేస్తూనే ఉంటుందని చెప్పి, పలువురు వ్యక్తులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వ్యక్తులు, రాష్ట్ర అధ్యక్షులు బక్క పరంజ్యోతి, రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ పూర్ణచంద్ర రావు, నెల్లూరు జిల్లా అధ్యక్షులు, పుష్పాంజలి వివిధ జిల్లాల నుంచి జిల్లా అధ్యక్షు లు నియోజకవర్గ అధ్యక్షులు ,తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగినది. అందులో భాగంగా అద్దంకి నుండి ( మందా జోసఫ్) అద్దంకి బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు, పాల్గొనడం జరిగినది.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చరిత్రను పాఠ్య అంశంలో పెట్టాలి

### భీమ్ భారత్ రాష్ట్ర అధ్యక్షులు పాగళ్ళ ప్రకాష్




**గుంటూరు ,నవంబర్ 12 (ఆంధ్రపత్రిక):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చరిత్రను పాఠ్య అంశంలో పెట్టాలి అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి లక్ష పోస్ట్ కార్డులు పంపుటకు ఉద్యమాన్ని చేపడుతున్నట్లు భీమ్ భారత్ రాష్ట్ర అధ్యక్షులు పాగళ్ళ ప్రకాష్ తెలిపారు మంగళవారం గుంటూరు లోని బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మంగళవారం ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ పిలుపుమేరకు దళిత బహుజన ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పోస్ట్ కార్డుల ఆవిష్కరించడం జరిగింది. పాగళ్ళ ప్రకాష్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్రను ఆరవ తరగతి నుండి ఎంఏ వరకు పాఠ్య అంశంగా పెట్టాలి. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ శృతి వనాలు అధ్యాయన కేంద్రాలు ( లైబ్రరీలు) ప్రతి మండలంలోనూ ఏర్పాటు చేయాలి. అమరావతిని అంబేద్కర్ బౌద్ధ క్షేత్రంగా తీర్చిదిద్దాలి. విజయవాడలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ శృతి వనాన్ని ప్రపంచ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలి రాష్ట్రంలోని ప్రతి స్కూల్లోనూ ప్రతి ప్రభుత్వ ఆఫీసుల్లోనూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని విష్కరింపజేయాలి. ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 వ తేదీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ జాతీయ అవార్డు సముచితమైన రీతిలో ప్రకటించాలి. భారత రాజ్యాంగ ప్రియంబుల్ ను అన్ని స్కూళ్ల అసెంబ్లీలో చదివించగలరు. స్కూళ్ల దగ్గర్లో మందు షాపులను తొలగించలి అని 8 అంశాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడుకి పోస్ట్ కార్డుల ద్వారా తెలియజేయగలరని పాగళ్ళ ప్రకాష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డెమొక్రటిక్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు చాట్ల డెనిస్ రాయ్ బహుజన పొలిటికల్ సెంటర్ రాష్ట్ర కన్వీనర్ సాధు మాల్యాద్రి. వి సీ కే పార్టీ ఆంధ్రప్రదేశ్ మహిళ అధ్యక్షురాలు కైలా జయసుధ, దళిత ఉద్యమ వేదిక రాష్ట్ర అధ్యక్షులు గంట ప్రభుదాస్. న్యూ డెమొక్రసీ జిల్లా కార్యదర్శి ఏల్చూరి నరసింహారావు భీమ్ సేన సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపు నీలాంబరం. ఆర్.పి.ఐ. పార్టీ రాష్ట్ర కార్యదర్శి విప్పర్ల ముత్తయ్య. భీమ్ భారత్ మహిళా నాయకులు రావినూతల కమల కుమారి పార్టీ జిల్లా నాయకులు నక్క జయరాజు. ఎం నారాయణ. భీమ్ భారత రాష్ట్ర నాయకులు దొడ్డ రాజేంద్రప్రసాద్. మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బండ్లమూడి స్టాలిన్ బాబు. డి బద్రి పాల్గొన్నారు.

# నిరుపేదల ఆరోగ్యానికి భరోసా కల్పించేందుకే ఉచిత వైద్య శిబిరం

### హోప్ విన్ హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ షమ సుల్తానా




**గుంటూరు , నవంబర్ 12( ఆంధ్రపత్రిక ):** నిరుపేదల ఆరోగ్యానికి భరోసా కల్పించాలన్న లక్ష్యంతోనే ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు హోప్ విన్ హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ షమ సుల్తానా పేర్కొన్నారు. ప్రతి నెల క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలలో భాగంగా తాడికొండ మండలం పొన్నికల్లు గ్రామంలో ఉన్న లూథరన్ చర్చి నందు ఉచిత వైద్య శిబిరం హోప్ విన్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో నిర్వహించారు. వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న సుమారు 170 మంది పేషెంట్లు ఈ వైద్య శిబిరానికి వచ్చి పరీక్ష చేయించుకొని వారికి అవసరమైన మందులను డాక్టర్ షమ సుల్తానా ద్వారా పొందారు. అనంతరం డాక్టర్ షమ సుల్తానా మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య భద్రతకు హాస్పిటల్స్ నిరంతరం ఉచిత వైద్య శిబిరాలు కొనసాగిస్తుందని, ఈ వైద్య శిబిరాన్ని అనారోగ్యంతో బాధపడుతున్న ప్రతి పేషెంట్ సద్వినియోగం చేసుకొని ఆరోగ్యాన్ని పొందాలని కోరారు. పేదలకు ఏదో ఒక రూపంలో సహాయం చేయాలన్న ఉద్దేశంతో గుంటూరు కొత్తపేట ఓల్డ్ క్లబ్ రోడ్డు, గుంటూరువారితోట 7వ లైన్ లో హోప్ విన్ హాస్పిటల్స్ నందు పది రూపాయలకే ఓపి సౌకర్యంతో పాటు అతి తక్కువ ఖర్చుతో అన్ని రకాల వైద్య సేవలు కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హోప్ విన్ హాస్పిటల్స్ డాక్టర్స్, మేనేజర్, సిబ్బంది పాల్గొన్నారు.

# పవిత్ర ఖురాన్ కంఠస్థ పోటీలు విద్యార్థుల్లో ఆధ్యాత్మికతను పెంచుతాయి

### జైన్ హై స్కూల్ డైరెక్టర్ డాక్టర్ మున్నుస్పష్టీకరణ



**గుంటూరు , నవంబర్ 12( ఆంధ్రపత్రిక ):** ఆధ్యాత్మిక విద్య చిన్నతనం నుండి విద్యార్థులు అలవర్చుకోవడం ద్వారా సమాజంలో ఉత్తములుగా రాణించవచ్చని జైన్ హై స్కూల్ డైరెక్టర్ డాక్టర్ మొహమ్మద్ మున్ను అన్నారు. మంగళవారం ఉదయం సంగడిగుంటలోని జైన్ హైస్కూల్లో యునైటెడ్ ఫోరం ఫర్ ఖురాన్ స్టడీస్ వారు పవిత్ర ఖురాన్ కంఠస్థ ప్రతిభా పోటీలు నిర్వహించారు ఈ సందర్భంగా జైన్ హై స్కూల్ డైరెక్టర్ డాక్టర్ మొహమ్మద్ మున్ను మాట్లాడుతూ పవిత్ర ఖురాన్ గ్రంథంలోని అంశాలను ఆచరణలో తీసుకోవడం ద్వారా ఇహలోకం పరలోకాల్లో కూడా విజయవంతం కావచ్చని ఆయన చెప్పారు .

ఆధ్యాత్మికతను ప్రతి ఒక్కరూ కలిగి ఉండడం వల్ల శాంతి సౌభ్రాతృత్వం దయ కరుణా లాంటి విషయాలు చిన్నతనం నుండే అలవర్తాయని ఆయన చెప్పారు యునైటెడ్ ఫోరం ఫర్ ఖురాన్ స్టడీస్ వారు సెమీఫైనల్ ఫైనల్ పోటీలను కూడా నిర్వహిస్తూ సమాజంలో మంచిని పెంపొందించే విధంగా కార్యక్రమాలు రూపొందిం చడం హర్షణీయమని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు ఆయన ప్రత్యేకం గా అభినందించారు ఈ కార్యక్రమంలో యునైటెడ్ ఫోరం ఫర్ ఖురాన్ స్టడీస్ నిర్వాహకులు, మొహమ్మద్ జహీర్, బాజీద్ విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక పై శిక్షణ




**వేటపాలెం, నవంబర్ 12 (ఆంధ్రపత్రిక):** ప్రణాళికాబద్ధమైన కార్యచరణ తోనే గ్రామపంచాయతీలు అభివృద్ధి సాధ్యమవుతుందని వేటపాలెం శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం నియోజకవర్గంలోని చీరాల మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండలంలోని వివిధ పంచాయితీలు, సచివాలయాల్లో విధులు నిర్వహిస్తున్న కార్యదర్శులకు, డిజిటల్ అసిస్టెంట్లకు, డేటా ఎంట్రీ ఆపరేటర్లకు సుస్థిర గ్రామపంచాయతీ డెవలప్మెంట్ ప్లాన్ 2025-26 ప్రణాళికా సంవత్సరానికి సంబంధించి శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. పంచాయతీలకు వచ్చే ఆదాయ వనరుల నుంచి పంచాయతీ అభివృద్ధికి చేపట్టవలసిన కార్యక్రమాలను రూపొందించాలని తెలిపారు. ముఖ్యంగా ప్రజా అవసరాల దృష్ట్యా పారిశుద్ధ్యం, వీధిలైట్ల నిర్వహణ పై దృష్టి సారించాలన్నారు. అలాగే పంచాయతీలో చేపట్టవలసిన విధులు, బాధ్యతలపై ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా అవగాహన ఉండాలన్నారు.

## రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీలకు అర్హత సాధించిన జడ్పీ పాఠశాల విద్యార్థిని



**వేటపాలెం, నవంబర్ 12 (ఆంధ్రపత్రిక):** మండలంలోని వేటపాలెం జడ్పీ పాఠశాల విద్యార్థిని యార్లగడ్డ లాస్య ప్రియ ఇటీవల కందుకూరులో నిర్వహించిన టైక్వాండో అసోసియేషన్ మీట్లో జూనియర్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రధానోపాధ్యాయులు ఫణి సత్యనారాయణ తెలిపారు. అలాగే కందుకూరులో జరిగిన పోటీల్లో ఒక విభాగంలో లక్ష్మీ ప్రియా గోల్డ్ మెడల్ సాధించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా మంగళవారం పాఠశాలలో అభినందన కార్యక్రమం నిర్వహించి, పోటీల్లో పాల్గొన్న విద్యార్థినులను పిడి ఏ కోటేశ్వరమ్మ, జె శ్రావణి, విద్యా కమిటీ వైస్ చైర్మన్ సురేఖ, విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## నేడు సెయింట్ ఆన్స్ కళాశాలలో వెయిట్ లిఫ్టింగ్ పోటీలు



**వేటపాలెం, నవంబర్ 12 (ఆంధ్రపత్రిక):** సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ చీరాలలో జేఎన్టీయూకే కాకినాడ ఆధ్వర్యంలో పురుష, మహిళల విభాగంలో వెయిట్ లిఫ్టింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు కళాశాల సెక్రటరీ మనవా రామకృష్ణారావు కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె జగదీష్ బాబు మాట్లాడుతూ జేఎన్టీయూకె కాకినాడ పురుషులు, మహిళల విభాగంలో ఇంటర్ కాలేజ్ టోర్నమెంట్ తో పాటు యూనివర్సిటీ టీం సెలక్షన్ పోటీలను తమ కళాశాలలో నిర్వహించడం గర్వకారణం అన్నారు. ఈ పోటీల్లో పాల్గొనేందుకు జేఎన్టీయూకే పరిధిలోని శ్రీకాకుళం జిల్లా నుండి ప్రకాశం జిల్లా వరకు ఉన్న కళాశాలల విద్యార్థులు పాల్గొంటారన్నారు. అనంతరం కళాశాల వ్యాయామ ఉపాధ్యాయులు, జేఎన్టీయూకె స్పోర్ట్స్ కౌన్సిల్ మెంబర్ అన్నం శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇంటర్ కాలేజ్ గవర్నమెంట్ లో పాల్గొనే విద్యార్థులకు వసతి ఏర్పాట్లతో పాటు భోజన సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. ఈ పోటీలను పర్యవేక్షించేందుకు జేఎన్టీయూకె నుండి పరిశీలకులు విచ్చేస్తారన్నారు. ఈ పోటీల్లో పాల్గొనే విద్యార్థులు ఉదయం 8 గంటల నుండి కళాశాల నుండి ఎలిజిబిలిటీ ఫామ్స్ తో హాజరు కావాలన్నారు.

## రబీ పంటలకు బీమా చేసుకోవాలి

### వ్యవసాయ అధికారి కుమారి



**బల్లికురవ, నవంబర్ 12 (ఆంధ్రపత్రిక):** నక్కబొక్కల పాడు, మళ్ళాయపాలెం గ్రామాలలో పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించబడినది. వ్యవసాధికారి కుమారి మొక్కజొన్న, శనగ పంటలలో యాజమాన్య పద్ధతులు, సస్య రక్షణ గురించి వివరించారు. అలాగే కాంప్లెక్స్ ఎరువులు పై పాటుగా వేయడం వలన ఖర్చు పెరగడమే తప్ప ప్రయోజనం ఉండదని తెలిపారు. కాంప్లెక్స్ ఎరువుల బదులు సూటి ఎరువులు వాడుకోవాలన్నారు. జింక్ ధాతు లోపం రాకుండా దుక్కిలో 20 కిలోల జింక్ సల్ఫేట్ వాడుకోవాల న్నారు. కంది కల్లె దశకు వచ్చిందని ఈ సమయం లో మరుక మచ్చల పురుగు ఆశించి నష్టం కలిగిస్తుందని అప్రమత్తంగా ఉండి సస్యరక్షణ చర్య లు చేపట్టాలని కోరారు. పొగాకు ఆరోగ్యానికి హానికరం కావున సాగు విస్తీర్ణ ం తగ్గించుకొని అపరాలు మొక్కజొన్న సాగుచేసుకోవాలని తెలిపారు. ప్రధా ని మంత్రి ఫసల్ భీమా యోజన ద్వారా రబీ పంటలకు భీమా చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో నక్కబొక్కలపాడు సర్పంచ్ ధూళిపాళ్ళ రామయ్య గ్రామ పెద్దలు ధూళిపాళ్ళ హనుమంతరావు, దర్శి రామస్వామి మరియు వ్యవసాయ సహాయకులు లక్ష్మణ్, సుభాని, పశు సంవర్ధక సహాయకులు పున్నారావు, సరేంద్ర, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

**సంతమాగులూరు, నవంబర్ 12 (ఆంధ్రపత్రిక):** మండల గ్రంథాలయం శాఖ నందు నవంబర్ 14 నుండి 20 వ తేదీ వరకు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు శాఖ పాలకులు విజయభాస్కర్ రెడ్డి తెలిపారు. 14 న గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభోత్సవ పండగ బాలల దినోత్సవం జరుగును.15 న పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేయను, 16 న గ్రంథాలయ ఉద్యమాల్లో పాల్గొన్న ప్రముఖులు ఎస్.ఆర్. రంగనా యకులు, పోతురి నాగభూషణం మొదలైన వారిని స్మరించుట,17 న కవి సమ్మేళనాలు, సెమినార్లు రచయితల గురించి సందేశాల గురించి తెలప టం,18 న విద్యార్థి విద్యార్థులకు చిత్రలేఖనం ఆటల పోటీలు నిర్వహి ంచడం,19 న మహిళలకు వివిధ రకాల పోటీలు, రంగవల్లి, అల్లికలు నిర్వ హించుట, 20 న డిజిటల్ గ్రంథాలయ గురించి విద్యార్థులకు అవగాహన మరియు వారోత్సవాల ముగింపు వేడుకలు జరుగును. కావున ప్రతి ఒక్కరూ ఈ వారోత్సవాల వేడుకల్లో పాల్గొనాలని కోరుచున్నాము.

# రైతు సేవ కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు పూర్తి

### ఏవో షేక్ టిప్పు సుల్తాన్ వెల్లడి



**ఎ. కొండూరు, నవంబర్ 12 (ఆంధ్రపత్రిక):** రైతు సేవ కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎ. కొండూరుమండల వ్యవసాయశాఖాధికారి షేక్.టిప్పుసుల్తాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. మండలం లో ని కోడూరు రైతు సేవ కేంద్రాన్ని సందర్శి ంచిన అనంతరం, ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు రైతు సేవ కేంద్రంలో టెక్నికల్ అసిస్టెంట్, డేటా ఎంట్రీ ఆపరేటర్, వ్యవసాయ సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండాలన్నారు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైతన్నలకు ఉచితంగా గోనెసంచుల సరఫరా, లేబర్ చార్జీల భారం మరియు రవాణా ఖర్చులు కూడా ప్రభుత్వమే భరిస్తుందని తెలియజేశారు. అలాగే రైతన్నల కోసం గోనెసంచులను అన్ని రైతు సేవ కేంద్రాలలో అందుబాటులో ఉంచామన్నారు. కావున వరి పండించిన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ తరగతులను ప్రారంభించిన ఎంపీడీవో ఎంఈఓ



**మైలవరం, నవంబర్ 12: (ఆంధ్రపత్రిక):** మైలవరంలో మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళలకు, యువతకు ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ తరగతులను మండల అభివృద్ధి అధికారి అనురాధ, మండల విద్యా శాఖ అధికారి యల్ బాలు ప్రారంభించారు. మైలవరం ఓల్డ్ స్టూడెంట్స్ ట్రస్ట్ (మోస్ట్), మదర్ థెరీసా చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత కంప్యూటర్, టైలరింగ్, బ్యూటిషియన్ శిక్షణ తరగతులను నూజివీడు రోడ్డు లోని మదర్ థెరీసా చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయం లో ఎంపీడీవో అనూరాధ, ఎంఈఓ బాలు శిక్షణ తరగతులను ఈరోజు ప్రారంభించారు. మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు కోయ సుధ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అనురాధ మాట్లాడుతూ పేద, మధ్య తరగతి మహిళల ఆర్థిక అభివృద్ధికి ఈ శిక్షణలు ఎంతో ఉపయోగపడతాయని, గ్రామీణ ప్రాంతాలలో మహిళలకు నైపుణ్యం, ఉపాధి కల్పనకు ఎలాంటి ఖర్చు లేకుండా ఇలాంటి ట్రైనింగ్ సెంటర్ ఈ ప్రాంతంలో ఉండటం మీ అందరి అదృష్టం అని, దీనిని సద్వినియోగం చేసుకో వాలన్నారు. స్వచ్ఛందంగా సమాజానికి సేవలందించే ట్రస్ట్ నిర్వాహకులకు పూర్తి సహాయ సహకారాలు ఉంటాయన్నారు. మండల విద్యాశాఖ అధికారి బాలు మట్లాడుతూ అనేక విధాలుగా సమాజానికి సేవలందిస్తున్న కోయ సుధ మన ప్రాంతంలో ఉండటం గర్వంగా ఉందన్నారు. మోస్ట్ ట్రస్ట్ పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్ అందించి వారి చదువుకు, భవిష్యత్తు కు బాటలు వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మోస్ట్ అండ్ మదర్ ట్రస్ట్ కోశాధికారులు డి.విజయలక్ష్మి, అమీర్ హంజా, కార్యదర్శి జూలకంటి ప్రసాద్, ఛాంబర్ ఆప్ కామర్స్ అధ్యక్షులు చలవాది మధుసూదన రావు, సభ్యులు దునకా ప్రసాద్, వీరాచారి, సీతారామమ్మ, విజయ్ కుమార్, కోటేశ్వరరావు, ధనలక్ష్మీ, అధికసంఖ్యలో మహిళలు, యవతీ, యువకులు, ట్రైనర్స్ పాల్గొన్నారు.

## ఎ. కొండూరు మండలంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విజిలెన్స్ దాడులు

### నాలుగు లక్షల ఇరువై వేల రూపాయలు జరిమానా



**ఎ. కొండూరు, నవంబర్ 12 (ఆంధ్రపత్రిక):** ఎ. కొండూరు మండలంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విజిలెన్స్ దాడులు, సుమారు నాలుగు లక్షల ఇరవై వేల రూపాయలు జరిమానా.మండలంలో విద్యుత్ వినియోగదారులు గృహాలు,వాణిజ్య సముదాయాలపై విద్యుత్ శాఖ విజిలెన్సు అధికారులు మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీల్లో విజిలెన్స్ ఎస్ ఈ అల్లున్స్ మరియు ఈ ఈ కె.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అధికారులు 43 బృందాలుగా ఏర్పడి 1670 గృహ సర్వీసులు, 319 వాణిజ్య సముదాయాలు మరియు 14 ఇతర సర్వీసులను తనిఖీ చేపట్టారు. వాటిలో 135 సర్వీసులకు అదనపులోడు 206 కే డబ్ల్యుమొత్తానికి రూ 4,12,000/-జరిమానా విధించడం జరిగింది మరియు మీటర్ లేకుండా అనధికారికంగా వాడుచున్న తొమ్మింది మందికి 8465రూపాయలు జరిమానా విధించారు. విద్యుత్ చౌర్యం సామాజిక నేరమని, విద్యుత్ చౌర్యం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎక్కడైనా విద్యుత్ చౌర్యం జరిగినట్లయితే ఈ క్రింది. ఫోన్ నెంబర్లకు 9440 812362. 9440812363, 8331014951 సమాచారం ఇవ్వాల్సిందిగా కోరారు. ఈ విద్యుత్ విజిలెన్స్ తనిఖీల్లో నూజివీడు ఈఈ ఏ. సత్యనారా యణ, తిరువూరు డిఈఈ పి. రామకృష్ణ,కంభంపాడు ఏఈ. పి.నాగరాజు నూజి వీడు డివిజన్ పరిధిలోని డి ఈ ఈ లు ఏఈలు, జేఈ పాల్గొన్నారు.

## కుటుంబ సలహా కేంద్రంను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆర్డిఓ కె.మాధురి



**తిరువూరు, నవంబర్ 12(ఆంధ్రపత్రిక):** తిరువూరు పట్టణం రాజుపేట లోని కుటుంబ సలహా కేంద్రంను తిరువూరురెవెన్యూ డివిజనల్ అధికారి కె.మాధురి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కుటుంబ సలహా కేంద్రంలో నివసించే వివిధ రాష్ట్రాల నుండి వచ్చి అక్కడ ఉంటున్నవారితో మాట్లాడి వారికి అందుతున్న మౌలిక సదుపాయాలను స్వయంగా అడిగి తెలుసుకొని నిర్వాహకులకుపలు సలహాలు. సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్.సీడీపీవో జి సత్యవతి మరియు ఐసీడీఎస్ అధికారులు పాల్గొన్నారు.

# పశ్చిమకు వెలంపల్లి చేసిందేమీ లేదు

### బిజెపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ ధ్వజం



**విజయవాడ పశ్చిమ, నవంబర్ 12,(ఆంధ్రపత్రిక):** పశ్చిమ నియోజకవర్గం అభివృద్ధికి మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు చేసినదేమీ లేదని ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ ఎద్దేవాచేశారు. మంగళవారం భవానిపురం లోని ఎన్డీఏ కార్యాలయంలో ఇటీవల ఎన్డీఏ కూటమిలో చేరిన కార్పోరేటర్లతో కలిసి అడ్డూరి శ్రీరామ్ మీడియా సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ శాసనసభ్యులు సుజనా చౌదరిని విమర్శించే అర్హత , స్థాయి శ్రీనివాస్ కు లేవన్నారు. శాసన సభ్యునిగా మంత్రిగా పనిచేసిన వెలంపల్లి ప్రతి పనికి ఒక రేటు కట్టి అవినీతి చక్రవర్తిగా మారి వందలకోట్ల సంపదను దోచుకున్నాడని ధ్వజమెత్తారు. ప్రజా సమస్యలను ఏమాత్రం పట్టించుకోలేదని విమర్శించారు. తెలుగుదేశం సీనియర్ నాయకులు మైలవరపు దుర్గారావు మాట్లాడుతూవెలంపల్లి కష్టం కట్టకపోతే అభివృద్ధి పనులను కూడా అడ్డుకుంటారని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వంలో, సుజనా చౌదరి నాయకత్వంలో పశ్చిమ లోని ప్రజలు, వ్యాపారస్తులు స్వేచ్ఛగా, సజావుగా తమ వ్యాపారాలను నిర్వహించుకుంటున్నారని తెలియజేశారు.లేబర్ కాలనీ ఇండోర్ స్టేడియం పూర్తి చేయలేని అసమర్థ మాజి ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాస్ అని అన్నారు. స్టేడియం నిర్మాణ పనుల్లో మేయర్ భాగ్యలక్ష్మి తో కలిసి కాంట్రాక్టర్లను బెదిరించి దోచుకోవాలని చూశారని, అందువల్లే లేబర్ కాలనీ ఇండోర్ స్టేడియం పూర్తి కాలేదని చెప్పారు. ఇటీవల పశ్చిమ నియోజకవర్గంలో వరదలు సంభవించినప్పుడు వెలంపల్లి ఎక్కడ దాక్కున్నాడని ప్రశ్నించారు. సుజనా చౌదరి నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ బాధితులకు బాసటగా నిల బడ్డారని చెప్పారు.టిడిపి కార్పోరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు (చంటి) మాట్లాడుతూ తన సామాజిక వర్గానికి న్యాయం చేసుకుంటూ ఇతరులను ప్రజా ప్రతినిధులను అనేక ఇబ్బందులకు గురి చేస్తూ అభివృద్ధికి అడ్డంపడ్డ వెలంపల్లి ని నియోజకవర్గ ప్రజలు తన్ని తరిమేశారన్నారు.కార్యక్రమంలో కార్పొరేటర్లు గుడివాడ నరేంద్ర రాఘవ, మహాదేవ అప్పాజీ, అత్తులూరి ఆదిలక్ష్మి పెదబాబు, మైలవరపు కృష్ణ, అర్షద్, మైలవరపు దుర్గారావు రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

# మాగుంట శ్రీనివాస రెడ్డి తనయుడు మాగుంట రాఘవ రెడ్డి జన్మ దినోత్సవ వేడుకలు





**ఒంగోలు, నవంబర్ 12,(ఆంధ్రపత్రిక):**అపర భగీరథులు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాస రెడ్డి తనయుడు మాగుంట రాఘవ రెడ్డి జన్మ దినోత్సవ వేడుకలు ప్రకాశం జిల్లా కంభం మండలం లో యస్ ఆర్ ఐ సయ్యద్ రఫి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సయ్యద్ రఫి మాట్లాడుతూ రాబోయే కాలానికి మాగుంట రాఘవ రెడ్డి ప్రజా జీవితంలో వచ్చి ప్రజలకు మరింత సేవలు చేసి మంచి కీర్తి ప్రతిష్టలు గడించాలని అల్లాహ్ ను దువాచేస్తున్నాము. ఈ కార్యక్రమంలో టి డి పి సీనియర్ నాయకులు ఖాదరి మరియు కంభం ముస్లిం మైనారిటీల నాయకులు జెడి బాబు, మాజి యం పి టి సి ఖాదర్ హుస్సేన్, బి సి సెల్ నాయకులు చమన్ , కంభం మండలం మైనా రిటీల సెల్ మహబూబ్ బాషా మరియు కాకర్ల పిచ్చయ్య, బి యస్ యన్ ఎల్ బేగ్, గొట్టె ముక్కల వెంగన్న తదితరులు పాల్గొని కందులా పురం సెంటర్ లో కేక్ కట్ చేసి అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరింటెండెంట్ ద్వారా పేషెంట్స్ కి బ్రెడ్ లు, పండ్లు పంపిణీ చేయడం జరిగింది.

# ఘనంగా మాగుంట రాఘవరెడ్డి పుట్టినరోజు వేడుకలు

### విద్యార్థులకు బోధనా సామాగ్రి పంపిణీ



**ఒంగోలు, నవంబర్ 12,(ఆంధ్రపత్రిక):**ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాస్ రెడ్డి తనయులు మాగుంట రాఘవ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మూలగుంటపాడు గ్రామానికి చెందిన మాగుంట రాఘవ రెడ్డి యూత్ ఫోర్స్ మోటుపల్లి కిషోర్ ఆధ్వర్యంలో ఆవులవారి పాలెం అంగన్వాడి కేంద్రంలో చిన్నారుల మధ్య పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.అనంతరం విద్యార్థులకు అవసరమైన విద్యా సామాగ్రిని అందజేశారు.ఈ సందర్భంగా మోటుపల్లి కిషోర్ మాట్లాడుతూ గత కొన్ని దశాబ్దాలుగా పలు సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న మాగుంటి కుటుంబ సభ్యులైన రాఘవ రెడ్డి పుట్టినరోజు వేడుకలు చిన్నారుల మధ్య జరుపు కోవడం ఆనందంగా ఉందన్నారు. అంగన్వాడి సిబ్బంది అభ్యర్థన మేరకు మండలంలోని అంగన్వాడి కేంద్రాలకు అవసరమైన బోధనోపక రణాలు, మౌలిక వసతులు విషయంలో రాఘవరెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లి తమ వంతు సహకారం అందిస్తామని అన్నారు.కార్యక్రమ నిర్వాహకులు జూని యర్ న్యాయవాది పంతగాని వెంకటేశ్వర్లు మరియు సింగరాయకొండ అప్డే ట్స్ వారు మండలంలోని అంగన్వాడి చిన్నారులకు టీచింగ్ లెర్నింగ్ మెటీరి యల్ సమకూర్చుటకు ప్రయత్నం చేస్తున్నామన్నారు.కార్యక్రమంలో, అంగ న్వాడి సూపర్వైజర్ రిజ్వాన, మోటుపల్లి శ్రీకాంత్ ముళ్ళపూడి సత్యనారా యణ, హరిబాబు మరియు మాగుంట యూత్ ఫోర్స్ పాల్గొన్నారు.

# రోటరీ ఆధ్వర్యంలో విభిన్న ప్రతిభావంతులకు అన్నదానం



**అద్దంకి నవంబరు12( ఆంధ్రప్రతిక):** రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో సీనియర్ రోటేరియన్ పట్టణ ప్రముఖులు బిజ్జం వెంకట కృష్ణారెడ్డి బి వి కె 55 వ పుట్టినరోజు సందర్భంగా చైతన్య బధిరుల పాఠశాలలోని విద్యార్థులకుఅన్నదానం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షుడు చప్పిడి వీరయ్య మాట్లాడుతూ దైవస్వరూపులైన విభిన్న ప్రతీభావంతులైన పేద విద్యార్థులమధ్య పుట్టినరోజు జరుపుకోవటం ఎంతో ప్రశాంసనీయమని కృష్ణారెడ్డి వ్యాపారరంగంతో పాటు సేవరంగంలోకూడా ముందుంటారని పేర్కొన్నారు కార్యక్రమం అనంతరం బివి కృష్ణారెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి శాలవతో సత్కరించడం జరిగినది.ఈ కార్యక్రమంలో చుండూరి మురళీ సుధాకరరావు మలాది శ్రీనివాసరావు బి.వి కృష్ణారెడ్డి డాక్టర్ ఉబ్బా దేవపాలన సందిరెడ్డి శ్రీనివాసరావు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం చైర్మన్ ఊటుకూరు రామకోటేశ్వరావు ఏ జి పి యరమోతు రమేష్ బాబు కొల్లి సురేంద్రబాబు కూకట్ల సుబ్బారావు లేవీప్రసాద్ సురేంద్ర ప్రిన్సిపాల్ ఆరోగ్యం కొల్లా భువనేశ్వరి అంజాద్ భాషా తదితరులు పాల్గొన్నారు .

# ప్రజలపై భారాలేస్తున్న ప్రభుత్వాలు



**మంగళగిరి, నవంబర్ 12 (ఆంధ్రపత్రిక):** రాష్ట్రంలో పరిపాలన చేసిన గత వైసిపి ప్రభుత్వం, ప్రస్తుత టిడిపి కూటమి ప్రభుత్వం ప్రజలపై భారాలు వేస్తూ పరిపాలన కొనసాగిస్తున్నాయని సిపిఎం సీనియర్ నాయకులు జెవి రాఘవులు అన్నారు. మంగళవారం మంగళగిరి పట్టణంలో న్యూ ఇండియా హోటల్ సెంటర్లో పట్నంలో రెండు రోజుల పాటు జరిగే ప్రజా పోరు ప్రచార యాత్రను ప్రారంభించి ప్రసంగించారు. గత వైసిపి ప్రభుత్వం ప్రజలపై భారాలు వేసిందని, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు టిడిపి ప్రజలకు అనేక వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిందని అన్నారు. వచ్చిన వెంటనే ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు జరిపే చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. ఉచిత ఇసుక పథకాన్ని అమలు చేయడం లేదని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజలపై నిత్యవసర వస్తువుల ధరలు పెంచుతూ బారాల మోపుతుందని విమర్శించారు. జెమిని ఎన్నికల పేరుతో రాష్ట్రాల హక్కులను హరించే విధంగా విధానాలను రూపొందిస్తుందని విమర్శించారు. సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ ఎస్ చెం గయ్య మాట్లాడుతూ మంగళగిరి పట్టణ పరిసర ప్రాంతాల్లో ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. పేద ప్రజలు అనేక ప్రాంతాలలో ఇల్లు వేసుకొని నివాసముంటున్న వారికి ఇళ్ల పట్టాలు ఇస్తామని చెప్పి మంత్రి నారా లోకేష్ వాగ్దానం చేసినప్పటికీ అమలుకు నోస్కోలేదని విమర్శించారు. ఇళ్ల పట్టాలు ఇవ్వడానికి అనేక నిబంధనలు చూపిస్తున్నారని విమర్శించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేస్తామని చెప్పి ఇంతవరకు ప్రణాళిక విడుదల చేయలేదని అన్నారు.

గత ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రభుత్వానికి ప్రజలపై భారాలు మోపి దానిలో ఎలాంటి తేడా లేదని విమర్శించారు. ప్రజలను మోసం చేసే దానిలో రెండు పార్టీలు ఒకటేనని అన్నారు. ఇప్పటికైనా ప్రజల గ్రహించి పాలకులు చేసే మోసాలపై ఆలోచించి ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారానికై ఈనెల 14వ తేదీన మంగళగిరి కార్పొరేషన్ కార్యాలయం వద్ద జరిగే ధర్నా కార్యక్రమాన్ని ప్రజలు జయప్రదం చేయాలని కోరారు. ప్రజా పోరు యాత్ర రత్నాల చెరువు, పాత మంగళగిరి, భార్గవ్ పేట, గోపాలకృష్ణ సెంటర్, పార్క్ రోడ్డు తదితర ప్రాంతాల్లో జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి వై కమలాకర్, సిపిఎం సీనియర్ నాయకులు పి బాలకృష్ణ, సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాలాజీ పాల్గొన్నారు.

# శామ్‌సంగ్ ఫ్యూచర్-టెక్ స్కిల్స్‌లో 3,500 మందికి శిక్షణ




**విజయవాడ , నవంబర్ 12,(ఆంధ్రపత్రిక):** శామ్‌సంగ్ ఇండియా 2024 సంవత్సరానికి శామ్‌సంగ్ ఇన్నోవేషన్ క్యాంపస్ ప్రోగ్రామ్ కింద 3,500 మంది విద్యార్థుల సర్టిఫికేషన్‌ను పూర్తి చేసింది. భారత ప్రభుత్వం యొక్క స్కిల్ ఇండియా, డిజిటల్ ఇండియా కార్యక్రమాలకు అనుగుణంగా, శామ్‌సంగ్ ఇన్నోవేషన్ క్యాంపస్ యువతకు ఏఐ, ఇంటర్నెట్ ఆఫ్థింగ్స్, బిగ్ డేటా, కోడింగ్, ప్రోగ్రామింగ్ వంటి అధిక డిమాండ్ ఉన్నసాంకేతిక రంగాలలో శిక్షణ ఇవ్వడం ద్వారా వారి ఉపాధిని మెరుగుపరచడంపై దృష్టి సారిస్తుంది. శామ్‌సంగ్ ఫ్లాగ్‌షిప్ సీఎస్ఆర్ చొరవ 2023లో 3,000 మంది విద్యార్థులను చేర్చుకోవడం నుండి 2024లో 3,500 మంది విద్యార్థులను చేర్చుకోవడం ద్వారా తన పరిధిని విస్తరించింది.

## టెస్ట్ ద ఎపిక్ కేఎఫ్‌సీలో విజయ్ దేవరకొండ




**విజయవాడ , నవంబర్ 12,(ఆంధ్రపత్రిక):** యాక్షన్ స్టార్ విజయ్ దేవరకొండ భారతదేశంలోని అత్యంత ఎపిక్ కేఎఫ్‌సీలో తనకు ఇష్టమైన క్రిస్పీ చికెన్‌ను టేస్ట్ చేస్తూ కనిపించారు. రాబోయే తన సినిమా కోసం అంతర్జాతీయ యాక్షన్ డైరెక్టర్‌తో కలిసి పనిచేస్తున్న ఆయన, తన తాజా ఎపిక్ ఫుడ్ అడ్వెంచర్‌కు సంబంధించి పలు చిత్రాలను ఇన్‌స్టాగ్రామ్‌లో తన అభిమానుల కోసం పంచుకున్నారు. తన వరుస చిత్రాలు ఉన్న పోస్టులో, భూమి నుంచి పలు అడుగుల ఎత్తులో ఎగురుతున్న హాట్ ఎయిర్ బెలూన్‌లో ప్రయాణిస్తూ విజయ్ కనిపించారు. చిక్ బ్లాక్ షర్ట్, తెల్లటి లెనెన్ ప్యాంటు, లేత గోధుమరంగు బీనీ ధరించి, ఐకానిక్ హాట్ అండ్ క్రిస్పీ చికెన్ బకెట్, క్లాసిక్ అమెరికన్ జింగర్‌తో సహా కేఎఫ్‌సీ మెనూను నుంచి తనకు ఇష్టమైన వాటిని ఆస్వాదిస్తూ విజయ్ కనిపించారు.

## బాదంతో రక్తంలో చక్కెర స్థాయిల నిర్వహణ



**విజయవాడ , నవంబర్ 12,(ఆంధ్ర పత్రిక):** మనం తినే ఆహారం ద్వారా సమర్థవంతమైన మధుమేహ నిర్వహణ చేయటం సాధ్యమవుతుంది. బాదం వంటి పోషకమైన ఆహారాలు చేర్చడం ఇందులో కీలకమైనది. ఇందులో రక్తంలో చక్కెర స్థాయిలను నిర్వహించడానికి సహాయపడే ప్రోటీన్, అసంతృప్త కొవ్వులు, డైటరీ ఫైబర్ వంటి 15 ముఖ్యమైన పోషకాలు ఉంటాయి. టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారిలో బ్లడ్ షుగర్ నియంత్రణను మెరుగుపరచడానికి, కార్బోహైడ్రేట్ అధికంగా ఉన్న ఆహారంలో బ్లడ్ షుగర్ ప్రభావాన్ని తగ్గించటానికి తోడ్పడుతుంది. ఈ ప్రపంచ మధుమేహ దినోత్సవం నాడు రక్తంలో చక్కెర స్థాయిలను నిర్వహించడంలో, మొత్తం ఆరోగ్యానికి తోడ్పడేందుకు మన ఆహారంలో బాదం వంటి పోషకాలు కలిగిన ఆహారం చేర్చుకుందాం.

## రహదారి మధ్యలో విగ్రహాలు ఏర్పాటు చేయరాదు: బి.ఎస్.పి



**బాపట్ల/అద్దంకి,నవంబర్12( ఆంధ్రపత్రిక):** బాపట్ల మున్సిపాలిటీ పరిదిలో నేషనల్ హైవే చట్టం ప్రకారం జాతీయ రహదారి మధ్యలో విగ్ర హాలు ఏర్పాటు చేయకూడదని సుప్రీంకోర్టు ఉత్తర్యులు ఇచ్చింది అన్నారు వీటి ప్రకారం బాపట్ల మున్సిపాలిటీ కమిషనర్ రఘునాథ రెడ్డికి బహుజన సమాజ్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాగిత కోటేశ్వరావు తెలిపారు ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గుదే రాజారావు మాల మహానాడు అధికార ప్రతినిధి శీలం రోజన్ బాబు నేషనల్ హ్యూమన్ రైట్స్ ఉపాధ్యక్షులు అమ్మేశ్వరరావు కొండేటి వేణు పాల్గొన్నారు .

## అగ్ని ప్రమాద బాధితులకు అట్లూరి చారిటబుల్ ట్రస్ట్ సహాయం



**ఆగిరిపల్లి, నవంబర్ 12 (ఆంధ్రపత్రిక):** అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలిన బాధిత కుటుంబ సభ్యులకు అట్లూరి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అట్లూరు రవీంద్ర ఆపన్న హస్తం అందించారు. స్థానిక హరిజనవాడలో ఈనెల 6న జరిగిన విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ప్రమాదంలో కుటుంబ సభ్యులు కట్టుబట్టలతో మిగిలారు. దీంతో అట్లు రవీంద్ర స్థానిక దేశం పార్టీ నేతలతో మనతో వంట పాత్రలు, దుస్తులు, బియ్యం, నిత్యవసర సరుకులు అందించారు. ఈ కార్యక్రమంలో ఆగిరిపల్లి మాజీ సర్పంచ్ సగ్గుర్తి రమేష్ బాబు, చౌటపల్లి విక్టర్ బాబు, కాజా రామారావు కెపి రాజబాబు తదితరులు ఉన్నారు.

# ఆంధ్రపత్రిక కథనానికి స్పందన

## డెల్టా హాస్పటల్ ఆరోపణలపై విచారణ జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ....

**రాజమహేంద్రవరం, నవంబరు 12 (ఆంధ్రపత్రిక):** డెల్టా ఆసుపత్రి నిర్లక్ష్యం వల్లే జిల్లా పంచాయితీ అధికారి (డిపివో) మృతి చెందాడంటూ డిపివో కుటుంబ సభ్యులతో పాటు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో ఉన్న కొందరు ప్రభుత్వ గెజిటెడ్ అధికార్లు జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదుచేశారు. ఈ మేరకు ఆంధ్రపత్రిక దినపత్రికలో ఈనెల 2వ తేదీ శనివారం....డెల్టా నిర్లక్ష్యం వల్లే జిల్లా పంచాయితీ అధికారి మృతి...అనే శీర్షికపై కథనం ప్రచురితమైన సంగతి విదితమే. ఈ కథనంపై స్పందించిన జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి డెల్టా ఆసుపత్రిపై వచ్చిన ఆరోపణలపై విచారణ నిర్వహించాలంటూ ఉత్తర్వులు జారీచేశారు. ఈ మేరకు ఈనెల 16వ తేదీ ఉదయం 11గంటలకు స్థానిక డెల్టా ఆసుపత్రిలో విచారణ నిర్వహిస్తున్నట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ విచారణకు జిల్లా వైద్యాధికారి, డాక్టర్ ఎన్టీఆర్ వైద్యసేవ జిల్లా సమన్వయకర్తతో పాటు ఆసుపత్రి వైద్యులు, అధికారులతో పాటు డెల్టా ఆసుపత్రిపై ఫిర్యాదు చేసిన డిపివో కుటుంబ సభ్యులు హాజరుకావాలని కలెక్టర్ జారీచేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

అసలు డెల్టా ఆసుపత్రిపై వచ్చిన ఆరోపణలు ఏంటంటే.....**వివరాల్లోకి వెళితే....**

డెల్టా ఆసుపత్రి నిర్లక్ష్యం వల్లే జిల్లా పంచాయితీ అధికారి (డిపివో) మృతి చెందాడంటూ డిపివో కుటుంబ సభ్యులతో పాటు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో ఉన్న కొందరు ప్రభుత్వ గెజిటెడ్ అధికారులైన జడ్పీ సీఈవో ( కాకినాడ జిల్లా), పెద్దాపురం డిఎల్‌పివో (కాకినాడ జిల్లా), రాజమండ్రి రూరల్ ఎంపీడీవో (తూర్పు గోదావరి జిల్లా)తో పాటు గండేపల్లి (కాకినాడ జిల్లా), కపిలేశ్వరపురం, కొత్తపేట (కోనసీమ జిల్లా), రాజమండ్రి రూరల్ పంచాయతీ విస్తరణాధికారి (తూర్పు గోదావరి జిల్లా)లు కూడా జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదుచేశారు. తూర్పు గోదావరి జిల్లా పంచాయతీ అధికారి (డిపివో)గా పనిచేసిన బొబ్బరాడ శ్రీనివాసరావు మరణానికి డెల్టా ఆసుపత్రి నిర్లక్ష్యమే కారణమంటూ జిల్లా స్థాయి గెజిటెడ్ అధికారులు అందరూ కలిసి జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదుచేశారు.

డెల్టా ఆసుపత్రి నిర్లక్ష్యంపై జిల్లా కలెక్టర్‌కి ఇచ్చిన ఫిర్యాదు సారాంశం ఏంటంటే.....

గౌరవనీయులైన సర్/మేడమ్,

హృద్రోగి అయిన మా నాన్న బొబ్బరాడ శ్రీనివాసరావు మరణానికి దారితీసిన రాజమండ్రిలోని డెల్టా ఆసుపత్రిలో నిర్లక్ష్యం మరియు సరైన నిర్వహణ గురించి అధికారికంగా మీ దృష్టికి తీసుకురావడానికి నేను వ్రాస్తున్నాను. ఆసుపత్రిలో జరిగిన సంఘటన తీవ్రమైన ఉల్లంఘన మరియు ఆసుపత్రి మరియు నివారించదగిన నష్టానికి కారణమైన వారిపై తగిన చర్య తీసుకోవాలని నేను అభ్యర్థిస్తున్నాను.

16/10/2024న, మా నాన్నకు గుండెలో అసౌకర్యం కలగడం ప్రారంభించింది, మేము వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాము. అక్కడ అతనికి భారీ పక్షవాతం వచ్చినట్లు ఈసిజీ నిర్ధారించింది.ప్రభుత్వాసుపత్రిలోని వైద్యులు అతడిని స్థిరీకరించి అత్యవసర మందులు అందించగా, మరింత ప్రత్యేక చికిత్స కోసం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించాలని వారు మాకు సూచించారు. మేము మా నాన్నను తెల్లవారుజామున 2 గంటలకు డెల్టా ఆసుపత్రికి తీసుకెళ్లాము. అతని పరిస్థితి అత్యవసరమైనప్పటికీ, అతనిని వెంటనే ఐసియులో చేర్చడానికి బదులుగా, ఆసుపత్రి సిబ్బంది అతన్ని అత్యవసర గది (ఇఆర్) లో ఉంచారు మరియు మేము అతని ఆధార్ కార్డును అందించే వరకు అతనిని చేర్చడానికి ఆలస్యం చేసారు. దాదాపు గంటపాటు జరిగిన ఈ ఆలస్యం, నా తండ్రి క్రిటికల్ స్టేట్‌లో ఉన్నప్పటికీ, తక్షణ సంరక్షణ అవసరం అయినప్పటికీ సంభవించింది. అత్యవసర సమయంలో ప్రాణాలను రక్షించే చికిత్సకు సంబంధించిన డాక్యుమెంటేషన్‌పై ఆసుపత్రి దృష్టి ఆమోదయోగ్యం కాదు. మేము ఆధార్ కార్డును తయారు చేసిన తర్వాత మాత్రమే అతను చివరకు ఐసియులో చేర్చబడ్డాడు మరియు తదుపరి దశ చికిత్సను ప్రారంభించడానికి ముందు అత్యవసర ఔషధాల ప్రభావాల కోసం వారు ఉదయం 5 గంటల వరకు వేచి ఉండవలసి ఉంటుందని మాకు తెలియజేయబడింది. ఐసియులో చేరిన తర్వాత, మేము 30 నిమిషాల్లో మా నాన్నగారి మునుపటి వైద్య రికార్డులను తిరిగి పొందాము. అయితే, మేము మా నాన్న గుండె పరిస్థితి మరియు వైద్య చరిత్ర గురించి ముఖ్యమైన సమాచారాన్ని డ్యూటీ డాక్టర్‌కి అందించడానికి ప్రయత్నించినప్పుడు, డాక్టర్ మమ్మల్ని కలవడానికి నిరాకరించారు. అతని పరిస్థితి విషమంగా ఉన్నప్పటికీ సిబ్బంది ఎలాంటి ప్రయత్నం చేయలేదు. ఈ ముఖ్యమైన నేపథ్య సమాచారాన్ని సేకరించడానికి, ఇది అతని చికిత్సకు మార్గనిర్దేశం చేయగలదు. ఈ సమయంలో అతని పరిస్థితి మరియు కుటుంబ సభ్యులపై ఎలాంటి అప్‌డేట్‌లు అందించబడలేదు. మమ్మల్ని ఇంకా ఇబ్బంది పెట్టింది ఏమిటంటే, అడ్మిషన్ సమయంలో, కార్డియాలజిస్ట్ అందుబాటులో లేరని మాకు సమాచారం లేదు. మాకు చెప్పినట్లయితే, మేము వెంటనే ప్రత్యేక చికిత్స అందించగల మరొక ఆసుపత్రిలో చికిత్స పొందుతాము. మా నాన్నగారు మరణించిన తర్వాత, మేము అందించిన చికిత్స గురించి ఆరా తీసి, 2డి ఎకో వంటి క్లిష్టమైన పరీక్షలు నిర్వహించబడ్డాయా అని అడిగినప్పుడు, వారు కేస్ షీట్‌ను తిరిగి పొందే వరకు మమ్మల్ని కేవలం ఒక నిమిషం వేచి ఉండమని అడిగారు. అయితే, వారు తిరిగి రావడానికి దాదాపు 15-20 నిమిషాలు పట్టింది, ఆ సమయంలో వారు తాళం వేశారు. ఈ ఆలస్యం సమయంలో వారు నివేదికలను రూపొందించారని మాకు స్పష్టమైంది, ఎందుకంటే వారు సమర్పించిన కేస్ షీట్ చివరికి ఏమి జరుగుతుందో దానికి అనుగుణంగా లేదు. మమ్మల్ని తప్పుదారి పట్టించడానికి మరియు తప్పుడు డాక్యుమెంటేషన్‌ను సృష్టించే ఈ ప్రయత్నం అనైతికమైనది మాత్రమే కాదు, మా అన్యాయాన్ని మరింత లోతుగా చేసింది. స్ట్రోక్ పేషెంట్లకు అవసరమైన థ్రాంబోలిసిస్ ప్రక్రియను ఎందుకు నిర్వహించలేదని మేము ప్రశ్నించగా, ప్రభుత్వ ఆసుపత్రిలో బ్లడ్ థిన్నర్‌లను అందించినందున, చికిత్సను కొనసాగించలేమని ఆసుపత్రి సిబ్బంది పేర్కొన్నారు. ఇతర కార్డియాలజిస్టులతో సంప్రదించిన తర్వాత, ఇది ఖచ్చితమైనది కాదని మేము తెలుసుకున్నాము థ్రాంబోలిసిస్ ఇప్పటికీ నిర్వహించబడవచ్చు. ఈ తప్పుడు సమాచారం మరియు అవసరమైన ప్రక్రియను అమలు చేయడంలో వైఫల్యం నా తండ్రి కేసును స్థూలంగా తప్పుగా నిర్వహించడాన్ని ప్రతిబింబిస్తుంది. ఆసుపత్రి యాజమాన్యంతో రెండు గంటలకు పైగా తీవ్ర చర్చలు జరిపిన సూపరింటెండెంట్ సరైన ప్రోటోకాల్‌లు పాటించలేదని అంగీకరించారు.

గాయానికి అవమానాన్ని జోడించ డానికి, మేము జవాబుదారీతనం కోసం అడిగినప్పుడు, వారు మా ఆందోళనలను తోసిపుచ్చారు, మా ప్రశ్నలను మరియు దుఃఖాన్ని "ఉద్రేకం"గా పేర్కొన్నారు. మా నాన్నగారి మరణానంతరం మా బాధను, నష్టాన్ని నిర్మొహమాటంగా చెప్పుకోవడం చాలా బాధాకరం మరియు అగౌరవపరిచేది. డెల్టా హాస్పిటల్ యొక్క చర్యలు-చికిత్సలో జాప్యం, సరైన వైద్య ప్రోటోకాల్స్ లేకపోవడం, కార్డియాలజిస్ట్ అందుబాటులో లేకపోవడం మరియు వారి రికార్డుల కల్పన- మా నాన్నగారి పరిస్థితి మరింత దిగజారడంలో మరియు చివరికి అతని మరణంలో ముఖ్యమైన పాత్ర పోషించిందని స్పష్టమైంది.

సరైన విధానాల పట్ల వారి కఠోరమైన నిర్లక్ష్యం మరియు వాటిని కప్పిపుచ్చడానికి వారి ప్రయత్నాలు నిర్లక్ష్యం మాకు చాలా బాధ కలిగించింది. యాజమాన్యం మరియు యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని మేము గట్టిగా కోరుతున్నాము.

ఈ ఫిర్యాదుపైనే జిల్లా కలెక్టర్ విచారణకు ఆదేశాలు జారీచేశారు. అయితే ఈనెల 16వ తేదీన జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి (డిఎంహెచ్‌వో) ఆసుపత్రి యాజమాన్యం ఒత్తిళ్ళకు తలొగ్గకుండా పారదర్శకంగా విచారణ నిర్వహించాలని డిపివో కుటుంబ సభ్యులతో పాటు జిల్లాలోని కొంత మంది ప్రభుత్వ గెజిటెడ్ అధికారులు కోరుతున్నారు.



## బహిరంగ మలవిసర్జన ద్వారా వ్యాధులు వచ్చే ప్రమాదం

**వేపాడ, నవంబర్ 12 (ఆంధ్రపత్రిక):** బహిరంగ మలవిసర్జన ద్వారా ప్రజలకు వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని ఎంపీడీవో సూర్యనారాయణ అన్నారు.మండలంలోని జాకేరు గ్రామంలో జరుగుతున్న శానిటేషన్ సర్వే,హౌస్ హెూల్డ్ జియో లొకేషన్ సర్వే,ఎన్.పి.సి.ఐ అప్డేట్ కార్యక్రమాలను ఆయన మంగళవారం పరిశీలించారు. గ్రామంలో మరుగుదొడ్ల నిర్మాణంలో ఉన్నవి,పూర్తయినవి, వినియోగంలో ఉన్నవి తదితర అంశాలను సర్వే చేసి త్వరితగతిన నివేదిక సమర్పించాలని సిబ్బందికి ఆదేశించారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు బహిరంగ మలవిసర్జన చేయకుండా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. సచివాలయ, పంచాయతీ,వైద్య సిబ్బంది సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని సిబ్బందికి పలు సూచనలు, సలహాలు చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు బుద్ధ అప్పలనాయుడు,పంచాయతీ కార్యదర్శి ప్రభుదాసు,ఎమ్.ఎల్.హెచ్.పి గమ్య,వి. ఎ.ఎ భవాని,డిజిటల్ అసిస్టెంట్ దివాకర్ తదితర సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి సూర్య ఘర్‌పై అవగాహన సదస్సు

**మొగల్తూరు, నవంబర్ 12 (ఆంధ్రపత్రిక):** పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం డివిజన్ విద్యుత్ శాఖ కార్యాలయ పరిధి నరసాపురం పట్టణంలో ప్రధానమంత్రి సూర్యగర్ యోజన పథకంలో విద్యుత్ విని యోగదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ పథకంలో విద్యుత్ వినియోగదారులకు కలిగే లాభాలను, మరియు విద్యుత్ ఆదాపై సదస్సులో విద్యుత్ శాఖ ఎస్. ఈ రఘునాథ్ బాబు, నరసాపురం డివిజన్ విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కొల్లాబత్తుల మధు కుమార్‌లు వివరించారు. తొలుతుగా ప్రధానమంత్రి సూర్యగర్ యోజన బ్రోచర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి ఓంకార్, నరసాపురం పట్టణ ఏఈ జగన్నాధపు ప్రభాకర్, నరసాపురం రూరల్ మండల ఏఈ కొల్లి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## సీఎంని మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

**అరకులోయ.నవంబరు 12 (ఆంధ్రపత్రిక):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్ నూతన చైర్మన్‌గా నియమించబడిన కిడారి శ్రావణ్ కుమార్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాకు రాష్ట్ర గిరిజన కో ఆపరేటివ్ కార్పొరేషన్‌ను ప్రగతి పథంలో నడిపించడానికి కృషి చేస్తానని జీసీసిని మరింతగా అభివృద్ధి చేయడాని కృషి చేస్తానని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ విలేకరులకు ఫోన్లో మాట్లాడుతూ తెలియజేశారు. ఆయన మరి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రికి ఎప్పుడు నేను నా కుటుంబం రుణపడి ఉంటామని తెలపాడు.

## వైభవంగా పార్వతి పరమేశ్వరుల కళ్యాణం

**అనపర్తి, నవంబర్ 12 (ఆంధ్రప్రత్రిక):** స్థానిక పాత ఊర్లోని శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి దేవాలయంలో అత్యంత వైభవంగా శివపార్వతుల కళ్యాణం పెదపర్తి చెందిన యలమంచిలి ప్రసాద్ శర్మ బ్రహ్మత్వంలో కామేష్ శర్మ ప్రకాష్ శర్మ కాళీ శర్మ సతీష్ శర్మ ఆధ్వర్యంలో వహించి కళ్యాణం నిర్వహించారు. కళ్యాణ కర్తలుగా ప్రముఖ షుగర్ వైద్య నిపుణులు తాడి రామ గుర్రెడ్డి శ్రీమతి లక్ష్మీ లలిత రాణి చిరంజీవి విశేష్ రెడ్డి కుటుంబ సభ్యులు వేదమంత్రాల మధ్య కళ్యాణ విశిష్టతతో ముత్యాల తలంబ్రాలతో సన్నాయి మేళాలతో ఈ కళ్యాణ నిర్వహించుకున్నారు. తొలుత శివాలయ ప్రాంగణంలో డాక్టర్ రామగుర్రెడ్డి దంపతుల్ని దేవస్థానం ఘనంగా సత్కరించారు. ఇటీవల చెన్నైలో ఫెలోషిప్ ఆఫ్ ది కామన్ వెల్త్ మెడికల్ అసోసియేషన్ అవార్డు అందుకున్న శుభ తరుణంలో అనపర్తి శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి దేవస్థాన చైర్మన్ పోతంశెట్టి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వైద్యరంగంలో ఆయన చేసిన సేవల్ని ఆయన అందుకున్న అవార్డుల్ని కొనియాడుతూ ఘనంగా పూలమాలలు శాలువా జ్ఞాపకతో సత్కరించారు.అధిక సంఖ్యలో భక్తులు అభిమానులు పాల్గొన్నారు. అనంతరం స్వామివారి దర్శించుకుని స్వామివారి తీర్థప్రసాదల స్వీకరించారు.

## రామన్నపాలెం శ్రీ భక్తాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

**మొగల్తూరు, నవంబర్ 11 (ఆంధ్రపత్రిక):** పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం రామన్నపాలెం గ్రామంలో శ్రీ భక్త ఆంజనేయ స్వామి ఆలయం నందు మంగళవారం ఆలయ అర్చకులు వాడపల్లి గోపాల మూర్తి ఆంజనేయస్వామి వారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు.



## అంగరంగ వైభవంగా నరసన్న మెట్ల దీపోత్సవం

### ఆర్యవైశ్య నాయకులు బొండాడ చందు దంపతులు



**కోరుకొండ, నవంబర్ 12 (ఆంధ్రపత్రిక):** ప్రసిద్ధి గాంచిన కోరు కొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయ ప్రాంగణంలో కార్తీక మాసం ఏకాదశి, ద్వాదశి పర్వదినం పురస్కరించుకొని బొండాడ సుబ్రహ్మణ్యం దంపతులు, కోరుకొండ ఆర్యవైశ్య సంఘ నాయ కులు బొండాడ చందు దంపతుల ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి కోరుకొండ స్వామివారి కొండ మెట్లకు దీపోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు వాడపల్లి నాగాచార్యులు మంత్రోచ్ఛరణతో ప్రత్యేక పూజలు నిర్వ హించి, ఈదీపోత్సవ కార్యక్రమం నిర్వహించారు.

మహిళలు కొండమెట్లకు ఇరువైపులా దీపోత్సవం చేశారు. ఆలయ ప్రాంగ ణంలోనూ కార్తీక మాస దీపోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో బదిరెడ్డి దొర రామతులసి దంపతులు, కర్రి గణేష్, మాజీ సర్పంచ్ తాటికొండ శ్రీను, బడగళ్లపాటి శ్రీనివాస్, రేగడమల్లి విజయ, చింతల దేవి కన్నారావు, తిరుమల చిట్టిబాబు, సుంకర శ్రీనివాస్, మాజీ సొసైటీ అధ్యక్షులు పుల్లెపు వీరన్న కాపు, యెజ్జు ఉమాపార్వతీశం, శంకర రవి, వీరబాబు, కామిశెట్టి దొరబాబు, సింగా గారపు వెంకటేశ్వరరావు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా శూలాల మహోత్సవం

**మునగపాక, నవంబర్ 12 (ఆంధ్రపత్రిక):** ఉత్తరాంధ్రలో పేరుగాంచిన మునగపాక శూలాల మహెూత్సవం సోమవారం రాత్రి ఘనంగా జరిగింది. కార్తీకమాసం రెండో సోమవారం ఈ ఉత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు. సాంబశివుని ఆలయం నుంచి శూలాలు ధరించిన భక్తులు డప్పు వాయిద్యాలకు అనుగుణంగా నృత్యం చేయడం అందరినీ ఆకట్టుకుంది. శూలాల చివరన కండెలు వెలిగించి నృత్యం చేశారు. పలువురు భక్తులు నాలుక, బుగ్గల్లో శూలాలు ధరించగా మరికొంత మంది శరీరంపై భారీ శూలం ధరించి అందరినీ ఆకట్టుకున్నారు. ఈశూలాల ప్రదర్శన గ్రామంలోని అన్ని వీధుల గుండా ఊరేగింపుగా సాగి మంగళవారం తెల్లవారు జామున ఆలయానికి చేరుకుంటుంది. ఈ శూలాల ప్రదర్శన తిలకించేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. శివపార్వతుల ఫొటోలతో కూడిన గుమ్మటం అందరినీ ఆకట్టుకుంది. ఉత్సవ కమిటీ చైర్మన్ బూడిద శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఉత్సవం ప్రశాంతంగా, ఘనంగా జరిగింది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ పి.ప్రసాదరావు నేతృత్వంలో గట్టి బందోబస్తు నిర్వహించారు. సాంబశివుని దర్శించుకున్న వారిలో ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ సోదరుడు సతీష్ కుమార్, ఆర్ఇసిఎస్ మాజీ చైర్మన్ బొడ్డేడ ప్రసాద్, టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ, టిడిపి మండల శాఖ అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు, జనసేన అధ్యక్షుడు టెక్కలి పరశురాం, ఎంపీపీ మళ్ళ జయలక్ష్మి, జడ్పీటీసీ పెంటకోట సోంబాబు, తదితరులు స్వామి వారిని దర్శించుకున్నారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి ఉత్సవంలో పాల్గొన్నారు.



## బస్కి గ్రామంలో తక్షణమే వైద్యశిబిరం నిర్వహించాలి

**- అరకు ఏరియా ఆసుపత్రిలో 20 మంది చిన్నారులకు మెరుగైన వైద్యం అందించాలి..**

**- ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్..**

**అరకులోయ,నవంబరు 12(ఆంధ్రపత్రిక):** మండల పరిధిలో బస్కి, పంచాయితీ జాకారవలస గ్రామాలకు చెందిన 20 మంది చిన్నారులకు జ్వరం ,కళ్ళ కలకలు,దురదలు ,వాంతులతో వారం రోజుల నుండి తీవ్ర ఇబ్బందులతో అరకువేలి ఏరియా ఆసుపత్రిలో మెరుగైన వైద్యంకోసం తల్లితండ్రులు చేర్పించారని అనారోగ్యానికి గురైన చిన్న పిల్లలకు పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని,బస్కి గ్రామంలో మెగా వైద్య శిభిరం తక్షణమే ఏర్పాటు చేయాలని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ డిమాండ్ చేశారు. ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ మాట్లాడుతూ బస్కి, జాకారవలస గ్రామల్లో గత వారంరోజులనుండి చిన్నపిల్లలు అనారోగ్యంతో బాధపడుతున్నారని జ్వరం, దురదలు,కళ్లు కలకలు, దగ్గు, వాంతులు ఎక్కువగా ఉందని మాడగడ పీఎస్సీ వైద్యుల సలహా మేరకు అరకు ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నపిల్లలు కొర్రా చరణ్ తేజా 8 గోల్లూరి నందిని 6 వంతల భానుమతి 7 వంతల సాయిపల్లవి 4 స్వాభి నియోజ్ కుమార్ 8 సమర్ధి నవిత 6 సమర్ధి నవ్యశ్రీ 3 స్వాభి శ్రవణ్ 7 వంతల నిర్మల 7 వంతల గౌతమ్ కుమార్ 11 కొర్రా సామియేలు 5 కొర్రా రితిక 10 వంతల పాండ్యా 2 కొండంగి అర్పితప్రియ 4 స్వాభి దిలిత 10 స్వాభి నితిన్ 6 కొర్రా సూర్యతేజ 7 పాంగి అభిలాష్ 6 చికిత్స పొదుతున్నారు. బస్కి గ్రామంలో రక్షిత మంచినీటి సౌకర్యం కల్పించాలి సోలార్ విద్యుత్ ప్లాంట్ ద్వారా మంచినీరు సరఫరా చేస్తున్నారని ట్యాంక్ పరిశుభ్రత లేకపోవడం పారిశుధ్యం లోపం వలన చిన్నపిల్లకు అనారోగ్యం కారణమని వైద్యులు చెబుతున్నాని ఉన్నత అధికారులు తక్షణమే స్పందించి బస్కి గ్రామంలో మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని గ్రామంలో తాగునీటి పరీక్షలు నిర్వహించి సమస్యను గుర్తించాలని హెచ్చరించారు.



## కాళీపట్నం శ్రీ కాళీకేశ్వర స్వామి ఆలయంలో కార్తీక అన్న సమారాధన

**మొగల్తూరు నవంబర్ 12(ఆంధ్రపత్రిక):** పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం కాళీపట్నం పడమర గ్రామంలో వేంచేసి యున్న శ్రీ శ్రీ శ్రీ కాళికాంబ సమేత శ్రీ కాళేశ్వర స్వామి వారి ఆలయం నందు కార్తీక మాసం రెండవ సోమవారం సందర్భంగా ఆలయ అర్చకులుకొత్తలంక మహేష్ శర్మ స్వామి వారికి ఘనంగా అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. టిడిపి సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ జోగి పండు, శివాలయం కమిటీ చైర్మన్ జక్కంశెట్టి రామస్వామి, వైస్ చైర్మన్ గూడపాటిప్రసాద్, కార్యదర్శి మోకా శ్రీనివాసరావు, కోశాధికారిసూరారపు బలరామరాజు, ఆలయ కమిటీ సభ్యులు బొక్క ఏడుకొండలు కొప్పినేని ఏసు బొడ్డు సాంబమూర్తి కడలిశ్రీను బొక్క శ్రీనివాస్ నగాబత్తుల సుబ్బారావు, రేవు అచ్చయ్య అల్లూరి రవితేజ కంబాల పాపారావు రావూరి రాజు ముత్యాలపల్లి రమేష్ పోతుల తాతాజీ, అండ్రాజు శ్రీను లు ఆధ్వర్యంలో భారీ అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. కాళీపట్నం చుట్టూ ప్రక్కల గ్రామాల నుండి భక్తులు స్వామివారిని దర్శించుకుని అనంతరం అన్న ప్రసాదము స్వీకరించారు.



## కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లికి శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ కొట్టు రామాంజనేయులు

**మొగల్తూరు, నవంబర్ 12 (ఆంధ్రపత్రిక):** ఆంధ్రప్రదేశ్ కాపు కార్పొరేషన్ చైర్మన్‌గా కొత్తపల్లి సుబ్బా రాయుడు నియమించడం పట్ల పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం మండలం పసలదీవి గ్రామ సర్పంచ్ కొట్టు రామాంజనేయులు కొత్తపల్లి సుబ్బారా యుడును మంగళవారం కలిసి శుభాకాంక్ష లు తెలిపారు. ఆంధ్ర రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కాపు కార్పొరేషన్ అభివృద్ధికి పనిచేసి ఆంధ్ర రాష్ట్రంలో కాపు సామాజిక వర్గానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు.



## ముత్యాలపల్లి హైస్కూల్లో 8 మంది విద్యార్థులు జె సి.ఐ.మెరిట్ స్కాలర్షిప్‌కు ఎంపిక

**మొగల్తూరు, నవంబర్ 12 (ఆంధ్రపత్రిక):** పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం ముత్యాలపల్లి గ్రామంలో గల బండి ముత్యాలమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 8 మంది విద్యార్థులు జూనియర్ ఛాంపియన్ ఇంటర్నేషనల్ సంస్థ వారి నుండి మెరిట్ స్కాలర్ షిప్‌కు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.రామ రాజు మంగళ వారం విలేకరులకు తెలిపా రు. రేవు లక్ష్మీ ప్రసన్న, దాసరి లలిత, రేవు లక్ష్మీ గాయత్రి, తణుకుల రమ్య కృపాశ్రీ, దొంగ దివ్య, కొక్కిరిగడ్డ జోష్నా ప్రియాలు ఎంపికైన వారిలో ఉన్నారని ఆయన తెలిపారు. ఒక్కొక్క విద్యార్థినికి మూడు వేల రూపాయల నగదు అందజేసినట్లు రామరాజు తెలిపారు. స్కాలర్షిప్‌కు ఎంపికైన విద్యార్థులను జె.సి.ఐ.బృందం సభ్యులు మరియు ప్రధానోపాధ్యాయులు పి.రామరాజు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సిబ్బంది అభినందనలు తెలిపారు.



## సి.పి.ఎం 8వ మండల మహాసభ

**మొగల్తూరు,నవంబర్ 12 (ఆంధ్రపత్రిక):** మొగల్తూరు పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో జరిగింది సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కవూరు పెద్దిరాజు నరసాపురం టౌను పట్టణ కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు హాజరయ్యారు ఈ సందర్భంగా కౌర్ పెద్దిరాజు మాట్లాడుతూ మొగల్తూరు లో పుట్టి పెరిగి ఎందరో వివిధ రంగాల్లో రాణిస్తున్నారని కానీ మొగల్తూరు అభివృద్ధి మాత్రం అంతంత మాత్రమే ఉందని అన్నారు మొగల్తూరులో డ్రైనేజీ సమస్య మరియు మొగల్తూరు టు వెంప రోడ్డు అధ్వానంగా ఉందని అన్నారు గత ప్రభుత్వ హయాంలో ఇచ్చిన జగనన్న కాలనీలు గ్రామానికి చివారు అయిన కొత్త కాయల తిప్ప చెరువు పూడ్చి స్థలాలు ఇవ్వడం వల్ల కొద్దిపాటి వర్షాలకి ముంపునకు గురవుతున్నాయని నివాసాలకు యోగ్యమైన మెరక స్థలాలు ఇవ్వడం వలన గృహ నిర్మాణానికి తక్కువ వ్యయం అవుతుందని మరియు మార్కెట్లో కూలీ నాలి చేసుకుని అనువైన స్థలాలను ఇవ్వాలని సూచించారు కార్యకర్తలు అందరూ కూడా పేదలు కార్మికులు రైతులు చేతివృత్తులు రక్షణ నికరంగా నిలబడి పని చేయాలని అన్నారు జెండా ఆవిష్కరణలు పొదల కృష్ణమూర్తి హాజరు సామ్మర్తి చేశారు. ఈ మహాసభలకు వేర పాండురంగారావు కొత్తపల్లి నాగరాజు అధ్యక్ష వర్గం కింద వ్యవహరించారు.



# ఎపికి పెట్టుబడులు

- రిలయన్స్ 65 వేల కోట్ల పెట్టుబడులు
- 500 ఆధునిక బయోగ్యాస్ ప్లాంట్ల ఏర్పాటు
- సిఎం చంద్రబాబు సమక్షంలో ఒప్పందం
- రిలయన్స్‌తో రెండున్నర లక్షల మందికి ఉపాధి
- అన్ని రకాలుగా సహకారం అందిస్తామన్న సిఎం చంద్రబాబు







**అమరావతి, నవంబర్ 12 (ఆంధ్రపత్రిక):** ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు వెల్లువెత్తుతున్నాయి. వరుసగా భారీ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నాయి. మొన్నటికి మొన్న టాటా గ్రూప్ ఐటి సెంటర్ ఏర్పాటుకు ముందుకు వచ్చింది. తాజాగా రిలయన్స్ మరో భారీ పెట్టుబడితో ముందుకు వచ్చింది. రూ.65 వేల కోట్ల పెట్టుబడి పెట్టేందుకు రిలయన్స్ ఎనర్జీ ముందుకు వచ్చింది. ఈ మేరకు సీఎం చంద్రబాబు సమక్షంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ, రిలయన్స్ ఇండస్ట్రీస్ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందంలో భాగంగా రాష్ట్రంలో 500 ఆధునిక బయోగ్యాస్ ప్లాంట్‌లను రిలయన్స్ ఏర్పాటు చేయనుంది. రిలయన్స్ పెట్టుబడులతో రాష్ట్రంలో 2.5 లక్షల మందికి ఉపాధి కలిగే అవకాశం ఉంది. గత నెలలో రిలయన్స్ ఛైర్మన్ ముకేష్ అంబానీ, రిలయన్స్ క్లీన్ ఎనర్జీకి నేతృత్వం వహిస్తోన్న అనంత్ అంబానీని లోకేష్ ముంబయిలో కలిశారు. గ్రీన్ ఎనర్జీ, క్లీన్ ఎనర్జీ రంగాలకు ఏపీ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను మంత్రి వారికి వివరించారు. ఏపీలో పెట్టుబడులకు పూర్తిస్థాయి రోడ్ మ్యాప్‌తో మంగళవారం సీఎం చంద్రబాబు సమక్షంలో అవగాహన ఒప్పందం కుదిరింది. రిలయన్స్ సంస్థతో ఒప్పందం కుదరడంపై సీఎం చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రాభివృద్ధిలో ఇవాళ చాలా ముఖ్యమైన రోజు అని పేర్కొన్నారు. ప్రాజెక్టు మూడేళ్లలో పూర్తి కావాలని.. ఇందుకోసం రాష్ట్ర ప్రభు త్వం నుంచి అన్ని రకాలుగా సహకారం అందిస్తామన్నారు. ఒక్కో బయోగ్యాస్ ప్లాంట్‌ను రూ.131 కోట్లతో నిర్మిస్తారని చెప్పారు. 500 బయోగ్యాస్ ప్లాంట్లకు గాను రూ.65వేల కోట్ల పెట్టుబడులు రానున్నాయని సీఎం చెప్పారు. ఏపీలో పరిశ్రమల ఏర్పాటుకు తమ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందని చంద్రబాబు రిలయన్స్ ప్రతినిధులకు భరోసా కల్పించారు. అనంతరం ఏపీలో రూ.65 వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు రిలయన్స్ ఎనర్జీ గ్రూప్ అంగీకారం తెలిపింది. ఈ మేరకు సీఎం చంద్రబాబు సమక్షంలో రిలయన్స్ ఎనర్జీ గ్రూప్, ఏపీ విద్యుత్ శాఖ మధ్య అగ్రిమెంట్ కుదిరింది.

ఏపీలో రిలయన్స్ భారీ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావడంపై మంత్రి నారా లోకేష్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు రావడం సంతోషంగా ఉందన్నారు. ఏపీకి రూ.65 వేల కోట్ల మేజర్ ప్రాజెక్ట్ రావడం ఆనందంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ పెట్టుబడుల ద్వారా రాష్ట్రంలోని యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. వీటితో పాటు త్వరలోనే మరిన్ని పెట్టుబడులు వస్తాయని పేర్కొన్నారు.

## సామాన్యులకు ఆరోగ్య భద్రత, భరోసా

# సీఎం సహాయనిధి

**10 లక్షల రూపాయల సీఎం సహాయనిధి చెక్ అందజేసిన రాష్ట్ర రవాణా యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి.**

**మంత్రి చొరవతో ముందస్తు ఆరోగ్య సేవలు మంజూరు**



**అమరావతి, నవంబర్ 12 (ఆంధ్రపత్రిక):** సేవలలో సామాన్యులకు ఆరోగ్య భద్రత, భరోసా సీఎం సహాయనిధి అండగా నిలుస్తుందని మంత్రి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. అన్నమయ్య జిల్లా రెడ్డి వారి పల్లె గ్రామానికి చెందిన సందూరి హేమనందా అనారోగ్యం బారినపడి ప్రయివేట్ ఆసుపత్రిలో మెరుగైన చికిత్స కోసం సీఎం సహాయనిధికి మంత్రి రాంప్రసాద్ రెడ్డి కార్యాలయం నుండి ముందస్తు ఆరోగ్య సేవల నిమిత్తం దరఖాస్తు చేసుకోగా మంత్రి చొరవతో 10 లక్షల రూపాయలు మంజూరయ్యాయి. దీనికి సంబంధించిన చెక్కును రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మంగళవారం సచివాలయంలోని తన క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబసభ్యులకు అందించారు. అనంతరం కుటుంబ సభ్యులు మంత్రి రాంప్రసాద్ రెడ్డికి అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు.

## నవంబర్ 15న గాడ్ ఆఫ్ మాస్ నందమూరి బాలకృష్ణ నటిస్తున్న

# 'ఎన్‌బికె109' మూవీ టైటిల్ టీజర్



**విజయవాడ, నవంబరు 12 (ఆంధ్రపత్రిక):** కొన్నేళ్లుగా అపజయమెరుగకుండా వరుస భారీ విజయాలతో దూసుకుపోతున్న గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, తన 109వ చిత్రం 'ఎన్‌బికె109' కోసం బ్లాక్ బస్టర్ దర్శకుడు బాబీ కొల్లితో చేతులు కలిపారు. కేవలం ప్రకటనతోనే ఈ సినిమాపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. నందమూరి అభిమానులతో పాటు, తెలుగు సినీ ప్రియులంతా ఎంతగానో ఎదుచూస్తున్న ఈ చిత్ర టైటిల్ టీజర్‌కి ముహూర్తం ఖరారైంది. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు విశేషంగా ఆకట్టుకొని, 'ఎన్‌బికె109' పై అంచనాలను రెట్టింపు చేశాయి. పోస్టర్లు, రెండు భారీ యాక్షన్ గ్లింప్స్ లు అందరినీ కట్టిపడేశాయి. ముఖ్యంగా బాలకృష్ణను మునుపెన్నడూ చూడని కొత్త అవతారంలో దర్శకుడు బాబీ చూపిస్తున్న తీరుకి అందరూ ఫిదా అయ్యారు. టైటిల్‌తో పాటు, ఈ సినిమాకి సంబంధించిన మరిన్ని విషయాలు తెలుసుకోవాలని అభిమానులు, సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే, ఈ కార్తీక పూర్ణిమకి వారి నిరీక్షణకు తెరపడనుంది. తాజాగా టైటిల్ టీజర్ విడుదల తేదీని నిర్మాతలు ప్రకటించారు. కార్తీక పూర్ణిమ శుభ సందర్భంగా, నవంబర్ 15న 'ఎన్‌బికె109' టైటిల్ టీజర్‌ను విడుదల చేయనున్నట్లు నిర్మాతలు ప్రకటించారు. ఈ సందర్భంగా విడుదల చేసిన పోస్టర్ ఆకట్టుకుంటోంది. విభిన్న దుస్తులు ధరించి, ప్రత్యేకంగా రూపొందించిన ఆయుధాలను చేతబట్టిన బాలకృష్ణ లుక్ ఎంతో శక్తివంతంగా ఉంది. నెత్తురంటిన గొడ్డలిని పట్టుకొని, పొడవాటి జుట్టు, గుబురు గడ్డంతో బాలకృష్ణ నిల్చొని ఉన్న రూపం మరో స్థాయిలో ఉంది. ఈ ఒక్క పోస్టర్ సినిమాపై అంచనాలను ఎన్నో రెట్లు పెంచేలా ఉంది. ప్రముఖ బాలీవుడ్ నటుడు బాబీ డియోల్ ఈ చిత్రంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ప్రముఖ ఛాయాగ్రాహకుడు విజయ్ కార్తీక్ కన్నన్ కెమెరా బాధ్యతలు నిర్వహిస్తున్న ఈ చిత్రానికి సంచలన స్వరకర్త ఎస్.థమన్ సంగీతం అందిస్తున్నారు. కళా దర్శకుడిగా అవినాష్ కొల్లా, ఎడిటర్‌గా నిరంజన్ దేవరమానే వ్యవహరిస్తున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తోంది. చిత్రీకరణ చివరి దశలో ఉన్న ఈ చిత్రం, 2025 సంక్రాంతి కానుకగా ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానుంది.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి.

## శ్రీవారికి రూ.4.82 కోట్లు

# ఆదాయం



**తిరమల, నవంబరు 12 (ఆంధ్రపత్రిక):** తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో కేవలం ఒక కంపార్టుమెంట్‌లో మాత్రమే స్వామిదర్శనానికి వేచియున్నారు. టోకెన్లు లేని భక్తులకు 6 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 73,917 మంది భక్తులు దర్శించుకోగా 25,161 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తుల సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ.4.82 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు. టీటీడీ బోర్డు ఎక్స్ అఫిషియో సభ్యుడిగా ఎస్.సత్య నారాయణ ప్రమాణం రాష్ట్ర దేవాదాయ శాఖ సెక్రటరీ, కమిషనర్ ఎస్.సత్య నారాయణ టీటీడీ ధర్మకర్తల మండలి ఎక్స్ అఫిషియో సభ్యుడిగా తిరుమల శ్రీవారి ఆలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఆలయంలోని బంగారు వాకిలి వద్ద టీటీడీ అడిషనల్ ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి వీరితో ప్రమాణ స్వీకారం చేయించారు. శ్రీవారిని దర్శించుకున్న అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం చేశారు.



విజయవాడ సమీపంలోని ఉండవల్లి వద్ద పంట వ్యర్థాలను కాల్చుతున్న రైతు..

ఆంధ్రపత్రిక ఫోటోలు: సిహెచ్.విజయభాస్కర్

## యురేనియం తవ్వకాలు ఆపేయాలి



**యురేనియం తవ్వకాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం**

**అమరావతి,నవంబరు 12(ఆంధ్రపత్రిక):** కర్నూలు జిల్లాలో యురేనియం తవ్వకాలపై రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. యురేనియం తవ్వకాలు ఆపేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ప్రజల ఆందోళనల దృష్ట్యా తవ్వకాలు నిలిపివేయాలని సీఎం ఆదేశించారు.



వెలగపూడిలో ఎమ్మెల్యేల శిక్షణా తరగతులు నిర్వహించిన ఏపీ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు.... ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రులు నాదెండ్ల మనోహర్, పయ్యావుల కేశవ్ తదితర మంత్రులు..



## జనసేనకు విజయవాడ పశ్చిమలో

# పెరిగిన బలం



**విజయవాడ పశ్చిమ, నవంబర్ 12 (ఆంధ్రపత్రిక):** జనసేనలో వైసీపీకి పశ్చిమ నియోజకవర్గానికి చెందిన ముగ్గురు కార్పొరేటర్లు కార్పొరేటర్లు మహదేవు అప్పాజీరావు, మరుపిల్ల రాజేష్, అత్తులూరి ఆదిలక్ష్మి పెదబాబు చేరడంతో జనసేనలో నూతనోత్సాహం కనబడుతోంది. జనసేనాని పవన్‌కల్యాణ్ ఆశీస్సులతో ఆయన సమక్షంలో జనసేనలో వీరు చేరడం జరిగింది. వీరితో పాటుగా తూర్పు నియోజకవర్గం నుంచి కార్పొరేటర్ ఉమ్మడిశెట్టి రాధిక కూడా జనసేనలో చేరిన విషయం విదితమే. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం జనసేనలో ముగ్గురు కార్పొరేటర్ల చేరిక ఆ పార్టీలో జోష్ నింపిందనే చెప్పాలి. ఇప్పటివరకూ విజయవాడ నగరపాలకసంస్థలో జనసేన నుంచి ప్రాతినిధ్యంలేని లోటు వీరి చేరికతో తీరిందని జనసేన నాయకులు చెబుతున్నారు. సార్వత్రిక ఎన్నికలకు కొద్ది రోజుల ముందు జనసేన పశ్చిమ కన్వీనర్ పోతిన మహేష్ పార్టీకి రాజీనామా చేసి వైసీపీలో చేరడంతో పార్టీ దిగువ స్థాయి నాయకుల్లో కొంత గందరగోళం నెలకొంది. ఆ సమయంలో జనసేనాని పవన్ కల్యాణ్ స్వయంగా పశ్చిమ నియోజకవర్గంలో పంజాసెంటర్ వద్ద బహిరంగసభ పెట్టి వైసీపీ పాలనను తూర్పారబెట్టారు. నాటి పవన్ పర్యటన పార్టీలో ఉత్సాహం నింపింది. అలాగే పశ్చిమ నియోజ

### ముగ్గురు కార్పొరేటర్ల చేరికతో జనసేనలో జోష్

కవర్గానికి చెందిన జనసేన సెంట్రల్ ఆంధ్రా కన్వీనర్ బాడిత శంకర్ , జనసేన నాయకులు అమ్మిశెట్టి వాసు తదితరులు జనసేన తరుపున రంగంలోకి దిగి కూటమి అభ్యర్థుల విజయానికై ప్రచారం చేసారు. కూటమి పశ్చిమ ఎమ్మెల్యే యలమంచిలి సుజనాచౌదరి, విజయవాడ ఎంపీ కేశినేని చిన్నికి కూడా పశ్చిమ నియోజకవర్గంలో మంచి మెజారిటీ లభించింది. ఈ నేపథ్యంలో జనసేనలో సామినేని ఉదయభాను చేరికతో ఎన్టీఆర్ జిల్లా జనసేనకు గట్టి నాయకుడు లభించినట్లు అయ్యింది. జనసేనాని పవన్‌కల్యాణ్ కూడా ఉదయభానుకు కొద్ది కాలంలోనే ఎన్టీఆర్ జిల్లా బాధ్యతలు అప్పగించడంతో జనసైనికుల్లో ఉత్సాహం పెరిగింది. అదిగో ఇదిగో అంటూ వచ్చిన ముగ్గురు కార్పొరేటర్లు అప్పాజీ, రాజేష్, ఆదిలక్ష్మి సోమవారం వైసీపీ పార్టీకి రాజీనామా చేసి అదేరోజు సాయంత్రం పవన్‌కల్యాణ్ సమక్షంలో పార్టీలో చేరడం శుభపరిణామంగా జనసేనవర్గాలు భావిస్తున్నాయి. పశ్చిమ నియోజకవర్గంలో వైసీపీ పార్టీ నుంచి పలువురు కార్పొరేటర్లు ఇతర పార్టీల్లో చేరుతుండటం వైసీపీకి దెబ్బగా పరిణమించిందని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. వైసీపీ పశ్చిమ ఇన్‌ఛార్జిగా వున్న మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావుపై పార్టీని సంరక్షించే బాధ్యత మరింతగా పెరిగిందని విశ్లేషకులు అంటున్నారు. వైసీపీ నుంచి నాయకులు జారిపోకుండా చూడాల్సిన బాధ్యత వెలంపల్లిపై వుంది. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం విషయానికి వస్తే వైసీపీ నుంచి తొలుతగా బిజెపిలో కార్పొరేటర్ బుల్లా విజయ్‌కుమార్ చేరారు.అనంతరం వైసీపీ కార్పొరేటర్ గుడివాడ నరేంద్ర కూడా బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. ఇది పశ్చిమ బిజెపి ఎమ్మెల్యే సుజనాచౌదరికి కలిసివచ్చింది. కార్పొరేషన్‌లో బిజెపికి ఇరువురు కార్పొరేటర్లు ఉన్నట్లు అయ్యింది. ఇక తెలుగుదేశం పార్టీలో కూడా పశ్చిమ నుంచి కార్పొరేటర్లు మైలవరపు రత్నకుమారి, మైలవరపు మాధురీలావణ్య చేరడంతో టీడీపీ కూడా పుంజుకుంది. ఆపార్టీకి కూడా పశ్చిమ నుంచి ఉమ్మడి చంటి, రత్న కుమారి, మాధురీలావణ్యల ప్రాతినిధ్యం లభించినట్లయ్యింది. ఈ చేరికలు పశ్చిమ రాజకీయాల్లో ఆసక్తికర చర్చలకు తెరతీసాయి. రానున్న 2026లో కార్పొరేషన్ ఎన్నికలు జరగనున్నాయనేది గమనార్హం.

Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh, and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com